
సూర్య 18వ వసంతంలోకి...

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.



సంపుటి 18 | సంచిక 141

గురువారం | 13 మార్చి 2025 | హైదరాబాద్

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, ఫాల్గుణమాసం శుద్ధ. చతుర్దశి ఉ.10.15, పుబ్బ తె.5.47, వర్జ్యం మ.12.44 నుంచి 2.26 వరకు
రాహుకాలం మ.1.30 నుంచి 3.00 వరకు దుర్ముహూర్తం ఉ.10.14 నుంచి 11.01 వరకు తిరిగి మ.2.55 నుంచి 3.42 వరకు

## మోడీకి మారిషస్
# అత్యున్నత పురస్కారం

- మారిషస్‌లోని భారతీయులకు అవార్డు అంకితం చేసిన ప్రధాని
- జాతీయ ఉత్సవాలలో ఆకట్టుకున్న భారత నౌకాదళ కవాతు బృందం
- ప్రతిరంగంలో మారిషస్‌తో కలిసి నడుస్తామని మోడీ ప్రకటన
- భారతదేశం-మారిషస్ భాగస్వామ్యం 'మెరుగైన వ్యూహాత్మక భాగస్వామ్యం
- మారిషస్‌లో కొత్త పార్లమెంటు భవనాన్ని నిర్మించడానికి సహకారం
- రిపబ్లిక్ ఆఫ్ మారిషస్ 57వ జాతీయ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా భారత ప్రధాని


6లో

రిపబ్లిక్ ఆఫ్ మారిషస్ 57వ జాతీయ దినోత్సవ వేడుకలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేడుకల సందర్భంగా, మారిషస్ రిపబ్లిక్ అధ్యక్షుడు హెచ్.ఇ. మారిషస్ అత్యున్నత పౌర పురస్కారమైన గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషన్‌అ వార్డును ప్రధాని మోదీకి ధరంబీర్ గోఖూల్ ప్రదానం చేశారు.

## బంగ్లా నుంచి చొరబాటు యత్నాలు



- 2601 మంది బంగ్లాదేశీయుల అరెస్టులు
- సభలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ వెల్లడి

వివరాలు-6లో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు


5లో

- 72 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 27 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- 4.28 శాతం పతనమైన ఇన్ఫోసిస్ షేరు విలువ

## కల్లుగీత పరిధిలోకి నీరా కేఫ్‌లు

- టూరిజం శాఖ పరిధిలో ఉన్న నీరాకేఫ్ బీసీ సంక్షేమ శాఖలోని తెలంగాణ కల్లు గీతా ఆర్థిక సహకార సంస్థకు బదిలీ
- మంత్రి పొన్నం ప్రభాకర్


3లో

## సామాజిక న్యాయం, అభివృద్ధి లక్ష్యంగా
# ప్రభుత్వ పాలన

- తెలంగాణ రాష్ట్రం ఘనమైన సంస్కృతికి నిలయం
- అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- పెట్టుబడులు, రిజర్వేషన్లు, సంక్షేమ పథకాల అమలు తీరు భేష్
- ఈ బడ్జెట్ పూర్తిగా తెలంగాణ ప్రజల కలల సాకారానికి ప్రతిబింబం
- ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం ఉదయం ప్రారంభమయ్యాయి. ప్రారంభంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఘనమైన సంస్కృాఎతికి నిలయమని, అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజల కోసం గద్దర్, అంజయ్య వంటి మహానుభావులు అంకితభావంతో కృాఎషి చేశారని గుర్తు చేశారు. జననీ జయకేతనం ను రాష్ట్ర గీతంగా స్వీకరించిన విషయాన్ని ప్రస్తావించారు. ప్రభుత్వం సామాజిక న్యాయం, అభివృాఎద్ధి లక్ష్యంగా పాలన సాగిస్తోందని స్పష్టం చేశారు.


2లో

## అసెంబ్లీని 20 రోజులు నడపాలి

- ప్రజా సమస్యలపై చర్చించాలి
- ప్రతిపక్ష సభ్యులకు సమయాన్ని కేటాయించాలి
- మాజీ మంత్రి హరీశ్ రావు

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్



2లో

## 19న తెలంగాణ బడ్జెట్

- 27 వరకు అసెంబ్లీ సమావేశాలు
- అసెంబ్లీకి మాజీ సీఎం కేసీఆర్
- బడ్జెట్‌తో పాటు కీలక బిల్లులపై చర్చ
- గత సమావేశాలకంటే ఈ సారి మరింత రచ్చ

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ రోజు స్టార్ట్ అయ్యాయి. బడ్జెట్ మీదనే ప్రధానంగా సాగనున్న ఈ సమావేశాలు మార్చి 27 వరకు జరుగుతాయి. 14న హోలీ, 16న ఆదివారం, 20, 23న సెలవులు ఉన్నాయి. ఈ నాలుగు రోజులు మినహాయించి 12 రోజులు కంటిన్యూగా సమావేశాలు జరగబోతున్నాయి. చాలా రోజుల తర్వాత మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు.

జనసేన సభకు తెలంగాణ
## సేన హాజరు


3లో

- జనసేన ఆవిర్భావ సభకు పెద్ద ఎత్తున తరలివెందుకు వ్యూహం
- మార్చి 14న జనసేన పార్టీ ఆవిర్భావ సభ
- పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వద్ద సభ
- వేలాదిగా తరలి వెళ్లేందుకు వ్యూహరచన
- ఏర్పాట్లు చేస్తున్న తెలంగాణ జనసేన అధ్యక్షుడు శంకర్ గౌడ్, ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

## కేసీఆర్ చేసింది
# అప్పులు.. తప్పులే..

**కేసీఆర్ ఫ్యామిలీపై సీఎం రేవంత్ ఫైర్**

- తెలంగాణ సాధనలో నిరుద్యోగుల పాత్ర కీలకం
- కేసీఆర్ కుటుంబంలో ఉద్యోగాలు పోయాయి కాబట్టి నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయి
- 55 రోజుల్లోనే 11వేల టీచర్ పోస్టులు
- దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉంది
- విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత లెక్చరర్లదే : సీఎం రేవంత్ రెడ్డి


3లో

కెసిఆర్ కుటుంబంలో అధికారమనే ఉద్యోగం పోవడంతోనే రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## అంతా ఇంతే!




అకస్మాత్తుగా వెళ్లారు. మిమ్మల్ని అందరూ గుర్తుపట్టారా సార్

## త్వరలో అఖిలపక్ష
# సమావేశం

- నియోజకవర్గాల పునర్విభజనపై చర్చ
- రాజకీయ పార్టీలు కలిసి రావాలి
- అన్యాయంపై గొంతెత్తాలి
- అన్ని పార్టీలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లేఖ



వివరాలు-3లో

## ఓబీసీలకు న్యాయం
# మోడీతోనే సాధ్యం

- దేశ వ్యాప్తంగా ఓబిసి డిమాండ్ సాధనకై ఉద్యమించాలి
- ప్రతి ఒక్క ఓబీసీ సోదరుడు తన జాతి కోసం ఉద్యమించాలి
- కేంద్ర ప్రభుత్వం ఓబీసీల మీద దృష్టి సారించింది
- ఓబీసీ నినాదాలతో మారుమోగిన ఢిల్లీ
- బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్యతో పాటు మద్దతు తెలిపిన 8 మంది ఎంపీలు

ఓబిసి డిమాండ్ సాధనకు దేశవ్యాప్తంగా ఉద్యమించాలని ప్రతి ఒక్క ఓబీసీ సోదరుడు తన ఆత్మ గౌరవాన్ని కాపాడడం కోసం జాతి కోసం ఉద్యమించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృాఎష్ణయ్య పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఓబీసీల మీద దృాఎష్టి సారించిందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఓ బీసీల పక్షపాతని, ఓబీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. నేడు ఉద్యమం పతాక స్థాయికి చేరిందని ఈ దశలో ఉద్యమాన్ని ఉదృాఎతం చేయాలని పిలుపునిచ్చారు.


2లో

## గవర్నర్ ప్రసంగంలో అన్నీ
# అబద్ధాలే



- కాంగ్రెస్ ప్రభుత్వానికి 20 శాతం కమీషన్ తప్ప.. విజన్ లేదు
- జిష్ణుదేవ్ వర్మ ప్రసంగం గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లాగా ఉంది
- గత 15 నెలల అట్టర్‌ప్లాప్ పాలనపై ప్రాయశ్చిత్తం ఉంటుందని అనుకున్నాం
- రేవంత్ చేతకానితనం వల్ల రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నాయి : కేటీఆర్

వివరాలు-2లో



# విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలి

● గతంలో విద్యాశాఖ నిర్లక్ష్యానికి గురైంది ● ప్రభుత్వం కంటే ప్రైవేటు పాఠశాలలు గొప్పవా? ● నిరుద్యోగ సమస్య తెలంగాణ ఉద్యమాన్ని ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లింది ● జూనియర్ లెక్చరర్, పాలిటెక్నిక్ లెక్చరర్ల ఉద్యోగాలకు ఎంపికైన 1,532 మందికి సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేత

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: నిరుద్యోగ సమస్య తెలంగాణ ఉద్యమాన్ని ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిందని, రాష్ట్ర సాధనలో నిరుద్యోగులు క్రియాశీల పాత్ర పోషించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగులు పునాదులుగా మారారని పేర్కొన్నారు. గత ప్రభుత్వానికి ఉద్యమం పట్ల బాధ్యత లేక నిరుద్యోగ సమస్యకు పరిష్కారం దొరకలేదన్నారు. గత ప్రభుత్వ పెద్దల ఉద్యోగాలు తీస్తేనే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని తాను చెప్పినట్లు సీఎం గుర్తు చేశారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. జూనియర్ లెక్చరర్, పాలిటెక్నిక్ లెక్చరర్ల ఉద్యోగాలకు ఎంపికైన 1,532 మందికి సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. కొత్తగా ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి సీఎం అభినందనలు తెలిపారు. కొత్త అధ్యాపకులు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50వేలకు పైగా నియామకాలు చేపట్టాం. ఉద్యోగ నియామకాలకు సంబంధించి కోర్టుల్లో ఉన్న చిక్కుముళ్లు విప్పుతూ సమస్యలు పరిష్కరించాం. గతంలో సంతలో సరకులా ప్రశ్నపత్రాలు అమ్మారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉందని పెద్దలు చెప్పారు. 30వేల ప్రభుత్వ పాఠశాలల్లో 25లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. 11వేల ప్రైవేటు పాఠశాలల్లో 36.7లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. ప్రభుత్వం కంటే ప్రైవేటు పాఠశాలలు గొప్పవా? ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు రూ.25వేల వరకు ఖర్చవుతుంటే.. ప్రభుత్వ బడుల్లో రూ.లక్ష వరకు ఖర్చవుతోంది. విద్యార్థుల భవిష్యత్తును విద్యాశాఖ తీర్చిదిద్దాలి. గతంలో విద్యాశాఖ నిర్లక్ష్యానికి గురైంది. విద్యాశాఖను ప్రక్షాళన చేసి ప్రభుత్వం అండగా ఉంది. విద్యకు ప్రాధాన్యం ఇచ్చి విద్యాశాఖకు రూ.21,650 కోట్లు కేటాయించాం అని సీఎం వివరించారు.

# సామాజిక న్యాయం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ పాలన

● తెలంగాణ రాష్ట్రం ఘనమైన సంస్కృతికి నిలయం ● అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది ● పెట్టుబడులు, రిజర్వేషన్లు, సంక్షేమ పథకాల అమలు తీరు బేష్ ● ఈ బడ్జెట్ పూర్తిగా తెలంగాణ ప్రజల కలల సాకారానికి ప్రతిబింబం ● ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం ఉదయం ప్రారంభమయ్యాయి. ప్రారంభంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఘనమైన సంస్కృతికి నిలయమని, అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజల కోసం గద్దర్, అంజయ్య వంటి మహానుభావులు అంకితభావంతో కృషి చేశారని గుర్తు చేశారు. జననీ జయకేతనం ను రాష్ట్ర గీతంగా స్వీకరించిన విషయాన్ని ప్రస్తావించారు. ప్రభుత్వం సామాజిక న్యాయం, అభివృద్ధి లక్ష్యంగా పాలన సాగిస్తోందని స్పష్టం చేశారు. తెలంగాణ సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించామని తెలిపారు. ఈ బడ్జెట్ పూర్తిగా తెలంగాణ ప్రజల కలల సాకారానికి ప్రతిబింబమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకుని ప్రభుత్వం పాలన కొనసాగిస్తోందని గవర్నర్ తన ప్రసంగంలో స్పష్టం చేశారు. అంతేకాకుండా.. టీజీపీఎస్సీని బలోపేతం చేశాం. రూ.500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో వరి ఉత్పత్తి అవుతోందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థుల కోసం మెస్ ఛార్జీలు పెంచినట్లు, డైట్ ఛార్జీలు 40 శాతం, కాస్మెటిక్ ఛార్జీలు 200 శాతం పెంచినట్లు గవర్నర్ ప్రసంగంలో తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ స్కీమ్ ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల సర్వే నిర్వహించామని, శాస్త్రీయ పద్ధతిలో పారదర్శకంగా సర్వే నిర్వహించామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు కట్టుబద్ధత కల్పించేందుకు ప్రభుత్వం బిల్లు ప్రతిపాదించిందని ఆయన వెల్లడించారు. షెడ్యూల్డ్ కులాల ఉపవర్గీకరణ కోసం



బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టనుందని ఆయన అన్నారు. చేనేత కార్మికుల కోసం తెలంగాణ చేనేత అభయహస్తం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దావోస్లో తెలంగాణ ప్రభుత్వం రూ. 1,78,950కోట్ల పెట్టుబడులను ఆకర్షించిందని ఆయన తెలిపారు.

# 19న తెలంగాణ బడ్జెట్

● 27 వరకు అసెంబ్లీ సమావేశాలు ● అసెంబ్లీకి మాజీ సీఎం కేసీఆర్ ● బడ్జెట్‌తో పాటు కీలక బిల్లులపై చర్చ ● గత సమావేశాలకంటే ఈ సారి మరింత రచ్చ



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ రోజు స్టార్ట్ అయ్యాయి. బడ్జెట్ మీదనే ప్రధానంగా సాగనున్న ఈ సమావేశాలు మార్చి 27 వరకు జరుగుతాయి. 14న హోలీ, 16న ఆదివారం, 20, 23న సెలవులు ఉన్నాయి. ఈ నాలుగు రోజులు మినహాయించి 12 రోజులు కంటిన్యూగా సమావేశాలు జరగబోతున్నాయి. చాలా రోజుల తర్వాత మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. బడ్జెట్ సమావేశాల్లో ప్రసంగిస్తారు. అటు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును 15వ తేదీన ప్రవేశపెట్టబోతోంది. 17, 18వ తేదీల్లో బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేకంగా చర్చలు జరుపుతారు. కీలకమైన బడ్జెట్ ను 19వ తేదీన ఆర్థిక శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెడుతారు. 20వ తేదీన సెలవు కాబట్టి 21, 22వ తేదీల్లో బడ్జెట్ మీద చర్చిస్తారు. 24 , 25, 26వ తేదీల్లో పద్దులపై చర్చలు జరుపుతారు. చివరగా 27వ తేదీన ద్రవ్య వినిమయ బిల్లును ప్రవేశ పెడుతారు. ఈ సమావేశాలు అత్యంత కీలకం కానున్నాయి. ఎందుకంటే బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం బీసీలంతా ఎదురు చూస్తున్నారు. ఈ బిల్లులో బీసీ రిజర్వేషన్ల కోటాపై స్పష్టత వస్తే కీలక పరిణామాలు చోటుచేసుకుంటాయి. అంతే కాకుండా కేసీఆర్ ఓడిపోయిన తర్వాత మొదటిసారి అసెంబ్లీలో ప్రసంగించబోతున్నారు. ప్రతిపక్షాలకు ధీటుగా సమాధానాలు చెప్పాలని రేవంత్ ప్రభుత్వం కసరత్తులు స్టార్ట్ చేసింది. కాబట్టి గతంలో జరిగిన సమావేశాల కంటే ఈ సమావేశాలు మరింత వేడెక్కడం ఖాయం.

# గవర్నర్ ప్రసంగంలో అన్నీ అబద్ధాలే

● కాంగ్రెస్ ప్రభుత్వానికి 20 శాతం కమీషన్ తప్ప.. విజన్ లేదు ● జిష్ణుదేవ్ వర్మ ప్రసంగం గాంధీభవన్‌లో ప్రెస్మీట్లాగా ఉంది ● గత 15 నెలల అట్టర్‌ఫ్లాప్ పాలనపై ప్రాయశ్చిత్తం ఉంటుందని అనుకున్నాం ● రేవంత్ చేతకానితనం వల్ల రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నాయి ● కేసీఆర్‌పై కోపంతో మేడిగడ్డకు మరమ్మతులు చేయలేదు ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అసెంబ్లీలో ప్రసంగించారు. అయితే అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శలు చేశారు. కాంగ్రెస్ కార్యకర్త ప్రసంగం మాదిరిగా గవర్నర్ ప్రసంగముందని విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్లో కేటీఆర్ మాట్లాడారు. గాంధీ భవన్లో కాంగ్రెస్ కార్యకర్త ప్రసంగం మాదిరిగా గవర్నర్ ప్రసంగముందని విమర్శించారు. కాంగ్రెస్ సర్కార్ గవర్నర్ను కూడా అవమానించింది, మోసం చేసిందని మండిపడ్డారు. రుణమాఫీ, రైతు భరోసాపై గవర్నర్తో అబద్దాలు చెప్పించారని అన్నారు. తెలంగాణలోని ఒక్క గ్రామంలో కూడా వందశాతం రుణమాఫీ కాలేదని ధ్వజమెత్తారు. రుణమాఫీపై సీఎం రేవంత్‌తో చర్చకు రెడీ అని కేటీఆర్ సవాల్ విసిరారు. తేదీ, సమయం, ఊరు.. చెబితే చర్చకు వస్తానని కేటీఆర్ ఓపెన్ ఛాలెంజ్ చేశారు. గవర్నర్ ప్రసంగం ద్వారా కాంగ్రెస్ సర్కార్ నీచత్వాన్ని బయటపెట్టుకుందని విమర్శించారు. బీసీల తరవున మాట్లాడిన సొంత ఎమ్మెల్సీని కాంగ్రెస్ సస్పెండ్ చేసిందన్నారు. కులగణనతో బీసీలను కాంగ్రెస్ మోసం చేసిందని మండిపడ్డారు. సచివాలయంలో పెట్టిన కాంగ్రెస్ తల్లిని, రాహుల్ గాంధీ తండ్రి విగ్రహాలను ప్యాక్ చేసి గాంధీ భవన్కు పంపుతామని చెప్పారు. కేసీఆర్పై కోపంతో రైతులను రేవంత్ రెడ్డి ఇబ్బంది పెడుతున్నారని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి చేతకానితనంతో.. పంటలు ఎండిపోతున్నాయని కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రాధాన్యతలు వేరేగా ఉన్నాయని తెలిపారు. రేవంత్ రెడ్డికి 20శాతం కమీషన్లు ఇవ్వకుంటే బిల్లులు పాస్ అవ్వవని ఆరోపించారు. బిల్లుల కోసం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఛాంబర్ ముందు బైఠాయించటం దేశంలో ఎక్కడా లేదని అన్నారు. 30శాతం కమీషన్ ఇస్తేనే మంత్రులు పనిచేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారని అన్నారు. పదవిని కాపాడుకోవటానికి ఢిల్లీకి మూటలు పంపే పనిలో రేవంత్ బిజీగా ఉన్నారని విమర్శించారు. దావోస్ పర్యటనలో వచ్చిన పెట్టుబడులపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తన సోదరుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు.

# అసెంబ్లీని 20 రోజులు నడపాలి

● ప్రజా సమస్యల పై చర్చించాలి ● ప్రతిపక్ష సభ్యులకు సమయాన్ని కేటాయించాలి ● మాజీ మంత్రి హరీశ్ రావు



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః తెలంగాణ అసెంబ్లీ సమావేశాలను కనీసం 20 రోజులు నడపాలని బీఏసీలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు తెలిపారు. బీఏసీ సమావేశం అనంతరం ఆయన మీడియాతో చిట్చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నపత్రాలు లీక్ అయినట్లుగా అసెంబ్లీ బిజినెస్ ముందే లీక్ అవడంపై అభ్యంతరం తెలిపామన్నారు. ప్రతిపక్షాలకు మైక్ ఇవ్వొద్దని సీఎం స్వయంగా స్పీకర్ను బుల్డోజ్ చేస్తున్న విషయాన్ని బీఏసీలో లేవనెత్తామన్నారు. సంఖ్య బలాన్ని బట్టి బీఆర్ఎస్కు సభలో సమయం ఇవ్వాలని కోరామని.. తమ విజ్ఞప్తికి స్పీకర్ అంగీకరించారన్నారు. రైతాంగ సమస్యలు, తాగు, సాగు నీటి సమస్యలపై చర్చించాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. సుంకిశాల, పెద్దవాగు, వట్టెం పంప్హౌస్ మునగడం, ఎస్ఎల్బీసీ ఘటనలపై అసెంబ్లీలో చర్చించాలని చెప్పామన్నారు. మంత్రులు సభకు ప్రిపేరై రావాలని కోరామని.. అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధికి స్పీకర్ చొరవ తీసుకుని నిధులు ఇప్పించాలని కోరినట్లు తెలిపారు. కృష్ణా నదీ జలాల వినియోగంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సభలో చర్చించాలని బీఏసీలో చెప్పామని.. ఏపీ నీళ్లు తరలించుకుపోతుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూసిందన్నారు. బిల్లులు చెల్లింపునకు 20శాతం కమిషన్ విషయాన్ని అసెంబ్లీలో చర్చించాలని కోరామని.. ఆరు గ్యారంటీలు అమలు చేయకపోవటం చర్చించాలన్నారు. బార్స్, వైన్స్, బెల్ట్ షాపులు పెంచడంపై చర్చించాలన్నారు. ఎల్ఆర్ఎస్ ఉచిత హామీపై చర్చ జరపాలని డిమాండ్ చేసినట్లు చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టును, కుంగిన పిల్లర్ను కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నారని బీజేసీలో చెప్పామని.. వెంటనే కాళేశ్వరం పునరుద్ధరణ పనులు చేపట్టాలని కోరామన్నారు.

# గవర్నర్ ప్రసంగాన్ని అవహేళన చేస్తున్న ప్రతిపక్ష పార్టీలు

● కేసీఆర్ సభకు వచ్చి సూచలను,సలహాలను ఇవ్వాలి ● బీఆర్ఎస్ తీరును తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు ● ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ, బీఆర్ఎస్ నేతల తీరును తీవ్రంగా విమర్శించారు. గవర్నర్ ప్రసంగాన్ని అవహేళన చేయడం తగదని, కనీసం గవర్నర్ ప్రసంగాన్ని గౌరవించే సంస్కృతి కూడా బీఆర్ఎస్ నేతలకు లేదని ఆయన అన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై విమర్శలు చేయడానికి ముందుగా అసెంబ్లీకి హాజరై సలహాలు, సూచనలు ఇవ్వాలని ప్రభుత్వ విప్ సూచించారు. ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను పట్టించుకోవడం లేదని, వారు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని ఆయన పేర్కొన్నారు. ప్రజలు వారి తీరును గమనిస్తున్నారని, విపక్షంగా వారు సరిగ్గా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్నారని ఐలయ్య పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ, కులగణన వంటి కీలక నిర్ణయాలతో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. అయితే, ఈ కులగణనలో కల్వకుంట్ల కుటుంబ సభ్యులు పాల్గొనకపోవడం దుర్మార్గమన్నారు. కేసీఆర్ ప్రభుత్వం హయాంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఆరోపిస్తూ, కాళేశ్వరం ప్రాజెక్టు పేరు మీద భారీగా కమిషన్లు దండుకున్నారని బీర్ల ఐలయ్య విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా పాలన సాగిస్తుందని, గత 10 ఏళ్ల పాలనలో బీఆర్ఎస్ మిగిల్చిన అప్పులను తగ్గించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్లు రుణమాఫీ చేసినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో లక్ష రూపాయలు కూడా రుణమాఫీ చేయలేదని విమర్శించారు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, కొత్త పథకాలను రూపొందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చినట్లు బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. పింక్ పార్టీ సోషల్ మీడియా తప్పుడు ప్రచారాన్ని ఆపాలని, రేవంత్ రెడ్డి తీసుకుంటున్న అభివృద్ధి చర్యలను అడ్డుకోవడం బీఆర్ఎస్ ఆలోచనగా మారిందని అన్నారు. తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర తల్లికి స్మారకంగా తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలని, కానీ కేసీఆర్ విగ్రహాన్ని ప్రతిష్టించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ప్రతి అంశంలో కమిషన్ల కోసం పనిచేసిన బీఆర్ఎస్ ఇప్పుడు అనవసరమైన ఆరోపణలు చేస్తోందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులు, అవినీతి, పాలనలో చేసిన పొరపాట్లను సీఎం రేవంత్ రెడ్డి సరిదిద్దుతున్నారని బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు. ప్రజలు బీఆర్ఎస్ అసలు రూపా న్ని అర్థం చేసుకుని, రాబోయే రోజుల్లో సరికొత్త పాలన కోసం సిద్ధంగా ఉన్నారని తెలిపారు.


# గవర్నర్ ప్రసంగంలో కొత్తదనం లేదు



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః గవర్నర్ ప్రసంగంలో కొత్తం ఏమీ లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. గాంధీ కుటుంబానికి కేవలం ఎన్నికల సమయంలోనే తెలంగాణ గుర్తొస్తుందా ? అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం విఫలమవుతున్న నేపథ్యంలో గాంధీ కుటుంబం బాధ్యత తీసుకోవాలన్నారు. గాంధీ కుటుంబం సంతకాలు చేసిన గ్యారెంటీలను చూసే ప్రజలు ఓట్లు వేశారని.. స్థానిక కాంగ్రెస్ నాయకులను చూసి ప్రజలు ఓట్లు వేయలేదన్నారు. బాధ్యత తీసుకొని గాంధీ కుటుంబం తెలంగాణ ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. గవర్నర్ ప్రసంగాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో గాంధీ కుటుంబం వచ్చి ఇచ్చిన హామీల అమలుపై ప్రస్తావనే లేదని.. అబద్ధాలనే మళ్లీ అందమైన భాషలో చెప్పే ప్రయత్నం చేశారని విమర్శించారు. సమావేశాల్లో ప్రభుత్వాన్ని ఎండగడుతామన్నారు. రూ.లక్షా50వేల కోట్ల అప్పులు చేసినా ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్న హామీని విస్మరించిందని మండిపడ్డారు

# ఇంటర్ ప్రశ్నాపత్రాల్లో కొనసాగుతున్న తప్పుల పరంపర

● బోటనీ 5,7 ప్రశ్నల్లో తప్పులు, మ్యాథ్స్ 4వ ప్రశ్నలో తప్పులు ● విద్యార్థుల్లో ఆందోళన




తెలంగాణ బ్యూరో/ప్రతినిధి: తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షలు కొనసాగుతుండగా, ప్రశ్నపత్రాల్లో తప్పుల పరంపర విద్యార్థులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ప్రతిరోజూ ఏదో ఒక ప్రశ్నపత్రంలో తప్పులు ఉండటంతో, విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఇప్పటికే ఇంగ్లీష్, బోటనీ, మ్యాథ్స్ వంటి ముఖ్యమైన పేపర్లలో ప్రశ్నలలో తప్పులు బయటపడటంతో, ఇంటర్ బోర్డు చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ పెరుగుతోంది. ఇంటర్ పరీక్షలు ప్రారంభమైన మొదటి రోజునే ఇంగ్లీష్ ప్రశ్నపత్రంలో ఒక ప్రశ్నలో తప్పు ఉన్నట్లు గుర్తించారు. అయితే, ఈ సమస్య ఇక్కడితో ఆగకుండా మరిన్ని సబ్జెక్టులకు విస్తరించింది. ఇవాళ బోటనీ పేపర్లో 5వ, 7వ ప్రశ్నల్లో తప్పులు బయటపడ్డాయి. మ్యాథ్స్ పేపర్లో 4వ ప్రశ్నలో పొరపాటు ఉంది. నిన్న జరిగిన పరీక్షల్లో కూడా మూడు పేపర్లలో తప్పులుండటంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధించాలనే లక్ష్యంతో కష్టపడి చదివినప్పటికీ, ప్రశ్నపత్రాల్లో తప్పుల కారణంగా తాము అనుకున్న విధంగా సమాధానాలు ఇవ్వలేకపోతున్నామని చెబుతున్నారు. ఈ సంవత్సరం తెలంగాణ ఇంటర్ వార్షిక పరీక్షలు మార్చి 5 నుంచి ప్రారంభమయ్యాయి. పరీక్షలు మార్చి 25 వరకు కొనసాగనున్నాయి. ప్రథమ సంవత్సరం విద్యార్థులు 4,88,448 మంది ఉండగా.. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 5,08,523 మంది ఉన్నారు. పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,532 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇంటర్ బోర్డు నిర్వహిస్తున్న ఈ పరీక్షల్లో తప్పులను వెంటనే సరిదిద్దే చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఇంటర్ బోర్డు కట్టుదిట్టమైన భద్రతా చర్యలను అమలు చేసింది. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. పరీక్షా కేంద్రాల 500 మీటర్ల పరిధిలో సెక్షన్ 163 అమలు చేశారు. పరీక్ష కేంద్రాలను కమాండ్ కంట్రోల్ సెంటర్తో అనుసంధానం చేశారు. ఈ చర్యలు అడ్మినిస్ట్రేషన్ పరంగా విద్యార్థులకు సురక్షితమైన పరీక్షా వాతావరణం అందించాలనే ఉద్దేశంతో చేపట్టినా, ప్రశ్నపత్రాల్లో తప్పుల వల్ల విద్యార్థులకు అశాంతి నెలకొంది

# ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదిస్తే..ఖబడ్దార్

● తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని బొంద పెడతాం ● మాల మహానాడు జాతీయ అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ బి ఎల్. రాజు హెచ్చరిక




తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీ సమావేశాలలో ఆమోదిస్తే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని. కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో బొంద పెడతామని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ బి ఎల్. రాజు హెచ్చరించారు. బుధవారం హైదరాబాదులో జరిగిన మాల మహానాడు రాష్ట్ర ఆఫీస్ బ్యానర్ల సమావేశంలో డాక్టర్ వి.ఎల్.రాజు పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి పార్టీలు ఓట్ బ్యాంకు రాజకీయాలు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ అంశం మీద రాజ్యాంగ నిబంధనలు సుప్రీంకోర్టు వారు ఇచ్చిన తీర్పుని సైతం ఉల్లంఘిస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టడం ద్వారా చట్టం చేసే ప్రభుత్వ ప్రయత్నాలను మాల సామాజిక వర్గానికి చెందిన మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు అడ్డుకోవాలని పిలువునిచ్చారు. ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని మాల ప్రజా ప్రతినిధులు చట్టసభల్లో బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. ఇప్పటికే ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా స్టే రావాలని తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో పలు రిట్ పిటిషన్లు పెండింగ్లో ఉన్నాయని అయినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందన్నారు. దళితుల భవిష్యత్తుని దెబ్బతీసే విధంగా పాలక ప్రభుత్వాలు ఎస్సీల రిజర్వేషన్లను సొంత రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవద్దని సుప్రీంకోర్టు గతంలోనే హితవు పలికింద అన్నారు. నివేదిక మీద రాష్ట్ర మంత్రిమండలి ఆమోదించడం పైన చట్టసభల్లోని అధికార ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి ఎంఐఎం కమ్యూనిస్టు పార్టీల ప్రజాప్రతినిధులు వడ్డీ కన్నా మీద చర్చించాలని విజ్ఞప్తి చేశారు. వర్గీకరణ చేపట్టే ప్రయత్నాలను ప్రభుత్వం మానుకోవాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అనుకూలంగా ఉండడం వల్ల ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘోర ఓటమి ని..చవిచూసిందని డాక్టర్ బి.ఎల్ రాజుగారు గుర్తు చేశారు. వర్గీకరణ ధ్యేయంగా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తే కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా సమాధి చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జేఎన్ రావు. జాతీయ ఉపాధ్యక్షులు వల్లం సురేష్. సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్. మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ల రమేష్. గ్రేటర్ శాఖ అధ్యక్షులు అక్కి దాసు మహేశ్వర రావు నాయకులు చిప్పరి సుబ్బారావు ఎం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మోడీతోనే ఓబీసీలకు న్యాయం

● దేశ వ్యాప్తంగా ఓబిసి డిమాండ్ సాధనకై ఉద్యమించాలి ● ప్రతి ఒక్క ఓబీసీ సోదరుడు తన జాతి కోసం ఉద్యమించాలి ● కేంద్ర ప్రభుత్వం ఓబీసీల మీద దృష్టి సారించింది ● ఓబీసీ నినాదాలతో మారుమోగిన ఢిల్లీ ● బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్యతో పాటు మద్దతు తెలిపిన 8 మంది ఎంపీలు

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ఓబిసి డిమాండ్ సాధనకు దేశవ్యాప్తంగా ఉద్యమించాలని ప్రతి ఒక్క ఓబీసీ సోదరుడు తన ఆత్మ గౌరవాన్ని కాపాడడం కోసం జాతి కోసం ఉద్యమించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పిలువునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఓబీసీల మీద దృష్టి సారించిందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఓ బీసీల పక్షపాతని, ఓబీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. నేడు ఉద్యమం పతాక స్థాయికి చేరిందని ఈ దశలో ఉద్యమాన్ని ఉధృతం చేయాలని పిలువునిచ్చారు. ఏపీ భవన్ అంబేద్కర్ ఆడిటోరియంలో ఓబిసి డిమాండ్లపై బీసీ మేధావుల సదస్సు జరిగింది ఈ సదస్సుకు సభా అధ్యక్షత తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్ వహించగా సభ సమన్వయకర్తలుగా ఆంధ్ర బీసీ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎన్ మారేష్, దక్షిణాది రాష్ట్రాల ఓబీసీ సంఘం అధ్యక్షుడు జబ్బల శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి 8 మంది ఎనిమిది పార్లమెంటు సభ్యులు హాజరైనారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ పార్లమెంటులో బి.సి. బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో బీసీ లకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని. బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లను రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు బి.సి.ల జనాభా ప్రసాదం 27శాతం నుండి 56 శాతంకు పెంచాలని కోరారు. పంచాయతీరాజ్ సంస్థలో బి.సి. రిజర్వేషన్లను 22 శాతం నుంచి 50 శాతంకు పెంచాలి. ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలని కోరారు.బి.సి.ల విద్యా, ఉద్యోగ, రిజర్వేషన్ల పై ఉన్న క్రిమి లేయర్ను తొలగించాలని, బి.సి.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బీసీల అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలని, ఎస్సీ /ఎస్టీ అట్రా సిటీ యాక్ట్ మాదిరిగా బి.సి.లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బి.సి. యాక్టు తీసుకురావాలని, ప్రపంచీకరణ సరళీకృత, ఆర్థిక విధానాలు రావడం పారిశ్రామికీకరణ వేగవంతంగా జరగడం ప్రైవేటు రంగంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చాయి. అందుకే ఎస్సీ/ఎస్టీ /బి.సి.లకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు పెట్టాలని కోరారు. సుప్రీం కోర్టు- హై కోర్టు జడ్జీల నియామకాలలో ఎస్సీ/ ఎస్టీ బి.సి.లకు రిజర్వేషన్లు పెట్టాలని, కేంద్రంలో బి.సి.లకు పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్ షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ స్కీము విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలి. రాష్ట్రాలకు 80 మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు.కేంద్ర స్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్ బి.సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, జనాభా లెక్కల లో బి.సి. కులాల వారిగా లెక్కలు సేకరించాలన్నారు. సభాధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్ మాట్లాడుతూ

భారత దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న ఓ బీసీలకు రాజ్యాంగపరమైన హక్కులు నేటికీ అందని ద్రాక్ష లాగా ఉండటం దురదృష్టకరం. గతంతో పోలిస్తే గల్లీ నుంచి ఢిల్లీ వరకు నిర్విరామంగా జరుగుతున్న ఓబీసీల ఉద్యమ ఫలితంగా నేడు అన్ని పార్టీలు ఓబీసీలను అక్కును చేర్చుకునే పరిస్థితి చూస్తున్నాం

దీనికి ప్రధాన కారణం ఆర్. కృష్ణయ్య గత ఐదు దశాబ్దాలుగా నిరంతరం అలుపెరకోకుండా చేస్తున్నా బీసీ ఉద్యమనని గర్వంగా చెబుతున్నా

అన్ని పార్టీలలో ఉన్న బీసీ పార్లమెంటు సభ్యులు రాష్ట్రాలలో ఉన్న అసెంబ్లీ సభ్యులు పార్టీలు కతీతంగా పార్లమెంటులో బీసీ బిల్లు మద్దతు తెలపాలని కోరుతున్నాం బీసీలకు రాజకీయపరమైన స్వతంత్రం కేవలం పార్లమెంట్లో బీసీ బిల్లు సాధించడం ద్వారానే వస్తుందని తెలియజేస్తున్నా. న్యాయపరమైన ఓబిసి డిమాండ్లకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఉండాలని ప్రధాని బీసీ బిడ్డ అయినందుకు వరుసగా మూడోసారి ప్రధాని అయినందుకు ప్రతి బీసీ బిడ్డ సంతోషించాలి ప్రధాని నరేంద్ర మోడీ ని ఆదర్శంగా తీసుకొని మన హక్కుల కోసం ముందుకు కదలాలని తెలియజేస్తున్నాను . ఓ బీసీలకు న్యాయం నూటికి నూరు శాతం మోడీతోనే సాధ్యమవుతుందని తెలియజేస్తున్నాను. ఇక్కడికి విచ్చేసిన గౌరవ పార్లమెంటు సభ్యులందరూ బీసీ బిల్లు కోసం కృషి బీసీలకు రాజకీయపరమైన స్వతంత్రం కల్పించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నేడు తెలంగాణలో జరుగుతున్న ఈ ఉద్యమం భారత దేశంలోనే మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా ఉందని గర్వంగా చెప్తున్నా జాతీయ పార్టీలు ఒకపక్క ప్రాంతీయ పార్టీలు ఒకపక్క బీసీని ముఖ్యమంత్రిగా చేస్తామని పోటీ పడటం శుభ పరిణామం కచ్చితంగా దేశవ్యాప్తంగా తెలంగాణ ఉద్యమం తరహాలోనే బీసీ ఉద్యమం జరగాలని కోరుకుంటున్నాను. ప్రధాన ఓబీసీ డిమాండ్లైన పార్లమెంట్లో బీసీ బిల్లు కేంద్రంలో




బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ లో రిజర్వేషన్లు ఓబీసీలకు భద్రత ఆక్ట్ న్యాయపరమైన డిమాండ్లను సాధించే దిశగా పార్టీలకతీతంగా బీసీ లందరూ ఏకతాటిపై కొచ్చి పోరాటం చేయాలని తెలియజేస్తూ..జై బీసీ జై జై బీసీ అన్నారు. ఓబిసి మేధావుల సమావేశానికి హాజరైన తెలుగుదేశం పార్టీ రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు మాట్లాడుతూ బీసీ ఉద్యమం కీలక దశకు చేరుకున్నదని పార్లమెంటులో బీసీ బిల్లు కు కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో మాట్లాడి పార్లమెంట్లో బీసీ బిల్లులకు మద్దతు కూడగడతామని తెలియజేశారు. కర్నూలు పార్లమెంటు సభ్యులు నాగరాజు. మాట్లాడుతూ చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు దక్కినప్పుడు మాత్రమే బీసీలకు నిజమైన స్వతంత్రం వచ్చినట్లు పేర్కొన్నారు. విజయనగరం ఎంపీ అప్పలనాయుడు మాట్లాడుతూ కేంద్రంలో ఓ బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత గురించి వివరించారు. తెలంగాణ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ బీసీ బిల్లుకు ఇది అనువైన సమయమని తమ పార్టీ బీసీ వాదానికి కట్టుబడి ఉందని తెలియజేశారు తెలుగుదేశం పార్టీ అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని బీసీ బిల్లుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు . ఈ సందర్భంగా సభ సమన్వయకర్త డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ నియోజకవర్గాల పునర్విభజన జరుగుతున్న నేపథ్యంలో చట్టసభలలో బీసీలకు సరైన న్యాయం జరగాలంటే పార్లమెంట్లో బీసీ బిల్లు ఆమోదం పొందాలని త్వరితగతిన దేశవ్యాప్తంగా కులగల జరగాలని తెలియజేశారు. బీసీ నేతలు పీతాని ప్రసాద్, రాజ్ కుమార్, నడిపిన శ్రీనివాసరావు, భూపేసాగర్, విపుల్, భోగి రమణ, నడిపిన శశి భార్గవి, బొమ్మని కోటేశ్వరరావు, రాజశేఖర్, సుభాష్ యాదవ్, శ్రీనివాస్, ముఖ్యమైన కుల సంఘాల నాయకులు బీసీ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.




# నిరంతర మార్కెట్ డిమాండ్ ఏకైక పంట - మొక్కజొన్న

డిల్లీ రావు ఐఏఎస్ వ్యవసాయ సంచాలకులు. విజయవాడః విజయవాడ లో మొక్కజొన్న సాగులో దిగుబడులు పెంచటానికి నూతన సాంకేతిక ఆవిష్కరణలు - సాగు సమస్యలు - అధిగమించే పద్ధతులు అనే అంశంపై రాష్ట్రములోని మొక్కజొన్న సాగు విస్తీర్ణం ఎక్కువగా వున్న గుంటూరు ,బాపట్ల, అనంతపూర్,శ్రీ సత్యసాయి,నంద్యాల ,కర్నూలు ,ఏలూరు ,యన్ టి ఆర్,శ్రీకాకుళం జిల్లాలలోని ఎంపిక చేసుకున్న ఔత్సాహిక రైతులు ,ఎగుమతి దారులు,ప్రాసెసింగ్ యూనిట్ వారు ,వ్యవసాయ అధికారులు ,శాస్త్రవేత్తలతో రాష్ట్ర స్థాయి కార్యశాల జరిగింది. ఈ కార్యక్రమములో శ్రీ డిల్లీ రావు ఐఏఎస్ వ్యవసాయ సంచాలకులు ఆంధ్రప్రదేశ్, డాక్టర్ పి వి సత్యనారాయణ, వ్యవసాయ సంచాలకులు,ఆచార్య ఎన్ జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్ర వేత్తలు, చంద్రమోహన్ రెడ్డి,లామ్ సుదీర్ కుమార్, ఫణి కుమార్,రామభద్ర రాజు , ప్రసాద్ ,అడిషనల్ డైరెక్టర్ ,కమిషనర్ కార్యాలయం, శ్రీమతి విజయ భారతి ,సంయుక్త సంచాలకులు )శ్రీ ఎన్ సి బాలు నాయక్ , వ్యవసాయ ఉప సంచాలకులు,వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు .

ఈ కార్యక్రమములో డిల్లీరావు మ ఆట్లాడుతూ మొక్కజొన్నకు గత కొన్ని సంవత్సరాల నుండి దేశీయముగా ఆహార వినియోగదారుల అవసరాలకు మాత్రమే కాకుండా,ఎగుమతులకు అవకాశం ఎక్కువగా వుండటం ,ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుదలలో ప్రభుత్వ ప్రోత్సాహకాలు కారణముగా మన దేశములో మొక్కజొన్న సాగుకు విపరీతమైన వాణిజ్య అవకాశాలు మెరుగు అయ్యాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వారి బయోఇంధనాల జాతీయ విధానం 2018 ను అనుసరించి వాహన రంగములో ఇంధనం వాడే పెట్రోల్ లో తప్పనిసరిగా 20 శాతం ఇథనాల్ కలపాలని ఇచ్చిన కేంద్ర -20% ఆదేశాలకు ,ఇథనాల్ ముడి సరుకు గా గల మొక్కజొన్న కు మరింత డిమాండ్ పెరిగిందని తెలిపారు .రాబోవు కాలంలో ఇథనాల్ మిశ్రమాన్ని 50 శాతం పెంచే అవకాశం ఉంటుంది అని తెలిపారు .కావున మొక్కజొన్న కు నిరంతరముగా నిలకడగా మార్కెట్ డిమాండ్ వుంటుందని తెలిపారు.

# కేసీఆర్ చేసింది అన్నీ అప్పులు.. తప్పులే..

● కేసీఆర్ ఫ్యామిలీపై సీఎం రేవంత్ ఫైర్ ● తెలంగాణ సాధనలో నిరుద్యోగుల పాత్ర కీలకం ● కేసీఆర్ కుటుంబంలో ఉద్యోగాలు పోయాయి కాబట్టి నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయి ●55 రోజుల్లోనే 11వేల టీచర్ పోస్టులు ● దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉంది ● విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత లెక్చరర్లదే ● సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కెసిఆర్ కుటుంబంలో అధికారమనే ఉద్యోగం పోవడంతోనే రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం రవీంద్రభారతిలో జూనియర్ లెక్చరర్, పాలిటెక్నిక్ లెక్చరర్ల ఉద్యోగాలకు ఎంపికైన 1,532 మందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. 1292 జూనియర్ లెక్చరర్స్, 240 పాలిటెక్నిక్ లెక్చరర్స్ పోస్టులకు నియామక పత్రాలు పంపిణీ చేశారు సీఎం. ఈ సందర్భంగా నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి సీఎం అభినందలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1,532 మందికి లెక్చరర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టామని తెలిపారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని గ్రహించాలన్నారు. 55 రోజుల్లోనే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. ఇచ్చిన మాటల ప్రకారం 57,946 ఉద్యోగ నియామకాలు చేపట్టామని గర్వంగా చెబుతున్నామన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో అయినా మొదటి సంవత్సరంలోనే 50 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు చేపట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో అభివృద్ధి పథంలో నడిస్తే భవిష్యత్తరాల అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగం కూడా ఒక కారణమన్నారు. తెలంగాణ సాధనలో నిరుద్యోగులది కీలకపాత్ర అని చెప్పుకొచ్చారు. కేసీఆర్ కుటుంబంలో ఉద్యోగాలు పోవడం వల్లే ఇప్పుడు నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టామని తెలిపారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని గ్రహించాలన్నారు. 55 రోజుల్లోనే 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్నారు. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పడిపోవడం ఆందోళనకరమన్నారు. కొత్తగా నియామకమైనవారు తెలంగాణ భవిష్యత్తు తీర్చిదిద్దాలని సూచించారు. ఉద్యోగాలపై కోర్టుల్లో చిక్కుముడులు విప్పుతూ సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. ప్రైవేట్ స్కూల్తో ప్రభుత్వ పాఠశాలలు ఎందుకు పోటీ పడట్లేదని ప్రశ్నించారు. ఈ సమస్యను పరిష్కరించాల్సింది ప్రభుత్వం, ఉపాధ్యాయులే అని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను తీర్చిదిద్దాలని సూచించారు. ప్రతీ ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతోందన్నారు. ఎక్కడ లోపం ఉందో ఒక్కసారి ఆలోచన చేయాలన్నారు. విద్యార్థులపై ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదని అది వారి భవిష్యత్తు పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచాలని తెలిపారు. ప్రభుత్వ స్కూళ్లలో విద్యాప్రమాణాలు పెంచేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ళు నిర్మించబోతున్నామన్నారు. ఇటీవలే 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం రూ.11000 కోట్లు కేటాయించామని తెలిపారు. విద్యార్థి, నిరుద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని సీఎం చెప్పారు. చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం ఉండాలన్నారు. ప్రపంచమంతా తెలంగాణ వైపు చూస్తోందన్నారు. ఐటీ, ఫార్మా రంగాల్లో ప్రపంచానికే తెలంగాణ నుంచి ఎగుమతులు జరుగుతున్నాయన్నారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. క్రీడలు మన దేశ ప్రతిష్టను పెంపొందిస్తాయని చెప్పుకొచ్చారు. క్రికెటర్ సిరాజ్కు డీఎస్పీ ఉద్యోగం కల్పించామన్నారు. బాక్సర్ నిఖత్ జరీన్కు గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చామన్నారు. పారాలింపిక్స్ క్రీడాకారిణి దీప్తికి గ్రూప్-2 ఉద్యోగం ఇచ్చామని అన్నారు. కొంతమంది స్ట్రేచర్ స్ట్రేచర్ అని మాట్లాడుతున్నారని.. స్ట్రేచర్ ఉందని విర్రవీగినవారు స్ట్రెచర్ మీదకు వెళ్లారన్నారు. స్ట్రేచర్ అనేది స్థానానికి తప్ప వ్యక్తులకు ఉండదని తెలిపారు. కేసీఆర్ తమకు వారసత్వంగా ఇచ్చింది అప్పులు, తప్పులు మాత్రమే అని అన్నారు. ప్రతీ నెలా రూ. 6500 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులు తప్పులకే సరిపోతుందన్నారు. రాష్ట్రానికి కేసీఆర్ ఆర్థికంగా క్యాన్సర్ ఇచ్చారని.. క్యాన్సర్ ముదురుతుంటే రాష్ట్రం దివాళా తీసిందంటారా అని అంటున్నారని.. వాస్తవాన్ని ఎన్నాళ్ళు దాచిపెడతారని అన్నారు. తాను వాస్తవాలు చెబుతుంటే దిగిపో దిగిపో అని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మొత్తం ఫ్యామిలీ ప్యాకేజ్గా అబద్ధాలు మాట్లాడుతున్నారన్నారు. అబద్ధాల ప్రాతిపదికన తాను రాష్ట్రాన్ని నడపను. వాస్తవాలు మీతో పంచుకుని రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తా. తెలంగాణలో భావితరాల భవిష్యత్ నిర్మాణానికి మీ సహకారం అవసరం. ఎంతసేపు సీఎం కుర్చీని లాక్కుంటామంటే ఎలా.. నన్ను పనిచేయనివ్వాలి కదా మీరు అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# త్వరలో అఖిలపక్ష సమావేశం

● నియోజకవర్గాల పునర్విభజనపై చర్చ ● రాజకీయ పార్టీలు కలిసి రావాలి ● అన్యాయంపై గొంతెత్తాలి ● అన్ని పార్టీలకు భట్టి విక్రమార్క లేఖ

తెలంగాణ బ్యూరోప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనను చేపడుతున్న సంగతి తెలిసిందే. ఈ నిర్ణయాన్ని ఇప్పటికే రేవంత్ ప్రభుత్వం వ్యతిరేకించింది. ఎందుకంటే సౌత్ లోని అన్ని రాష్ట్రాలు గతంలో జనాభాను నియంత్రించాయని.. ఉత్తర భారత రాష్ట్రాలు నియంత్రించలేదు కాబట్టి.. ఇప్పుడు ఆ రాష్ట్రాల్లో జనాభా ఎక్కువగా ఉందని రేవంత్ ఇప్పటికే వివరించారు. ఈ లెక్కన జనాభా ఎక్కువ ఉన్న నార్త్ రాష్ట్రాలకే ఎక్కువ సీట్లు వస్తాయని.. పార్లమెంట్ లో దక్షిణ రాష్ట్రాల వాయిస్ తగ్గిపోతుందంటూ చెప్పారు.

తాజాగా ఈ విధానంపై మరో ముందడుగు వేస్తోంది ప్రభుత్వం. ఈ నియోజకవర్గాల వునర్విభజనపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించింది.

ఈ మేరకు తెలంగాణలోని అన్ని పార్టీలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీనియర్ నేత జానారెడ్డి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై చర్చించేందుకు రావాలంటూ ఆహ్వానించారు.

రాజకీయాలకు అతీతంగా దీన్ని చూడాలని.. తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై అందరూ మాట్లాడాలని వారు లేఖలో కోరారు. త్వరలోనే అఖిలపక్ష భేటీ తేదీని, వేదికను ప్రకటిస్తామన్నారు.




## వాస్తవాలకు భిన్నంగా గవర్నర్ ప్రసంగం




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం వాస్తవాలకు భిన్నంగా ఉందని సిపిఐ (ఎం) తెలంగాణ శాఖ భావిస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. బుధవారం ఉభయసభలనుద్దేశించి గవర్నర్ చేసిన ప్రసంగం వాస్తవాలకు భిన్నంగా, ప్రజా వ్యతిరేక విధానాలను రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించే విధంగా ఉన్నదని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ భావిస్తున్నది. ఆరు గ్యారెంటీల్లో మొదటిది మహిళలకు రు.2500ల అమలు, అదే విధంగా వ్యవసాయ కూలీలకు రు.12000లు, దళిత కుటుంబానికి రు.12 లక్షలు, ప్రతి ఇల్లులేని పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, రు.500లకే గ్యాస్ సిలిండర్ ఈసంవత్సరం కూడా అమలు కాని పరిస్థితి కన్పడుతున్నది. ప్రసంగంలో రెండు లక్షల ఉద్యోగాల ప్రస్తావన లేదు. రైతు భరోసా, రైతు రుణమాఫీ పూర్తికాలేదు. విద్యా, వైద్యానికి రంగాల అభివృద్ధిపై స్పష్టత లేదు. రాష్ట్రంలో గత దశాబ్ద కాలంగా 15వేల పరిశ్రమలు మూతపడ్డాయి. వాటిపై ప్రత్యేక దృష్టి పెడదామని గత సంవత్సరం నుండి కేంద్రం, రాష్ట్రం చెవుతున్నప్పటికీ అందుకు తగ్గ చర్యలు లేవు. 13లక్షల మంది రైతులు పాసువుస్తకాల కొరకూ, తమ భూ సమస్యల పరిష్కార అంశం వివరించలేరు. కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సిన వాటా, విభజన చట్టం అమలు, ఇచ్చిన హామీల అమలుపై కేంద్ర బడ్జెట్లో ఎలాంటి ప్రతిపాదనలు లేకపోయినా కేంద్ర ప్రభుత్వం వైఖరిపై గవర్నర్ ప్రసంగంలో ఎలాంటి ప్రస్తావన లేదు. ధరణిని భూమాతగా పేరు మార్చినా భూ సమస్యలు పరిష్కారం కాలేదు. రంగారెడ్డి జిల్లాలో ఫ్యూచర్ సిటీ పేరుతో పెద్ద ఎత్తున మాయజాలాన్ని సృష్టిస్తున్నారు. దావోస్ పర్యటన ద్వారా లక్షా 70వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు వస్తాయని చెబుతున్నారు. వాస్తవానికి అక్కడి రైతుల భూములన్నింటినీ కార్పొరేట్ సంస్థలకు అప్పగించి, రియల్ ఎస్టేట్ ద్వారా కోట్ల రూపాయలు సంపాదించేట్టుగా వున్నది. వారి భూములను ఆక్రమిస్తుంటే పెట్రోల్ పోసుకుని కలెక్టర్ ఆఫీసు ముందు రైతు ఆత్మహత్యాయత్నం వంటి ఘటనలు రైతుల వ్యతిరేకతను స్పష్టం చేస్తున్నది. అందుకే అబ్దుల్ కలాం గురించి చెబుతూ "కలలు కనండి, అవి ఆలోచనలుగా మారుతాయి. చెప్పిదానితో ముగింపు చేసారు. కానీ మన రాష్ట్ర పాలన చూస్తే కలలు కలలుగానే మిగిలిపోయే పరిస్థితి ఉంది తప్ప, శ్రామిక వర్గాలకు, సామాజిక తరగతులకు న్యాయం అభివృద్ధి జరుగుతుందనే స్పష్టత గవర్నర్ ప్రసంగంలో లేదు. కనీసం బడ్జెట్ ప్రవేశపెట్టే సందర్భంలోనైనా ఈ అంశాలన్నిటినీ పరిగణలోకి తీసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతడ్డి బడ్జెట్ ప్రతిపాదనలు చేయాలని సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్రకమిటీ డిమాండ్ చేసింది.

# ఎమ్మెల్సీగా అవకాశం రావడం ఆనందంగా ఉంది



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎమ్మెల్సీ అభ్యర్థిగా తన పేరును ప్రకటించడంతో మీడియాతో విజయశాంతి మాట్లాడారు. మంత్రి పదవి అంశం తనకు తెలియదని, హై కమాండ్ ఆలోచన ఏంటో తనకు తెలియదని అన్నారు. తనకు ఎమ్మెల్సీగా కొత్త ఉద్యోగం ఇచ్చారని, ఈ ఉద్యోగాన్ని సరిగ్గా చేయాలని వ్యాఖ్యానించారు

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయశాంతి

తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితా విడుదలైన విషయం తెలిసిందే. అద్దంకి దయాకర్, శంకర్ నాయక్తో పాటు విజయశాంతికి ఆ పార్టీ అధిష్టానం టికెట్లు ఖరారు చేస్తూ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ఉద్యమ నాయకురాలికి అవకాశం దక్కినందుకు సంతోషంగా ఉందని అన్నారు. తనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిన పార్టీ పెద్దలకు ధన్యవాదాలని చెప్పారు. ఈ రోజు మొదటి రోజే. మున్ముందు ఎలా ఉంటుందో చూద్దాం అని అన్నారు.

తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల కుప్పగా మార్చారని, ఈ విషయాన్ని తాను చాలా కాలం నుంచి చెబుతున్నానని విజయశాంతి తెలిపారు. ప్రతిపక్షాల ఆటలు ఇక చెల్లవని విజయశాంతి అన్నారు. తాను ఎన్నడూ పదవుల వంటివి కావాలని పార్టీని అడగలేదని చెప్పారు. పార్టీ అధిష్ఠానం తనకు ఏ అవకాశం ఇచ్చినా తనకు పదవుల వంటివి వద్దని, తాను ముందు పనిచేస్తానని చెప్పానని విజయశాంతి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు తాను మళ్లీ కాంగ్రెస్లోకి వచ్చానని చెప్పారు.

తెలంగాణ ఖజానాకు కేసీఆర్ ఖాళీ చేసి వెళ్లారని విజయశాంతి అన్నారు. 7 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి వెళ్లారని చెప్పారు. తనకు ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చినందుకు సోనియా గాంధీకి, కాంగ్రెస్ హై కమాండ్కు ధన్యవాదాలు చెబుతున్నట్లు పేర్కొన్నారు.

# అసెంబ్లీ పరిసరాల్లో గట్టి భద్రతా చర్యలు...

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో పోలీస్ శాఖ గట్టి భద్రతా చర్యలు చేపట్టింది. నిరసనలు, రాస్తారోకోలు, ధర్నాలకు అనుమతి లేదని పేర్కొంది. కాగా ప్రతిపక్ష నేతగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమావేశాలకు హాజరయ్యారు.

తెలంగాణ అసెంబ్లీ బడ్జెడ్ సమావేశాలు బుధవారం నుంచి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పోలీస్ శాఖ మూడంచెల భద్రతను ఏర్పాటు చేసింది. అసెంబ్లీ పరిసరాల్లో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. నిరసనలు, రాస్తారోకోలు, ధర్నాలకు అనుమతి లేదని పోలీసు శాఖ పేర్కొంది. ఈ క్రమంలో అసెంబ్లీ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధించింది. అసెంబ్లీ భద్రత విధుల్లో ముగ్గురు డీసీపీలు, 7 గురు ఏసీపీలు, 18 మంది సీఐలు, 25 మంది ఏఎస్సైలు, 220 మంది కానిస్టేబుళ్లను ఏర్పాటు చేసింది. కమాండ్ కంట్రోల్ నుంచి అనుక్షణం పర్యవేక్షణ జరుగుతుంది.



## రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో విద్యుత్ వ్యవస్థది కీలక పాత్ర

అమరావతి: రాష్ట్ర అభివృద్ధిలో విద్యుత్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. విద్యుత్ శాఖకు సంబంధించి శాసనసభలో బుధవారం జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ... 2019లో ఆంధ్రప్రదేశ్ ను మిగులు విద్యుత్ రాష్ట్రంగా వైసీపీ ప్రభుత్వానికి అప్పగించామని గుర్తు చేశారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ అనాలోచిత చర్యలతో విద్యుత్ శాఖకు మొత్తంగా రూ.1.29 లక్షల కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. పీపీఏలను రద్దు చేయడంతో పాటు వీటీపీఎస్, కృష్ణపట్నం విద్యుత్ ప్లాంట్ల విస్తరణను వైసీపీ ప్రభుత్వం అడ్డుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.10,000 కోట్లతో ఇష్టానుసారం విద్యుత్ కొనుగోళ్లు చేశారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్యుత్ వ్యవస్థను మరలా గాడిలో పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుని 60 శాతం విద్యుత్ కొనుగోళ్లను తగ్గించామని మంత్రి గొట్టిపాటి ప్రకటించారు. జెన్కో నుంచి రికార్డు స్థాయి విద్యుత్ ఉత్పత్తిని చేశామని చెప్పారు.

# జనసేన సభకు తెలంగాణ సేన హాజరు

● జనసేన ఆవిర్భావ సభకు పెద్ద ఎత్తున తరలివెందుకు వ్యూహం ● మార్చి 14న జనసేన పార్టీ ఆవిర్భావ సభ ● పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వద్ద సభ ● వేలాదిగా తరలి వెళ్లేందుకు వ్యూహరచన ● ఏర్పాట్లు చేస్తున్న తెలంగాణ జనసేన అధ్యక్షుడు శంకర్ గౌడ్, ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఈ నెల 14న జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభకు 'జయకేతనం' బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్రం నుండి వేలాది మంది తరలించేందుకు వ్యూహరచన చేస్తున్నారు. తెలంగాణ జనసేన ఇన్ ఛార్జ్ శంకర్ గౌడ్, జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ల ఆధ్వర్యంలో పిఠాపురం వెళ్లేందుకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల నుండి జన సైనికులను వీర మహిళలను తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. రైల్ ద్వారా జనసైనికులు వెళ్లేందుకు ఏర్పాటు చేసుకున్నారు. పిఠావురం నియోజకవర్గంలోని చిత్రాడ వద్ద జనసేన పార్టీ నిర్వహిస్తున్న జయకేతనం సభ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని జనసేన నాయకులు ఉమ్మారెడ్డి ప్రేమ కుమార్ తెలిపారు. ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి జనసైనికులు, వీర మహిళలు తరలిరానున్నారని ఇతర రాష్ట్రాల నుంచి కూడా జనసైనికులు, ముఖ్యంగా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడుల నుంచి సైతం పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జరిగే ఈ సభ స్థానిక చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టేలా ఉంటుందని ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ తెలిపారు. ఈ ప్రాంతానికి విశేష సేవలందించిన మహానుభావులను స్మరించుకునే విధంగా మూడు ముఖద్వారాలకు వారి పేర్లు పెట్టామని ఆయన వెల్లడించారు. తొలి ద్వారానికి పిఠావురం మహారాజు శ్రీ రాజా సూర్యరావు బహదూర్ పేరు పెడుతున్నట్లు తెలిపారు. ఆయన విద్యాభివృద్ధికి, సేవా కార్యక్రమాలకు ఎనలేని కృషి చేశారని వివరించారు.

రెండవ ద్వారానికి రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులకు సహాయం చేసిన డొక్కా సీతమ్మ పేరు పెట్టినట్లు వెల్లడించారు. ఇక మూడవ ద్వారానికి విద్యాసంస్థలు స్థాపించి చరిత్ర సృష్టించిన మల్లాది సత్యలింగం నాయకర్ పేరు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ ముగ్గురు మహానుభావులు ఆయా ప్రాంతాలకు చేసిన సేవలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తిని భావితరాలకు అందించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రేమ కుమార్ తెలిపారు. భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో ప్రజలు జనసేనకు అఖండ విజయాన్ని అందించారని అన్నారు. పోటీ చేసిన ప్రతి స్థానంలో జనసేన విజయం సాధించిందని, ఇది జనసైనికులు, వీర మహిళలు, నాయకుల నిస్వార్థ సేవలకు ఫలితమని ఆయన కొనియాడారు.

ఈ విజయాన్ని పురస్కరించుకుని, పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలుపుతూ, పిఠావురం ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసేందుకు ఈ సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మార్చి 14న జరిగే ఈ సభలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయని ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ వివరించారు.

## కల్లుగీత సహకార పరిధిలోకి నీరా కేఫ్‌లు

● టూరిజం శాఖ పరిధిలో ఉన్న నీరాకేఫ్ బీసీ సంక్షేమ శాఖలోని తెలంగాణ కల్లు గీతా ఆర్థిక సహకార సంస్థకు బదిలీ ● మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నెక్లెస్ రోడ్డులో ఉన్న నీరాకేఫ్ టూరిజం శాఖ పరిధిలో ఉండడంతో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారి చొరవతో టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గారితో పలు మార్లు చర్చలు జరిపి నీరాకేఫ్ భవనం దాని పరిధిలో ఉన్న ఆస్తులను తెలంగాణ కల్లు గీతా ఆర్థిక సహకార సంస్థకు కి బదిలీ చేస్తూ ఈరోజు ఇరు శాఖల మంత్రులు ఒప్పందాల పై సంతకాలు చేయడం జరిగింది. ఇప్పటి దాకా టూరిజం శాఖ పరిధిలో ఉన్న నీరాకేఫ్ ఇక నుండి కల్లు గీతా ఆర్థిక సహకార సంస్థ ఆధ్వర్యంలో నడవనుంది. కల్లు గీతా కార్మికులకు అండగా ఉంటూ వారి ఆందోళనను తొలగిస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ వారీగా అండగా ఉన్నారు. సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న నీరాకేఫ్ టూరిజం నుండి టాడీటాపర్ ఫెడరేషన్ కి బదిలీ అంశం ఒప్పందం పూర్తవడంతో బీసీ సంక్షేమ శాఖ అధికారులు మంత్రులు పొన్నం ప్రభాకర్,జూపల్లి కృష్ణారావు లకు ధన్యవాదాలు తెలిపారు.

## కేటీఆర్ కేసుపై తెలంగాణ హైకోర్టు విచారణ

● తనపై తప్పుడు కేసు పెట్టారని, వెంటనే కొట్టివేయాలని న్యాయస్థానాన్ని కోరిన కేటీఆర్ తరపు న్యాయవాది ● ఈనెల 18వ తేదీకి వాయిదా వేసిన ధర్మాసనం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మహదేవ్పూర్ పోలీస్ స్టేషన్లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్పై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. కేటీఆర్ గతేడాది తన అనుచరులతో కలిసి అనుమతులు లేకుండా మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శించారని, అలాగే డ్రోన్ ఎగరవేశారంటూ కేటీఆర్ సహా మరికొంతమందిపై కేసులు నమోదు అయ్యాయి. అయితే, బుధవారం విచారణ సందర్భంగా.. ఎలాంటి ఆధారాలూ లేకుండా మహదేవ్పూర్ పోలీసులు కేటీఆర్పై కేసు నమోదు చేశారని ఆయన తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. డ్రోన్ ఎగురవేశారని అనడానికి ఎలాంటి సాక్ష్యాలూ లేవని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఉద్దేశపూర్వకంగానే కేసు పెట్టినట్లు అర్థం అవుతోందని అన్నారు. ఈ మేరకు నమోదైన ఎఫ్ఐఆర్ను వెంటనే కొట్టివేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అయితే తెలంగాణ రాష్ట్రానికి మేడిగడ్డ ప్రాజెక్టు ఎంతో కీలకమని హైకోర్టుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ తెలిపారు. మేడిగట్ట బ్యారేజ్ నిషిద్ధ ప్రాంత జాబితాలో ఉందని, అనుమతి లేకుండా ప్రాజెక్ట వద్దకు వెళ్లి డ్రోన్ ఎగురవేశారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీని వల్ల డ్యాం భద్రతకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని పీపీ చెప్పుకొచ్చారు. ఇరువర్గాల వాదనలూ విన్న ధర్మాసనం తదుపరి విచారణను ఈనెల 18వ తేదీకి వాయిదా వేసింది. కాగా, మేడిగడ్డ కుంగిపోవడంపై గతేడాది పెద్దఎత్తున రాజకీయ రగడ చెలరేగింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై పెద్దఎత్తున ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో బీఆర్ఎస్ నేతలతో కలిసి మాజీ మంత్రి కేటీఆర్ గతేడాది జులై 16న మేడిగడ్డ సందర్శనకు వెళ్లారు. కాగా, అప్పుడే డ్యాం పరిస్థితిని తెలుసుకునేందుకు డ్రోన్ ఎగరవేశారంటూ కేటీఆర్పై ఆరోపణలు వచ్చాయి.

### అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ
## నూతన పాలకవర్గం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం నియమానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీకి నూతన పాలకవర్గాన్ని నియమిస్తు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ, చండూర్, నల్గొండ జిల్లా, 'అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ, ఖానాపూర్, నిర్మల్ జిల్లా, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ, మహేశ్వరం, రంగారెడ్డి జిల్లా, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ, సూర్యాపేట్,సూర్యాపేట్ జిల్లా, మరో 4 అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలకు చైర్ పర్సన్లను, వైస్ చైర్ పర్సన్లను మరియు నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. దీంతో కలిపి ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 156 అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలకు నూతన పాలకవర్గాన్ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రిగారు నూతనంగా ఎన్నికైనా పాలకవర్గ సభ్యులకు అభినందనలు తెలియచేశారు.

## అసెంబ్లీకి కేసీఆర్

బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో సభకు హాజరు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీ వద్దకు వచ్చారు. బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో సభకు హాజరయ్యేందుకు ఆయన చేరుకున్నారు. శాసనసభ వద్ద ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కేసీఆర్కు స్వాగతం పలికారు. అనంతరం వారితో ఆయన సమావేశమయ్యారు. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ దిశానిర్దేశం చేసినట్లు సమాచారం.

**Before the Central Government South East Region Bench, Telangana**
**In the matter of sub-section (4) of section 13 of the Companies Act, 2013 and clause (a) of sub-section (5) of Rule 30 of the Companies (Incorporation) Rules, 2014**
**AND**
**In the matter of M/S CNN ITECH SOLUTIONS PRIVATE LIMITED, having its Registered Office at NO. 8-3-860, Sri Nagar Colony, Hitech City, Hyderabad – Telangana, India 500032.**

**NOTICE**


Notice is hereby given to the general public that M/S CNN ITECH SOLUTIONS PRIVATE LIMITED (the "Company"), proposes to apply to the Central Government under section 13 of the Companies Act, 2013, seeking confirmation for the alteration of the Company's Memorandum of Association, in terms of the special resolution passed at the Extra-Ordinary General Meeting held on **Wednesday, 19th February 2025**. This resolution is intended to enable the Company to change its Registered Office from the **State of Telangana to the State of Karnataka**. Any person whose interests are likely to be affected by the proposed change may submit their objections by either filing the investor complaint form on the MCA portal (www.mca.gov.in), or by delivering or sending, via registered post, their objections supported by an affidavit stating the nature of their interest and the grounds of opposition to the a, at the address below:

**Regional Director:**
3rd Floor, Corporate Bhavan, Bandlaguda, Nagole, Tattiannaram Village, Hayat Nagar Mandal, Ranga Reddy District, Hyderabad - 500068, Telangana.

Such objections must be submitted within **14 days from the date of publication of this notice**. A copy of the objections must also be sent to the applicant company at its registered office as stated below:

**REGISTERED OFFICE ADDRESS:**
NO. 8-3-860, Sri Nagar Colony, Hitech City, Hyderabad – Telangana, India 500032. (Present Address)

For and on behalf of the Applicant,
**REKNAR NAVEEN BAI**
**(DIRECTOR)**
**M/S CNN ITECH SOLUTIONS PRIVATE LIMITED**
REKNAR NAVEEN BAI
DIRECTOR
DIN : 08599392
Date : 13.03.2025 | Hyderabad



దర్శించండి తరించండి
**శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానము, ధర్మపురి, జగిత్యాల జిల్లా**
**శ్రీ స్వామి వారి బ్రహ్మోత్సవములు (జాతర) ఆహ్వానము**
తేది: 10-03-2025 నుండి 22-03-2025 వరకు అత్యంత వైభవముగా జరుగును
బ్రహ్మోత్సవముల ముఖ్య కార్యక్రమములు

| | | | |
|---|---|---|---|
| తేది: 10.03.2025 | మంగళవారం రోజున "శ్రీ స్వామి వారల కళ్యాణోత్సవములు" | తేది: 16.03.2025 | ఆదివారం రోజున మ.3.00గం.లకు కోనేరు (బ్రహ్మపుష్కరిణిలో) "శ్రీవేంకటేశ్వరస్వామి వారి తెప్పోత్సవము, డోలోత్సవము" |
| తేది: 14.03.2025 | శుక్రవారము రోజున మ.3.00గం.లకు కోనేరు (బ్రహ్మపుష్కరిణిలో) "శ్రీలక్ష్మీ (యోగ) నర్సింహస్వామి వారి తెప్పోత్సవము, డోలోత్సవము" | తేది: 19.03.2025 | బుధవారము రోజున మ.3.00గం.లకు "రథోత్సవము" |
| తేది: 15.03.2025 | శనివారము రోజున మ.3.00గం.లకు కోనేరు (బ్రహ్మపుష్కరిణిలో) "శ్రీ ఉగ్ర నర్సింహస్వామి వారి తెప్పోత్సవము, డోలోత్సవము" | తేది: 20.03.2025 | గురువారము నుండి 22.03.2025 శనివారము వరకు రా.9.00గం.లకు శ్రీ స్వామి వారల ఏకాంతోత్సవములు |

ఇట్టి బ్రహ్మోత్సవములలో పాల్గొను ముఖ్య అతిథులు :
గౌ॥ శ్రీమతి కొండ సురేఖ గారు, రాష్ట్రదేవాదాయ-ధర్మాదాయశాఖ మాత్యులు గౌ॥ శ్రీ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌గారు, ప్రభుత్వవిప్&శాసన సభ్యులు, ధర్మపురి
గౌ॥ శ్రీ గడ్డం వంశీకృష్ణ గారు, పార్లమెంట్ సభ్యులు, పెద్దపల్లి.

గమనిక : బ్రహ్మోత్సవములు (జాతర) సందర్భముగా ప్రతిరోజు స్థానిక ఆర్యవైశ్య సంఘం, వర్తక సంఘం, రైస్ మిల్లర్స్, దాతలు మరియు స్వచ్ఛంద సంస్థలు, భక్తుల సహాయ సహకారములతో ఉచిత అన్నదానము జరుపబడును. ఇట్టి అన్నదానమునకు తమ వంతు ధన, వస్తు రూపేణా విరాళములు చెల్లించి రశీదు పొందగలరని కోరుచున్నాము.

అర్చకులు & సిబ్బంది
సహాయ కమిషనర్ & కార్యనిర్వహణాధికారి (ఎఫ్.ఎ.సి)
జారీ చేసినవారు : స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం.

# సంపాదకీయం



suryaeditpage@gmail.com

## ఇక పాకిస్తాన్ మూడు ముక్కలైనట్లేనా?

బెలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ సూటిగా పాక్ కంట్లోనే ముల్లుగా తయారైంది. ఇప్పటికే 75 ఏళ్ళుగా సాగుతున్న తిరుగుబాటుకు పతాకంగాఎత్తైన పర్వతాలకు దగ్గరలో ఉన్న టన్నెల్ లో నున్న రైల్వే ట్రాక్ ను బాంబులతో పేల్చడమే కాకుండా,పాసెంజర్ ఎక్స్‌ప్రెస్‌ను హైజాక్ చేసి అందులో ఉన్న ప్రయాణికులను తమ అధినంలోకి తీసుకున్నట్టు బి ఎల్ ఏ ప్రకటించి, తాము బలూచిస్తాన్ ను స్వతంత్ర దేశంగా మార్చడానికి ఎక్కడివరకైనా వెళ్ళడానికి సిద్ధమని ఒక యద్ద సంకేతాన్నే పంపింది. ఇక ఈ హైజాక్ వివరాలకు వస్తే రైల్వే అధికారుల లెక్క ప్రకారం ఇందులో 450 మంది పాసెంజర్లు ఉంటే, అందులో ఉన్న మహిళలు,వృద్ధులు,పిల్లలను తాము సురక్షితంగా విడిచి పెట్టి,ఆర్మీ ,పోలిస్ ,ఇతర భద్రతా వర్గాలకు చెందినా వారినే బందీలుగా తీసుకున్నామని బి ఎల్ ఏ (బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ)స్పష్టం చేసింది. బలూచిస్తాన్ భౌగోళికంగా ఇరాన్,ఆఫ్ఘనిస్తాన్,పాకిస్తాన్,ఇరాన్ లాంటి దేశాల్లో విస్తరించి ఉంది. ఖనిజ సంపద, ప్రకృతి వనరులు కల ఈ బలూచిస్తాన్ ను పూర్తిగా తమ లాభం కోసం ఒక పక్క పాకిస్తాన్, ఇంకో పక్క చైనా దోచుకుంటున్నాయని, దానిని అరికట్టడానికి బలూచిస్తాన్ ఒక ప్రత్యేక దేశంగా కావాలన్నదే బిఎల్ ఏ తిరుగుబాటు ముఖ్య లక్ష్యం. బలూచిస్తాన్ లో ఉండే గ్యాస్ ,ఇతర ఖనిజాల మీద పట్టు వదులుకోకుండా ఉండటానికి పాకిస్తాన్ కూడా గట్టిగా ప్రయత్నం చేస్తూనే ఉంది. బలూచిస్తాన్ లో ఉన్న పర్వత సరిహద్దు బలూచిస్తాన్ లోని తిరుగుబాటుదారులకు ఒక భద్రతను ఇచ్చే ఆవాసంగా మారింది.

పాకిస్తాన్, చైనాల మధ్య వాణిజ్య సంబంధాల్లో కూడా బలూచిస్తాన్ ఒక అవరోధంగా మారింది. పాకిస్తాన్,చైనా దేశాలు తమ వాణిజ్య బంధాలను బలపరుచుకోవడానికి చైనా -పాకిస్తాన్ ఒక కారిడార్ ను నిర్మించడానికి నిర్ణయం తీసుకున్నాయి. ఈ ఆలోచన 2008 నుండే ఉన్నా, 2015 కి ఈ కారి డార్ ఏర్పాటు అయ్యింది,ఈ కారిడార్ నే సేపెక్ అని చిన్నపేరుతో పిలుస్తారు. దీని కోసం చైనా 62 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టింది. ఈ ప్రాజెక్టు వల్ల కేవలం చైనా, పాకిస్తాన్ ,పంజాబ్ లాంటి ప్రాంతాలే లాభపడతాయి తప్ప తమకు ఒరిగేది లేదని బలూచిస్తాన్ దీన్ని పూర్తిగా వ్యతిరేకించింది. అసలు చైనా వల్ల బలూ చిస్తాన్ స్థానికుల అస్తిత్వానికి ప్రమాదం వాటిల్లుతుందని, తమ వనరులు ,సంస్కృతి అన్ని అంతమయ్యే ప్రమాదం ఉందని బలూచిస్తాన్ వాదన. చైనాతో వాణి జ్య సంబంధాలను నెరపుతున్న పాకిస్తాన్ ను వ్యతిరేకిస్తూ సూటిగా 2022 లో పాక్ ఆర్మీ,నావి వరకు చొచ్చుకు పోయి పాకిస్తాన్ ను భయపెట్టే ప్రయత్నం చేసిం ది. కరాచీ లోని ఒక యునివర్సిటిలో ఒక చైనా దేశస్తుడిపై దాడి చేసింది,బి ఎల్ ఏ లో మహిళలు కూడా ఎంతో చురుగ్గా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు, కొందరు సూసైడ్ బాంబర్స్‌గా మారడానికి కూడా వెనుకాడటం లేదు. ముఖ్యం బి ఏ ఎల్ పాకిస్తాన్ సైన్యాన్ని, చైనాకి ప్రమేయం ఉన్న అంశాలను కేంద్రంగా చేసుకునే ఈ హింసా పూర్వక తిరుగుబాటును కొనసాగిస్తూ ఉంది. కరాచీ లో ఉన్న బీజింగ్ కన్సలేట్ లో ఉన్న చైనా ఉద్యోగుల మీద కూడా మిలిటెంట్లు దాడి చేసారు. ఇంకో పక్క ఇరాన్,పాకిస్తాన్ తమ మిలిటెంట్ స్థావరాల సరిహద్దుల గురించి తమదంటే తమదని శత్రుత్వం పెంచుకుంటూ పోతూ ఉంటే,ఆ అగ్గికి ఆజ్యం కూడా బలూచిస్తాన్ పోస్తునే ఉంది.

ఇకపోతే బలూచిస్తాన్ లో చైనా మొదలుపెట్టిన సేపెక్ మాత్రమె కాకుండా, ఎన్నో మైనింగ్ ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. ప్రపంచంలోనే అతి పెద్దరికో డిక్ 'రాగి-బంగారం' ప్రాజెక్టు ఉంది. దీనిలో కెనడాకి చెందినా బారిక్ కి యాభై శాతం వాటా ఉంటే, 25ాతం పాకిస్తాన్‌కు ,25 శాతం బలూచిస్తాన్‌కి ఉం ది. ఇంకో పక్క సౌదీ అరేబియా ఇందులో 15 శాతం స్టేక్ కావాలని పాకిస్తాన్‌కి ఆఫర్ కూడా పెట్టింది. ఒక పక్క ఆర్థికంగా చితికిపోయిన పాకిస్తాన్ దీని వల్ల కొంత ఆర్థికంగా బలపడదామనే ఆలోచనలో ఉంది. కాని పాకిస్తాన్‌కి సంబం ధించిన కీలకమైన సేపెక్, రికో డిక్ లకు బలూచిస్తాన్ అడ్డు పడుతూనే ఉంది. పాకిస్తాన్ కి ఎన్ని ఆర్థిక సమస్యలు ఉన్నా, ఈ ఖనిజ సంపద మాత్రం గొప్ప ఊరట. కాని బలూచిస్తాన్ వల్ల ఆ అవకాశం కూడా పాకిస్తాన్ కి దక్కేలా లేదు. అలాగే చైనా కూడా ఒక గోల్డ్ కాపర్ మైన్ ను నిర్వహిస్తూ ఉంది. దీనికి అడ్డంకులే. దశాబ్దాల పాటు జరుగుతున్న ఈ తిరుగుబాటు వల్ల ఒక పక్క బలూచిస్తాన్ అంతా అల్లకల్లోలంగా తయారైతే, ఇంకో పక్క బలూచిస్తాన్ లోని ఖనిజ సంపద మీద పెత్తనం చేద్దామనుకునే పాకిస్తాన్ కు ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. పాకిస్తాన్ లో బలూచిస్తాన్ విస్తీర్ణం పరంగానే పెద్దది, జనాభా విషయంలో చిన్నది. వందల మంది బలూచిస్తాన్ ఉద్యమ కారులు, ముఖ్యంగా మహిళలు ,పాకిస్తాన్ భద్రతా సిబ్బంది నుండి వేధింపులు ఎదుర్కొ న్నామని చెప్పినప్పటికీ దాన్ని పాకిస్తాన్ అబద్ధం అనే చెప్పింది. ఇంకో పక్క పాకిస్తాన్ అటూ ఆఫ్ఘనిస్తాన్,ఇటు భారత్ ను కూడా పాకిస్తాన్-చైనా మధ్య సంబంధాలను దెబ్బ తీయడానికి ఈ మిలిటెంట్లకు సహకారం ఇస్తున్నారని ఆరోపిస్తునే ఉంది కూడా. ఎదేతేనేం ఇక ఒక పక్క ఆర్థికంగా దెబ్బ తిన్న దేశం, ఇంకో పక్క చుట్టూ బలూచిస్తాన్ హింసాత్మక తిరుగుబాటు,ఇంకో పక్క అంతర్జాతీయ సంబంధాల్లో కూడా అడ్డుగా ఉండే బలూచిస్తాన్ పాకిస్తాన్ ను ఇప్పుడు భయపెడుతుందన్న విషయం ఒప్పుకోవాల్సిందే. ఇకపోతే ఖైబర్ పక్తుంఖ్వలో కూడా పరిస్థితులు ఉద్రిక్తంగానే ఉన్నాయి. 2024 లో జరిగిన ఉగ్రవాద దాడుల్లో 90 శాతం బలూచిస్తాన్, ఖైబర్ పఖ్తుంఖ్వాలోనే జరిగాయని ఒక నివేదిక స్పష్టం చేసింది. ఒక పక్క ఈ తిరుగుబాటు దారుల బృందాలన్ని పొత్తులు కూడా పెట్టుకుంటూ ఉన్నాయి. పాక్ సైన్యాన్ని ఎదిరించడానికి ఎటువంటి హింసాత్మక ఘటనలకు కూడా వెనక్కి తగ్గని వాతావరణమే ఇప్పుడు పాకిస్తాన్ చుట్టూ ఉంది.

ఈ పరిస్థితుల్లో పాక్ కొత్త వ్యూహంతో ఈ రెండు ప్రావిన్సులను తన దారిలోకి తెచ్చుకునే మార్గం అయితే కనబడటం లేదు. ఈ రెండు ప్రావిన్సుల సంస్కృతిని, స్థానికులను దృష్టిలో పెట్టుకుని పాకిస్తాన్ ముందుకు సాగలేదు. పాక్ ముందున్న ప్రాధాన్యత అంతర్జాతీయ ప్రాజెక్టుల ద్వారా వాణిజ్య ప్రయోజనాలను నెరవేర్చుకుంటూ తద్వారా ఆర్థికంగా బలపడటం. ఆ ప్రాజెక్టులు ఏ అడ్డంకి లేకుండా ముందుకు సాగాలంటే బలూచిస్తాన్ కి చెందినా బి ఎల్ ఏ ,ఖైబర్ ప్రావిన్సుల ల సహకారం కావాల్సిందే. ఒక వేళ ఇప్పుడు ఖైబర్ కూడా ఇదే స్థాయిలో బి ఎల్ ఏ ను అనుసరిస్తే మాత్రం పాక్ తట్టుకునే దశలో లేదు. ఈ ట్రెయిన్ హైజాక్ తో బి ఎల్ ఏ ఆగుతుందా లేక పాక్ మెడలు వంచడానికి ఇంకేమైనా చేస్తుందో కూడా వేచి చూడాల్సిందే. ఇప్పటికి సరిహద్దుల్లో ఉన్న దేశాలతో శత్రుత్వం పెట్టుకున్న పాకిస్తాన్ ఇప్పటికైనా కొంత బలూచిస్తాన్, ఖైబర్ ప్రాంతాల స్థానికులతో సామ-రస్యంగా ఉండే ప్రయత్నం చేసే దిశలో కనుక తన కార్యాచరణను మార్చుకాకపోతే పాక్ మూడు ముక్కలు అవ్వడం ఖాయం!

# మారిషస్ పర్యటనతో భారత్ చైనాను అడ్డుకుంటుందా?

■ మారిషస్ ప్రధానుల్లో ఎక్కువ శాతం మంది భారతీయ సంతతే ■ చైనాకు చెక్ పెట్టడానికి ఒక మార్గం మారిషస్ అన్నది నిస్సందేహం ■ భారత్ కి కొరకరాని కొయ్యగా తయారైన చైనా అనే చెప్పాలి ■ అంతర్జాతీయ ప్రాజెక్టుల మాటున హిందూ మహా సముద్రంలో భారత్ భద్రతకు భంగం ■ సముద్ర మార్గాలలో శాంతి మరియు భద్రతను నిర్ధారించడం అత్యంత అవశ్యం


తేజస్వని
హైదరాబాద్




మోది మారిషస్ పర్యటన భారతరాజకీయాలకు చాలా కీలకమైన విషయం. దాదాపుగా ప్రపంచంలోని అన్ని దేశాలతో స్నేహంగా ఉండే భారత్ కి చైనా కొరకరాని కొయ్యగా తయారైంది. సరిహద్దు వివాదాలు ఒక వైపు, భారత్ కి దాయాది దేశమైన పాకిస్తాన్ తో స్నేహం కొనసాగిస్తూ ప్రపంచ సాక్షిగా భారత్ తో వైరాన్ని ఎప్పుడో ప్రకటించింది చైనా. దేశం మొదలుకుని ప్రపంచం వరకు ఏ సమస్యనైనా సామరస్యంగా, పకడ్బంది వ్యూహాలతో పరిష్కరించే మోది నాయకత్వంలో ఈ చైనాకు చెక్ పెట్టడానికి ఒక మార్గం మారిషస్. మారిషస్ లో దాదాపు డెబ్బై శాతం మంది భారతీయులే. భోజ్‌పూరి, హిందీ, తమిళం, తెలుగు మాట్లాడే ప్రజలు కూడా పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. రాజకీయంగా చూస్తే, మారిషస్ ప్రధానుల్లో ఎక్కువ శాతం మంది భారతీయ సంతతి ఉన్నారు. అందుకే బ్రిటిష్ నుండి స్వాతంత్ర్యం పొందిన నాటి నుండి మారిషస్ కు,భారత్ కు మధ్య సత్సంబంధాలే ఉన్నాయి.

చైనా వివిధ అంతర్జాతీయ ప్రాజెక్టుల పేరుతో హిందూ మహా సముద్రంలో భారత్ భద్రతకు భంగం కలిగే ప్రతీకార వ్యూహాలు పన్నుతూనే ఉంది. పాకిస్తాన్ లోని గాద్వార్ పోర్టు, శ్రీలంకాలోని హంబాన్ కోట ఓడరేవు లీజు, మయన్మార్ లోని క్యాకుప్యూ రేవు, ఆఫ్రికాలో మిలటరీ బేస్‌బీ ఇవన్ని భారత్ ను ఇరుకున పెట్టడానికి చైనా ఎన్నుకున్న మార్గాలే. ఇప్పుడు చైనాకు చెక్ పెట్టడానికి మారిషస్ దేశంతో బలమైన సంబంధాలు భారత్ కు ఎంతో అవసరం. హిందూ మహా సముద్రంలో చైనాకు చెక్ పెట్టడానికి మారిషస్ కీలకం. హిందూ మహాసముద్రంలో మారిషస్ యొక్క భౌగోళిక స్థానం దృష్ట్యా, రక్షణ సహకారం భారతదేశ సముద్ర భద్రతను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది సముద్ర మార్గాలలో శాంతి మరియు భద్రతను నిర్ధారించడంలో సహకరిస్తుంది.

ఇకపోతే ప్రస్తుతం ప్రధాని మోది మారిషస్ పర్యటన విషయానికి వస్తే ప్రధాన మంత్రి హోదాలో మోది మారిషస్ కు రెండో సారి వెళ్ళారు. 2015 లో కూడా మారిషస్ నేషనల్ డే సందర్భంగానే మోది అక్కడికి వెళ్ళారు. అంతకుముందు 1998 లో రామాయణ సదస్సులో ప్రసంగించడానికి వెళ్ళారు. మోదికి అతి పెద్ద బలమైన సోషల్ నెట్వర్కింగ్ వల్ల ఈ మారిషస్ తో తనకున్న అనుబంధాన్ని ఆయన సోషల్ మీడియా ద్వారా పంచుకోవడం కూడా ఒక రకంగా చైనాకు పరోక్ష హెచ్చరికే. అందులోని ప్రధాని మోదికి మారిషస్ లో దక్కిన ఘన స్వాగతం,అలాగే మారిషస్ దేశపు అత్యున్నత పురస్కారం అయిన "ది గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషన్' ను ఆ దేశపు ప్రధానమంత్రి నవీన్ రాం గులామ్ ప్రకటించడం, ఈ గౌరవాన్ని సాధించిన తొలి భారత ప్రధాని దీనితో అరుదైన ఘనత సాధించడంబీ ఇవన్ని బయటకు ఒక ప్రధాని పర్యటనలో విశేషాలుగా కనిపించొచ్చు కాని పరోక్షంగా మాత్రం శత్రుదేశమైన చైనాకు జాగ్రత్త అనే హెచ్చరిక ఇవ్వడమే. అలాగే ఆ దేశ ప్రధానికి,ఆయన భార్యకు 'ఓవర్ సీస్ సిటిజెన్ షిప్ ఆఫ్ ఇండియా' కార్డులను మోది ఇవ్వడం కూడా మారిషస్ దేశంతో తన మిత్రత్వాన్ని బలంగా చూపించడమే. అలాగే అక్కడున్న భారతీయులతో ఆయన మాట్లాడటం కూడా మోది మారిషస్ దేశ ప్రజలతో కూడా ఒక మంచి స్నేహాన్ని నెలకొల్పే దిశలో పని చేస్తున్నారనడానికి నిదర్శనమే. కేవలం చైనాకి చెక్ పెట్టడానికి మాత్రమే కాదు, అంతర్జాతీయ సంబంధాల విషయంలో కూడా మారిషస్ పాత్ర ముఖ్యమైనదే.

విదేశి ప్రత్యక్ష పెట్టుబడులు భారత్ కి రావడానికి మారిషస్ పాతికేళ్ళుగా గొప్ప సహకారిగా ఉంది. అలాగే ఆఫ్రికాలో భారత వ్యాపార సంబంధాలు విస్తరించడానికి కూడా మారిషస్ ఎంతగానో సహాయపడుతుంది. మారిషస్లో భారతీయ మూలాలున్న ప్రజల సంఖ్య ఎక్కువ. ఈ పర్యటన సాంస్కృతిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో సహకరిస్తుంది, ఇది ప్రజల మధ్య అనుబంధాన్ని పెంపొందిస్తుంది.

ఈ పర్యటనలో భాగంగా రెండు దేశాలు వ్యాపార, పెట్టుబడుల రంగంలో సహకారం కోసం పలు ఒప్పందాలను కుదిర్చుకున్నాయి. ఇవి చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించడంలో సహకరిస్తాయి. రక్షణ, ఆర్థిక నేరాల నివారణ, సామర్థ్య నిర్మాణం వంటి రంగాలలో సహకారం కోసం ఒప్పందాలు కుదిరాయి. ఇవి రెండు దేశాల మధ్య భద్రతా సహకారాన్ని మెరుగుపరచడంలో సహకరిస్తాయి.

కాంగ్రెస్ పాలన సమయంలో ఈ దేశాలు సాంస్కృతిక, వాణిజ్య, మరియు సాంఘిక సంబంధాల్లో సరళ, సౌహార్దపూర్వక చర్చల ఆధారంగా ఉన్నప్పటికీ, 2014 తర్వాత మోడీ శాసనంలో వ్యూహాత్మక, ఆర్థిక, రక్షణ మరియు సాంస్కృతిక రంగాల్లో సంభంధాలు మరింత బలోపేతమయ్యాయి. మొదటగా, మోడీ పాలనలో భారతదేశం తన విదేశీ విధానాలను బలపరిచే దిశగా దృష్టి పెట్టింది. ఈ దశలో, భారతీయ వలస కూటమితో ఉన్న అనుబంధాన్ని బలపరచడమే కాకుండా, మారిషస్ వంటి దేశాలతో ఉన్న సాంస్కృతిక, భౌగోళిక సంబంధాలను వ్యూహాత్మక దృష్టితో చూస్తూ, కొత్త మేళవింపులు మరియు ఒప్పందాలను కుదిర్చుకోవడంపై ఎక్కువ శ్రద్ధ పెట్టింది భారత్. భారతదేశం తన సాంస్కృతిక వారసత్వాన్ని, భక్తి, పండుగలు, సాంఘిక కార్యక్రమాల ద్వారా మారిషస్ లోని ప్రజలతో పంచుకోవడం ద్వారా, రెండు దేశాల మధ్య ఉన్న ప్రత్యేక అనుబంధం మోది పాలనలో మరింత బలోపేతం అయ్యింది. మాజీ కాంగ్రెస్ పాలన సమయంలో, ప్రధానంగా అంతర్యుద్ధ సంబంధాలు, సాంస్కృతిక మార్పిడి పైన ఆధారపడినా, మోడీ శాసనంలో అధికస్థాయి సమావేశాలు, వైభవమైన దౌత్య పర్యటనలు, మరియు ప్రతిపాదిత వ్యూహాత్మక ఒప్పందాల ద్వారా, రెండు దేశాల మధ్య అనేక రంగాల్లో సహకారం పెరిగింది. ఉదాహరణకు, వ్యాపార, పెట్టుబడి, సాంకేతిక సహకారం మరియు రక్షణ రంగాలలో కొత్త ఒప్పందాలు కుదిరాయి, ఇవి రెండు దేశాలకు పరస్పర ప్రయోజనాన్ని అందించాయి.

మొత్తానికి, మోడీ పాలనలో మారిషస్తో భారతదేశం రాబోయే కాలానికి ఒక దృఢమైన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని, ఆర్థిక, రక్షణ మరియు సాంస్కృతిక రంగాల్లో విస్తృత సహకారాన్ని నిర్మించడం ద్వారా, రెండు దేశాల మధ్య ఉన్న అనుబంధాలు ఎన్నో రెట్లు బలపడ్డాయన్నది కాదనలేని వాస్తవం. ఇక ఇప్పటి ఈ మారిషస్ పర్యటన భారతదేశం మరియు మారిషస్ మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో, ఆర్థిక, రక్షణ, సాంస్కృతిక రంగాలలో సహకారాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తూ, చైనాకు బదులిచ్చే అతి పెద్ద అస్త్రం అవుతుందనడంలో ఏ సందేహం లేదు!

# ఆదిలాబాద్ అంటే కాంగ్రెస్ కు అంత చిన్నచూపెందుకు?


-ఫిరోజ్ ఖాన్
9640466464


■ ఎపదవులలో జిల్లా నేతల్ని కనీసం పట్టించుకోని అధిష్టానం ■ ఓట్లు, సీట్లు రాలేదనే ప్రజలపై కక్ష సాధిస్తోందా? ■ కనీసం మంత్రి వర్గంలో చోటు లభించని జిల్లా ఇదొకటి ■ కాంగ్రెస్ రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులలోనూ కనిపించని ప్రాధాన్యం ■ మళ్లీ తమ ప్రాంతాన్ని మహారాష్ట్రలో కలపాలని డిమాండ్ వినిపించే ఆస్కారం

తెలంగాణలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాపై కాంగ్రెస్ పార్టీ వివక్ష చూపుతూనే ఉన్నది. ముఖ్యంగా పదవుల విషయంలో ఉమ్మడి జిల్లా నాయకులను చిన్నచూపు చూస్తున్నట్లు కనిపిస్తున్నది. ప్రభుత్వపరంగా మంత్రి, కార్పొరేషన్ పదవులు, ఎమ్మెల్సీ స్థానాల విషయంలో జిల్లా నాయకులను అసలు పట్టించుకోనట్లు భావించాల్సి వస్తున్నది. పార్టీ పదవుల పరంగానూ పరిస్థితి అలాగే ఉన్నది. నిధుల విడుదలలోనూ వివక్ష ఉందని జిల్లా రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో, ముఖ్యంగా ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో అనుకున్న స్థాయిలో కాంగ్రెస్ పార్టీని ఆదరించకపోవడంతోనే ఇప్పుడు ప్రజలపై కక్ష సాధింపు ధోరణిలా వ్యవహరిస్తున్నదనే చర్చ జరుగుతున్నది.

**ఒక్క మంత్రి పదవీ లేదు..** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పది అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా.. కాంగ్రెస్ పార్టీ నాలుగు స్థానాల్లో విజయం సాధించింది. ప్రభుత్వం ఏర్పడి సుమారు 16 నెలలు గడుస్తున్నా ఇప్పటికీ ఉమ్మడి జిల్లా నుంచి ఒక్కరికీ మంత్రి పదవి ఇవ్వలేదు. ఖానాపూర్ నుంచి వెడ్మ బొజ్జు మొదటి సారి ఎమ్మెల్యే. బెల్లంపల్లి నుంచి గెలిచిన వినోద్ కు ఉమ్మడి రాష్ట్రంలో, వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మంత్రిగా పని చేసిన అనుభవముంది. మంచిర్యాల నుంచి విజయం సాధించిన ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు, చెన్నూర్ నుంచి గెలుపొందిన ఎమ్మెల్యే గడ్డం వివేక్ లు తొలిసారి ఎమ్మెల్యేలే అయినా.. గతంలో ఎమ్మెల్సీ, ఎంపీగా బాధ్యతలు నిర్వహించిన వారే. సీఎం రేవంత్ రెడ్డి మొదటగా తన మంత్రివర్గంలో పది మందికి అవకాశమిచ్చారు. అయితే ఇందులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ఒక్కరిని కూడా ఎంపిక చేయలేదు. అదే సమయంలో ఉమ్మడి ఖమ్మం నుంచి మల్లు ముగ్గురు మంత్రులుగా ఉండడం గమనార్హం.

**ఇతర పదవుల్లోనూ అంతే..** అధికారంలోకి వచ్చిన తర్వాత పదుల సంఖ్యలో కాంగ్రెస్ రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులను భర్తీ చేసింది. అయితే ఇందులో ఉమ్మడి జిల్లా నుంచి దండేపల్లి మండలానికి చెందిన



కోట్నాక తిరుపతి ఒక్కరికే గిరిజన సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ పదవి వరించింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పార్టీని బతికించడానికి దశాబ్దాలుగా పని చేస్తున్న నాయకులెవరికీ రాష్ట్ర నాయకత్వం ప్రాధాన్యత ఇవ్వలేదు. ఇటీవల జరిగిన గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఉమ్మడి జిల్లా నుంచి ఎవరికీ కాంగ్రెస్ టికెట్ దక్కలేదు. అంతేకాకుండా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఉమ్మడి జిల్లా నాయకులను కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం పరిగణనలోకి తీసుకోలేదు. పార్టీ కోసం టికెట్ ను త్యాగం చేసి, దశాబ్దాలుగా పార్టీకి విశేష సేవలందిస్తున్న గిరిజన నాయకుడు డాక్టర్ నరేశ్ జాదవ్ కు ఎమ్మెల్సీ పదవి ఇస్తారనే ప్రచారం జరిగినా.. మొండిచేయే లభించింది.

**ఇలా అయితే 'రికవరీ' కష్టమే** సరైన ప్రణాళికలు లేకపోవడం, పార్టీ కోసం కష్టపడిన నేతలను పట్టించుకోకపోవడంతో ఇప్పటికే అసెంబ్లీ, పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యాన్ని చెల్లించుకున్నది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పది స్థానాల్లో.. నాలుగింటిని మాత్రమే కాంగ్రెస్ కైవసం చేసుకోగలిగింది. మరోవైపు ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాలు ఉంటే.. ఖానాపూర్ లో మినహా మరెక్కడా పార్టీ విజయం సాధించలేదు. ఇక్కడ నాలుగింటిలో బీజేపీ, రెండింటిలో బీఆర్ఎస్ నెగ్గాయి. ఉమ్మడి ఆదిలాబాద్ పశ్చిమ ప్రాంతమంతా బీజేపీ, బీఆర్ఎస్ హవానే కొనసాగింది. ఎంపీ ఎన్నికల్లోనూ ఆదిలాబాద్ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకున్నది. ఇటీవల జరిగిన గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలుసైతం కాషాయ ఖాతాలోకే వెళ్లాయి. అనుకున్న మేర ఫలితాలు రాకపోవడంతోనే కాంగ్రెస్ ఇలా వ్యవహరిస్తున్నదని రాజకీయ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. నిధుల విషయంలోనూ కాంగ్రెస్ ఉమ్మడి ఆదిలాబాద్ పై వివక్ష చూపుతున్నదని గతంలో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు ఆరోపించారు. తమ ప్రాంతాన్ని మహారాష్ట్రలో కలపాలని డిమాండ్ చేయడం అప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా కాంగ్రెస్ తేరుకొని నష్టనివారణ చర్యలు చేపట్టకపోతే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మరో రెండు దశాబ్దాలు రికవరీ కావడం కష్టమేనని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు కనీసం ఒక మంత్రి పదవితోపాటు నాలుగైదు కార్పొరేషన్ చైర్మన్ పదవులు, పార్టీ పరంగానూ ప్రాధాన్యత ఉన్న పదవులు ఇవ్వాలనే డిమాండ్ జిల్లా ప్రజల నుంచి వస్తున్నది. అంతేకాకుండా అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతున్నారు.

# రాజకీయ సమానత్వంతోనే మహిళల విముక్తి

విశ్వ మానవాళి పుట్టుకలో ఆనాటి ప్రాచీన అనాగరిక సమాజం నుండి నేటి నాగరిక ఆధునిక సమాజం వరకు మహిళల పాత్ర చాలా ఉన్నతమైనదని జగమెరిగిన సత్యం. ఎందుకంటే స్త్రీలు లేకుండా పురుష సమాజాన్ని చూడలేము ఒక విధంగా ప్రకృతి సత్యం చెప్పాలంటే స్త్రీలు లేకుండా మానవ సమాజ మనుగడని ఊహించలేము. ఇక నేటి ఆధునిక సమాజంలో మహిళా సాధికారత గురించి మాట్లాడుకోవాల్సి వస్తే ప్రాచీన కాలం నుండి నేటి ఆధునిక సమాజంలో కూడా లింగ అసమానత్వం అన్ని దేశాల్లో ఉంటున్నట్లుగా క్షుణ్ణంగా పరిశీలిస్తే నిరూపణ కాబడుతుంది. నేటి ఆధునిక సమాజంలో ప్రపంచ వ్యాప్తంగా స్వాతంత్ర పాలనతో కూడిన దాదాపు 195 దేశాలు ఉండగా అన్ని దేశాల్లో విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ ఇలా అనేక రంగాల్లో స్త్రీలకి పురుషులతో పాటు సమాన ప్రాతినిధ్యం లేకపోవడం నేటి ఆధునిక సమాజంలో కూడా స్త్రీల పట్ల చిన్నచూపు ఉంటూ అసమానతలు రూపాన్ని మార్చుకొని గుణాన్ని కోల్పోకుండా ఉన్నట్లు నిరూపణ కాబడుతుంది. ఇక భారత దేశ స్త్రీల పరిస్థితి గురించి మాట్లాడుకోవాల్సి వస్తే భారత రాజ్యాంగం ముందు దేశంలో స్త్రీల పరిస్థితి అగౌరవంగా ఉన్నట్లుగా చరిత్రని క్షుణ్ణంగా పరిశీలిస్తే నిరూపితం అవుతుంది. భారత రాజ్యాంగానికి ముందు ఉన్న మనువు రాసిన మనుస్మృతి గ్రంథం ప్రకారమే దేశ పాలన జరిగేది కాబట్టి మనుధర్మ శాస్త్రం స్త్రీలని వంట గదికి, పురుషుల పడక గదికి మాత్రమే పరిమితం చేయడం గమనర్హం. మనుధర్మ శాస్త్రం స్త్రీలకి పురుషులతో పాటు సమానంగా స్వేచ్ఛ సమానత్వ సోదరభావ ప్రజాస్వామ్య గణతంత్ర హక్కులు ఇవ్వలేదు తద్వారా స్త్రీలు అనేక సామాజిక అసమానతలకి లోను అవుతూ పురుషుల చేతిలో కీలు బొమ్మగా ఉండేవారు. డా. అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం 1950 జనవరి 26 న అమలు తదనంతరమే పురుషులతో పాటు సమానంగా మహిళలకి స్వేచ్ఛ సమానత్వ సోదరభావ ప్రజాస్వామ్య గణతంత్రం హక్కులు రావడం మూలంగా నేడు స్త్రీలు సమాజంలో గౌరవంతో కూడిన జీవితం గడుపుతున్నారు. నేడు భారతీయ మహిళలు పురుషులతో పాటు సమానంగా స్వేచ్ఛగా జీవిస్తూ విద్యనభ్యసిస్తూ ఉద్యోగాలు చేస్తూ పురుషులతో పాటు ఎంతో కొంత ఆధునిక సామాజిక గౌరవ జీవితం పొందుతున్నారంటే అందుకు ప్రధాన కారణం డా. అంబేద్కర్ భారత రాజ్యాంగంలో మహిళల కోసం కేటాయించిన ప్రత్యేక హక్కుల మూలంగా మాత్రమే నేడు భారతీయ మహిళలు తమ ఇష్టానుసారం జీవించగలుగుతున్నారు. ఉద్యోగం చేసే మహిళలు అయినప్పటికీ వారు ప్రెగ్నెన్సీ సమయంలో దాదాపు 26 వారాల పాటు వేతనాన్ని పొందుతూ మేటర్నటీ సెలవులు తీసుకొని గృహంలో విరామం తీసుకోవచ్చు. అంతేకాకుండా మహిళలు పనిచేసే సంఘటిత అసంఘటిత సంస్థల్లో మహిళల కోసం ప్రత్యేక వేసులుబాటుతో కూడిన హక్కులు ఉండటం గమనర్హం.

మహిళల నుండి ఎలాంటి సామాజిక పోరాటలు లేకున్న, అడగకుండానే పురుషులతో పాటు సమానంగా సర్వహక్కులు ఇచ్చి సామాజిక గౌరవం ఇచ్చిన అంబేద్కర్ కి భారతీయ మహిళ సమాజం రుణపడి ఉండాలి. నేడు ఆధునిక సమాజంలో స్త్రీలకి కొన్ని ఉచిత పథకాలు ఇచ్చి స్త్రీలకి ఉచిత



పెన్షన్లు ఇచ్చి ఇతరత్రా స్వల్ప కార్యక్రమాలు చేపట్టి ఏదో అంబేద్కర్ కంటే ఎక్కువ హక్కులు కల్పించినట్టుగా రాజకీయ నాయకులు ప్రచారం చేసుకుంటున్నారు కానీ నిజంగా స్త్రీల అభివృద్ధిని లింగ సమానత్వాన్ని కోరుకునే విధంగా ప్రభుత్వాలు అద్భుతమైన పథకాలు ప్రవేశపెట్టాల్సిన అత్యవసరత ఉన్నది. నేటి ప్రభుత్వాలు మహిళలని బస్సులలో ఉచిత ప్రయాణం చేయించి మహిళ డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం, మిహిళ డ్వాక్రా సంఘాలతో పెట్రోల్ బంకులు నడిపించడం కాకుండా గౌరవప్రదంగా ఇంటి దగ్గరే కూర్చొని ఉపాధి పొందే విధంగా ఆధునిక పథకాలు ప్రవేశపెట్టాల్సిన బాధ్యత నేడు ప్రభుత్వాలని నడిపే అన్ని పార్టీలపై ఉన్నదని గుర్తు యేరగాలి.

ఎందుకంటే అభివృద్ధి చెందిన దేశాలైన అమెరికా చైనా జపాన్ మొదలగు దేశాల్లో తమ దేశ మహిళలని ఇంటి దగ్గరే కూర్చోబెట్టి వారి చేత ఆధునిక ఎలక్ట్రానిక్ పరికరాలు తయారు చేయిస్తూ రోజుకి దాదాపు 2000 నుండి 3000 రూపాయలు ప్రతి మహిళకి ఆదాయం వచ్చేలా పథకాలు ప్రవేశపెడుతున్నారు. కాబట్టి వివిధ దేశాలకి వెళ్లి ఆయ దేశాల పథకాలను గమనిస్తున్న భారతీయ రాజకీయ నాయకులు ప్రపంచ దేశాల్లో స్త్రీల అభివృద్ధి కోసం మహిళా సాధికారత కోసం ప్రవేశపెడుతున్న ఆధునిక పథకాలని, ఆధునిక జీవన విధానాన్ని భారతీయ మహిళలకు కూడా నేర్పించి గౌరవ జీవితాన్ని ఇవ్వాలి అంతేకాకుండా మహిళలకి నిజమైన గౌరవం సమానత్వం దక్కలంటే పురుషుల జీవితాల్లో సగ భాగంగా భావించే, భర్తల శరీరాల్లో సగభాగంగా భావించే భారతీయ సంప్రదాయంలో స్త్రీలకు కూడా అంతే సమానంగా అన్ని రంగాల్లో సమాన వాటా ఇవ్వడమే మహిళలకు ఇచ్చే నిజమైన గౌరవమని ప్రభుత్వాలు అందుకు తగువిధంగా చట్టాలు తీసుకురావాల్సిన అత్యవసరత ఉన్నది.

ఒకపక్క స్త్రీలు పురుషుల కంటే ఎక్కువ తమను తాను నిరూపణ చేసుకోవడం కోసం ఉన్నత విద్యని అభ్యసించి దేశ రక్షణ రంగంలో, పోలీస్ రంగంలో ఉద్యోగాలు చేస్తూ అంతరిక్షంలోకి కూడా ప్రయాణిస్తున్న నేటి ఆధునిక సమాజంలో క ఉపాధి లభించక ో అణగారిన వర్గాల మహిళలు ఇంట్లో కూర్చొని బీడీలు తయారు చేస్తూ రోజుకి 200 రూపాయలు కూడా సంపాదించుకోలేని ఘోరమైన జీవితాన్ని గడుపుతున్నారంటే, 75 సంవత్సరాల స్వాతంత్ర, గణతంత్ర భారతంలో మహిళాల అభివృద్ధి కోసం, మహిళా సాధికారత కోసం విప్లవాత్మకమైన పథకాలు ప్రవేశపెట్టల్సిన బాధ్యత నేటి ప్రభుత్వాలపై ఉన్నది.

ఆనాడు డా.అంబేద్కర్ మహిళలకు హిందూకోడ్ బిల్ ద్వారా సామాజిక రాజకీయ ఆర్థిక సమానత్వ వాటా కోసం పాటుపడితే నాటి కాంగ్రెస్ పార్టీలోని అగ్ర నాయకులు అంబేద్కర్ చెప్పిన మహిళా సమానత్వానికి ఒప్పుకోకపోవడం మూలంగా నాడు అంబేద్కర్ తన న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశాడు. కానీ నేడు కేంద్ర ఎన్డీఏ ప్రభుత్వం మహిళలకి 33% రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తామని చట్టం చేసిన ఆ చట్టాన్ని కూడా 2026 డీలిమిటేషన్ ప్రక్రియ తదనంతరం అమలు చేస్తామన్నారు కానీ 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశంలో ఓట్లు కూడా స్త్రీలవే ఎక్కువ ఉండడం గమనర్హం అ నేటి ఆధునిక కాలంలో కూడా అన్ని రంగాల్లో కులం యొక్క ప్రభావం చాలా ఎక్కువ మరీ ముఖ్యంగా రాజకీయాల్లో కులం ద్వారానే ఆయా పార్టీల గెలుపోటములను ఆధారపడి ఉంటాయి. కాబట్టి ఒకపక్క పురుషాధిక్యత ఉంటున్న భారతీయ సమాజంలో అందులో ప్రధానంగా అగ్రవర్ణ నాయకుల ఆధిపత్యం మరి ఎక్కువ కాబట్టి ఇప్పటివరకు రాజకీయ ఫలాలు అనుభవించిన అగ్రకుల పురుషల స్థానంలో అగ్రకుల మహిళలు ఆ 33% రాజకీయ రిజర్వేషన్లతో తమ హక్కులు అనుభవిస్తారని అలా కాకుండా అణగారిన వర్గాల మహిళలకి కూడా రాజకీయ రిజర్వేషన్లు ఉండటం మూలంగా కుల మతాలకతీతంగా మహిళా సమానత్వాన్ని చూడగలము అంతేకానీ ఆ 33% రాజకీయ రిజర్వేషన్లను అగ్రకుల మహిళలే అనుభవించినట్లయితే స్త్రీల మధ్య అసమానతలు పోకపోగా పెరుగుతాయి. శాసన నిర్మాణ ప్రక్రియలో, నిర్ణయాధికార స్థానంలో పురుషులతో పాటు సమానంగా స్త్రీలకి సమాన వాటా ఉన్నప్పుడే స్త్రీలకి నిజమైన గౌరవం దక్కుతుంది అంతేకాకుండా సమాజంలో గొప్ప సంఘ పరివర్తన కూడా సాధ్యమవుతుంది అనే చారిత్రక సత్యాన్ని నేడు భారత ప్రభుత్వాలు గ్రహించి పరివర్తన చెందాలి. అంతేకానీ స్థానిక సంస్థల్లో మహిళలని నామమాత్రంగా ప్రజా ప్రతినిధులను చేసి వారి పదవుల వాస్తవ అధికారాన్ని వారి భర్తలు అనుభవించినట్లయితే అది స్త్రీలకి ఇచ్చే అగౌరవమే కాక సమాజంలో లింగ అసమానతలు పెరిగే ఆస్కారం ఉన్నది.

అన్ని వర్గాల మహిళలని గ్రామస్థాయి నుంచి పార్లమెంట్ వరకు పురుషులతో పాటు సమానంగా మహిళా నాయకులని ప్రోత్సహించాల్సిన నైతిక ధర్మం, మానవత్వం చాటుకోవలసిన అవసరత అన్ని రాజకీయ పార్టీలపై ఉన్నదని గుర్తు ఎరగాలి. కాబట్టి అంతిమంగా పురుషలతో పాటు సమానంగా మహిళలకి కూడా రాజకీయ రిజర్వేషన్లు పొందినట్లయితే మాతృ మరియు పితృస్వామ్య సమ భావాలతో స్వేచ్ఛ సమానత్వ సోదరభావ ప్రజాస్వామ్య గణతంత్ర విలువలతో సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక రంగాల్లో భారతదేశంలో విప్లవాత్మక మార్పులు సంభవించి ప్రపంచ దేశాలకు భారతదేశం పెద్దన్నగా మరియు ఆదర్శవంతమైన దేశంగా ఉంటదని చెప్పడంలో ఏలాంటి సందేహం లేదు.


-పుల్లెంల గణేష్
9553041549

# బిజినెస్

## మహిళల కోసం నికాన్ ఇండియా 'త్రూ హర్ లెన్స్' సీజన్ 4 పోటీ

న్యూఢిల్లీ, : ఫోటోగ్రఫీలో మహిళల అపారమైన సహకారాన్ని గుర్తించి జరుపుకోవడానికి అంకితమైన పోటీ 'త్రూ హర్ లెన్స్', సీజన్ 4ను ప్రారంభించినట్లు నికాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రకటించింది. ఈ పోటీ మార్చి 31, 2025 వరకు సమర్పణల కోసం తెరిచి ఉంటుంది, మహిళా నిపుణులు మరియు ఔత్సాహికులు ఇద్దరూ పాల్గొని వారి ప్రత్యేక దృక్పథాలను మరియు సృజనాత్మక కథ చెప్పడాన్ని ప్రదర్శించమని ఆహ్వానిస్తున్నారు. నికాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జన్ కుమార్ మాట్లాడుతూ, ""నికాన్‌లో, మహిళా నిపుణులు ఇమేజింగ్ ప్రపంచానికి ఒక ప్రత్యేకమైన బలాన్ని మరియు వ్యక్తిత్వాన్ని తీసుకువస్తారని మేము విశ్వసిస్తున్నాము. 'త్రూ హర్ లెన్స్' సీజన్ 4 ద్వారా, పరిశ్రమకు విశేషమైన కృషి చేసిన విభిన్న నేపథ్యాల నుండి వచ్చిన మహిళల స్వరాలు మరియు కథలను విస్తరించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ పోటీ సృజనాత్మక వ్యక్తీకరణ మరియు కథ చెప్పడానికి ఒక వేదికగా పనిచేస్తుంది, దాని అత్యంత లోతైన క్షణాలలో అందాన్ని సంగ్రహిస్తుంది. వారి విజయాలను జరుపుకోవడం, ఆశావహులైన ప్రతిభను ప్రేరేపించడం మరియు మహిళలు మన ప్రపంచంలోని దృశ్య కథనాలను సమాన స్థాయిలో రూపొందిస్తున్నారనే వాస్తవాన్ని బలోపేతం చేయడం మా లక్ష్యం. కెమెరా వెనుక ఉన్న మహిళల శక్తిని గౌరవిస్తూ- ఎందుకంటే ప్రపంచం వారి లెన్స్ ద్వారా మరింత స్ఫూర్తిదాయకంగా కనిపిస్తుంది." అని అన్నారు.

THROUGH HER LENS
WOMEN VIDEOGRAPHY/ PHOTOGRAPHY CONTEST

### ఒంగోలులో కరూర్ వైశ్య బ్యాంక్ నూతన శాఖ ప్రారంభం



ఒంగోలు: కరూర్ వైశ్య బ్యాంక్ (కేవీబీ) ఒంగోలులో తమ నూతన శాఖను ప్రారంభించింది. 35 వార్డు మంగమూరు డొంక వద్ద (గ్రౌండ్ ఫ్లోర్‌లో ఈ శాఖను ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ సభలో పాల్గొన్న ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ కోడూరు వెంకటేశ్వరరావు ఈ కొత్త శాఖను ప్రారంభించారు. ఈ శాఖ పొదుపు, కరెంట్ ఖాతాలు సహా డిపాజిట్లు, రుణాలు వంటి సమగ్రమైన బ్యాంకింగ్ సేవలను అందిస్తుందని ఈ సందర్భంగా కేవీబీ ప్రాంతీయ ప్రతినిధి చెప్పారు. కొత్త శాఖ అన్ని ప్రాథమిక బ్యాంకింగ్ లావాదేవీలను కస్టమర్ల నిర్దిష్ట అవసరాలను కూడా తీరుస్తుందన్నారు. రిటైల్, సంస్థాగత, వినియోగదారుల రుణాలను కవర్ చేసే బ్యాంకింగ్ ఉత్పత్తులు, ఆర్థిక సేవల యొక్క మొత్తం సేవలను అందిస్తుందన్నారు. ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ సౌకర్యాలను కేవీబీ అందిస్తుందని, బ్యాంక్ యొక్క మొబైల్ బ్యాంకింగ్ యాప్ కేవీబీ డిలైట్ 150 కి పైగా ఫీచర్ల ద్వారా ఆర్థిక, ఆర్థికేతర సేవల సౌలభ్యాన్ని అందిస్తుందని తెలిపారు.

## స్వల్ప నష్టాల్లో సూచీలు.. ఐటీ షేర్లలో అమ్మకాలు

### సెన్సెక్స్ 72, నిఫ్టీ 27 పాయింట్లు చొప్పున నష్టం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు స్వల్ప నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, ఐటీ స్టాక్స్ అమ్మకాలు సూచీలను పడేశాయి. అమెరికాలో వృద్ధి నెమ్మదించడం, ఆర్థిక మాంద్యానికి దారి తీస్తుందనే భయాల నేపథ్యంలో దేశీయ ఐటీ స్టాక్స్ నేడు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. ఇన్ఫోసిస్, టీసీఎస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అదే సమయంలో హెచ్‌డీఎఫ్‌సీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, రిలయన్స్ షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్ యాజమాన్యం నుంచి మదుపర్లలో నమ్మకాన్ని పాదుగొల్పే ప్రకటనలు రావడంతో నిన్న భారీగా పతనమైన బ్యాంక్ షేర్లు.. ఇవాళ 5 శాతం మేర రాణించాయి. సెన్సెక్స్ ఉదయం 74,270.81 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,102.32) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకున్న సూచీ.. తర్వాత స్వల్పంగా కోలుకుంది. ఇంట్రాడేలో 73,598.16 – 74,392.15 మధ్య చలించింది. చివరికి 72.56 పాయింట్ల నష్టంతో 74,029.76 వద్ద ముగిసింది. నిఫ్టీ 27.40 పాయింట్లు కోల్పోయి 22,470.50 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.21గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్, టాటా మోటార్స్, కోటక్ మహీంద్రా బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు రాణించాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 70.23 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2,922 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.




## మయన్మార్ నుండి 283 మంది భారతీయుల రక్షణ



న్యూఢిల్లీ : లాభదాయకమైన ఉద్యోగ ఆఫర్ల పేరుతో మయన్మార్లో చిక్కుకుని సైబర్ నేరాలకు పాల్పడిన మొత్తం283 మంది భారతీయ పౌరులను రక్షించి భారతదేశానికి తీసుకు వచ్చారు. ఈ భారతీయులను మయన్మార్‌లోని ఆన్లైన్ మోసపూరిత కేంద్రాల నుండి విడుదల చేసి సోమవారం థాయిలాండ్ ద్వారా భారత దేశానికి తిరిగి పంపించారు. మయన్మార్ మరియు థాయిలాండ్‌లోని భారత రాయబార కార్యాలయాల అధికారులు, స్థానిక భద్రతా దళాల సహాయంతో, ఈ తరలింపును సులభతరం చేశారు. థాయిలాండ్‌లోని మే సోట్ నుండి భారత వైమానిక దళం విమానంలో భారతదేశానికి తిరిగి పంపబడిన రక్షించబడిన వ్యక్తులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, పంజాబ్, ఉత్తర ప్రదేశ్ మరియు పశ్చిమ బెంగాల్‌తో సహా వివిధ రాష్ట్రాలకు చెందినవారు. "నకిలీ ఉద్యోగ ఆఫర్లతో మయన్మార్‌తో సహా వివిధ ఆగ్నేయాసియా దేశాలకు ఆకర్షితులైన భారతీయ పౌరులను విడుదల చేసి స్వదేశానికి రప్పించడానికి భారత ప్రభుత్వం నిరంతర ప్రయత్నాలు చేస్తోంది. ఈ వ్యక్తులు తరువాత మయన్మార్-థాయిలాండ్ సరిహద్దులోని ప్రాంతాలలో పనిచేస్తున్న స్కామ్ సెంటర్లలో సైబర్ నేరాలకు పాల్పడేలా మరియు ఇతర మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడేలా చేయబడ్డారు" అని విదేశాంగ మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

### 17వ ఏట ఎన్ఎస్ఈ క్లియరింగ్ లిమిటెడ్ క్రిసిల్ ఏఏఏ/స్టేబుల్"

CRISIL
An S&P Global Company

ఎన్ఎస్ క్లియరింగ్ లిమిటెడ్, క్రిసిల్ నుండి "క్రిసిల్ ఏఏఏ /స్టేబుల్" క్రెడిట్ రేటింగ్‌ను తిరిగి ధృవీకరించింది. "క్రిసిల్ ఏఏఏ/స్టేబుల్" రేటింగ్ రుణ బాధ్యతలను నెరవేర్చడంలో అత్యున్నత స్థాయి బలాన్ని సూచిస్తుంది. ఎన్ఎస్ క్లియరింగ్ అనేది ఎన్ఎస్ పూర్తిగా యాజమాన్యంలోని అనుబంధ సంస్థ. క్రిసిల్ ప్రకారం, రేటింగ్ ఎన్ఎస్ఈ క్లియరింగ్ యొక్క "దాని మాతృ సంస్థ అయిన నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కి వ్యూహాత్మక ప్రాముఖ్యతను మరియు బలమైన మద్దతును" ప్రతిబింబిస్తుంది. రేటింగ్ ఎన్ఎస్ క్లియరింగ్ యొక్క "సౌకర్యవంతమైన మూలధన స్థానం మరియు సమగ్ర రిస్క్ మేనేజ్ మెంట్ సిస్టమ్స్‌లో కూడా ఒక అంశం. "వ్యవస్థలు క్రమం తప్పకుండా ముందస్తు మార్కెట్ వైఫల్యాలకు అప్ గ్రేడ్ చేయబడతాయి" అని క్రిసిల్ పేర్కొంది. ఎన్ ఎస్ క్లియరింగ్ అంచనాలను "స్థిరంగా" ఉందని క్రిసిల్ పునరుద్ఘాటించింది మరియు "ఎన్ఎస్‌తో దాని అనుబంధం కారణంగా ఎన్ఎస్ క్లియరింగ్ దాని బలమైన మార్కెట్ స్థానాన్ని కొనసాగిస్తుంది మరియు మధ్యస్థ కాలంలో క్లియరింగ్ వాల్యూమ్‌లకు అనుగుణంగా దాని సమగ్ర రిస్క్ మేనేజ్ మెంట్ సిస్టమ్ లను మరియు తగినంత కోర్ ఎస్‌జిఎఫ్‌ను కొనసాగిస్తుంది" అని పేర్కొంది.

## 'వీవింగ్ ది ఫ్యూచర్- హ్యాండ్లూమ్



హైదరాబాద్ : గోకూప్ లైవ్లీహుడ్స్ ఫౌండేషన్, యాక్సెస్ డెవలప్‌మెంట్ సర్వీసెస్‌తో కలిసి 2025 మార్చి 11న బంజారా హిల్స్‌లోని తాజ్ డెక్కన్లో 'వీవింగ్ ది ఫ్యూచర్- హ్యాండ్లూమ్ కొలోక్వియం' పేరిట ఒక సమావేశం నిర్వహించింది. తెలంగాణ ప్రభుత్వ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్ (ఐటిఇ &సి) మరియు పరిశ్రమలు & వాణిజ్య విభాగాల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ఈ సమావేశంలో కీలకోపన్యాసం చేసి, చేనేత రంగానికి స్థిరమైన భవిష్యత్తును నిర్మించడంలో సాంకేతికత పాత్రపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సమావేశంలో బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్‌బీ డిజిఎం నాబార్డ్ డాక్టర్ ఎంవిఎస్ ఎస్ శ్రీనివాస్‌బీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన సలహాదారు (ఎంఎస్ ఎంఇ & సెర్ప్) డాక్టర్ ఎం శంకర ప్రసాద్‌బీ హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం, ఎగ్జిమ్ బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ & రీజినల్ హెడ్ – ఇండియా ఎగ్జిమ్ బ్యాంక్ శ్రీమతి పూర్ణిమ బుసిబీ లీడ్ ఏంజెల్ ఇన్వెస్టర్, రచయిత్రి, మెంటర్ నాగరాజ ప్రకాశం తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమ నిపుణులు, డిజైనర్లు మరియు చేతివృత్తుల ప్రతినిధుల నుండి విశిష్ట వక్తలు కళాకారుల జీవనోపాధిని మెరుగుపరచడానికి, అమ్మకాలను పెంచడానికి సాంకేతికత మరియు ఇ-కామర్స్ను ఉపయోగించడం యొక్క ప్రాముఖ్యత, ఆధునిక వినియోగదారులకు చేనేత ఉత్పత్తులను మరింత ఆకర్షణీయంగా మార్చడం, కీలకమైన వాటాదారుల మధ్య సహకారాన్ని పెంపొందించడం గురించి మాట్లాడారు. గోకూప్ వ్యవస్థాపకులు శివ దేవిరెడ్డి మాట్లాడుతూ, "భారతదేశ కళాకారులు మరియు నేత కార్మికులకు స్థిరమైన జీవనోపాధిని సృష్టించడంను మేము ఎల్లప్పుడూ గోకూప్ వద్ద విశ్వసిస్తుంటాము. ఈ రంగం యొక్క ముఖ్య వాటాదారులను ఒకే తాటిపైకి తీసుకురావడం, సవాళ్లను గుర్తించడం, ముందుకు సాగే మార్గాలను చర్చించడం మరియు భారతదేశ చేనేత వారసత్వాన్ని సంరక్షించడానికి మరియు ప్రోత్సహించడానికి, చేనేత రంగానికి స్థిరమైన భవిష్యత్తును అందించడానికి ఒక ఉద్యమాన్ని సృష్టించడం ఈ సమావేశం ద్వారా లక్ష్యంగా చేసుకున్నాం" అని అన్నారు.

## మొమెంటం 50 ఈటీఎఫ్‌ను ప్రవేశపెట్టిన

## యాక్సిస్ మ్యుచువల్ ఫండ్

AXIS MUTUAL FUND

ముంబై: భారతదేశపు ప్రముఖ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీల్లో ఒకటైన యాక్సిస్ మ్యుచువల్ ఫండ్ తమ కొత్త ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ – యాక్సిస్ నిఫ్టీ500 మొమెంటం 50 ఈటీఎఫ్ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇది నిఫ్టీ500 మొమెంటం 50 టీఆర్ ఐని ప్రతిబింబించే/ట్రాక్ చేసే ఓపెన్-ఎండెడ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్. మొమెంటం ఆధారిత వ్యూహాల ద్వారా ఇన్వెస్టర్లకు భారతీయ ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టే అవకాశం కల్పించేలా ఈ ఈటీఎఫ్ రూపొందించబడింది. పెరుగుతున్న భారత ఈక్విటీ మార్కెట్లలో వైవిధ్యభరితమైన పెట్టుబడుల అవకాశాలను కోరుకునే ఇన్వెస్టర్లకు, తక్కువ వ్యయాలతో కూడుకున్న, పారదర్శకమైన, పన్నుల పరంగా ప్రయోజనాలు కల్పించే సాధనంగా ఈ కొత్త ఈటీఎఫ్ ఉపయోగపడగలదు. కార్తీక్ కుమార్ ఈ పథకానికి ఫండ్ మేనేజరుగా ఉంటారు. ఈ స్కీము ప్రధానంగా నిర్దేశిత సూచీలోని స్టాక్స్లో ఇన్వెస్ట్ చేస్తుంది. ప్రామాణిక సూచీని ట్రాక్ చేస్తుంది. లిక్విడిటీ మరియు వ్యయ అవసరాలకు మినహా సాధ్యమైనంత వరకు ప్యాసివ్ ఇన్వెస్ట్మెంట్ వ్యూహాన్ని పాటిస్తుంది. ఈ ఓపెన్ ఎండెడ్ ఈటీఎఫ్‌లో ఒక్కో దరఖాస్తుపై కనీసం రూ. 500, ఆ తర్వాత నుంచి రూ. 1 గుణిజాల్లో ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. విస్తృతమైన, వైవిధ్యమైన ఈక్విటీ బాస్కెట్లో ఇన్వెస్ట్ చేసేందుకు ఇది అవకాశం కల్పిస్తుంది. ఇన్వెస్టర్లకు ఎక్స్ఛేంజీల్లో ట్రేడింగ్ చేసుకునే వెసులుబాటును, లిక్విడిటీని అందించేలా యాక్సిస్ నిఫ్టీ500 మొమెంటం 50 ఈటీఎఫ్, ఎన్ఎస్ ఈ మరియు బీఎస్ ఈల్లో లిస్ట్ చేయబడుతుంది.

## ఐక్యూ ఓఓ నియో 10 ఆర్ ఆవిష్కరణ



న్యూఢిల్లీ, 5: అధిక పనితీరు గల స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ అయిన ఐక్యూ ఓఓ తన తాజా పవర్ హౌస్ – ఐక్యూ ఓఓ నియో 10 ఆర్‌ను ప్రారంభించి నట్లు ప్రకటించింది. ఐక్యూ ఓఓ నియో 10 ఆర్ ధర 8ం128 జిబి వేరియంట్‌కు రూ.26,999 8+256 వేరియంట్‌కు రూ.28,999 12+256 వేరియంట్‌కు INR 30,999 ఇది రెండు రంగు ఎంపికలలో అందుబాటులో ఉంటుంది: రేజింగ్ బ్లూ మరియు మూన్ నైట్ టైటానియం మార్చి 19 మధ్యాహ్నం 12 గంటలకు iQOO ఇ-స్టోర్ మరియు అమెజాన్.ఇన్‌లో అమ్మకం ప్రారంభమవుతుంది. ఐక్యూ ఓఓ సిఈఓ నిపున్ మార్య మాట్లాడుతూ, "ఐక్యూ ఓఓలో, వినియోగదారు అనుభవాన్ని మెరుగుపరిచే అధిక-పనితీరు గల స్మార్ట్ ఫోన్‌లను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. కళాశాల విద్యార్థులు మరియు యువ గేమర్‌ల కోసం రూపొందించబడిన ఇది శక్తివంతమైన ప్రాసెసర్, తెలివైన ఆప్టిమైజేషన్‌లు, లీనమయ్యే గేమింగ్ అనుభవాన్ని మరియు వారి డైనమిక్ జీవనశైలికి అనుగుణంగా ఉండే బ్యాటరీని అందిస్తుంది, ఆవిష్కరణ మరియు వినియోగదారు-కేంద్రీకృత సాంకేతికత పట్ల మా నిబద్ధతను బలోపేతం చేస్తుంది." అన్నారు.

## కానన్ 'అడాప్ట్ ఎ విలేజ్' ఇనిషియేటివ్



సమాజ అభివృద్ధికి తన అంకితభావాన్ని బలోపేతం చేస్తూ, కానన్ ఇండియా తన 'అడాప్ట్ ఎ విలేజ్' చొరవ కింద ఏడవ గ్రామమైన మహారాష్ట్రలోని భివాండిలోని పరివలి గ్రామాన్ని దత్తత తీసుకుని నాలుగు సంవత్సరాలు పూర్తయిం ది. ఈ వేడుకలను కానన్ ఇండియా అధ్యక్షుడు & సృక్ష తోషియాకి నోమురా ప్రారంభించారు, మహారాష్ట్ర ప్రాంతాలలో తగ్గుతున్న నీటి మట్టాల సమస్యను పరిష్కరించడానికి కొత్తగా నిర్మించిన వర్షపు నీటి సంరక్షణ సౌకర్యం & రీఛార్జ్ పిట్‌ను ఆయన ప్రారంభించారు. అంతేకాకుండా, ఈ స్థిరమైన, ఖర్చుతో కూడుకున్న మరియు పర్యావరణ అనుకూల పరిష్కారాలు పాఠశాలకు టాయిలెట్ సౌకర్యాలు, పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రపరచడం మరియు తోటలకు నీరు పెట్టడం కోసం అవసరమైన నీటి డిమాండ్లను తీరుస్తాయి. కానన్ ఇండియా రిసోర్స్ సెంటర్ మరియు కంప్యూటర్ తరగతులలో తన దృష్టి సారించిన చొరవల ద్వారా మొత్తం 594 మంది విద్యార్థుల నమోదును సులభతరం చేసింది. ముఖ్యంగా, ఈ పాఠశాలను మహారాష్ట్ర ముఖ్యమంత్రి 'మై స్కూల్, బ్యూటిఫుల్ స్కూల్' ప్రచారం ద్వారా మొత్తం అభివృద్ధి కోసం రెండుసార్లు గుర్తించారు. స్థానిక మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేస్తూ, కానన్ తాగునీటి స్టేషన్ల స్థాపన, బాలురు మరియు బాలికలకు మరుగుదొడ్ల నిర్మాణం మరియు క్రియాత్మక లైబ్రరీ ఏర్పాటుకు గణనీయమైన కృషి చేసింది. పరివలి విలేజ్‌తో నాలుగు సంవత్సరాల ప్రయాణం గురించి మాట్లాడుతూ, కానన్ ఇండియా అధ్యక్షుడు తోషియాకి నోమురా మాట్లాడుతూ, "కానన్‌లో, గ్రామాల సమగ్ర అభివృద్ధి మా ప్రధాన ప్రాజెక్ట్ 'అడాప్ట్ ఎ విలేజ్'లో ప్రధానమైనది, ఇది స్వయం సమృద్ధిగల దేశానికి అత్యంత ముఖ్యమైనది. గత నాలుగు సంవత్సరాలుగా పరివలి విలేజ్ సాధించిన అద్భుతమైన పురోగతి మన సమిష్టి ప్రయత్నాల ద్వారా మనం సాధించగల వ్యత్యాసాన్ని శక్తివంతమైన జ్ఞాపకంగా నిలుస్తుంది. గ్రామానికి అవసరమైన వనరులను అందించడం మరియు కీలకమైన నైపుణ్యాలను అందించడం ద్వారా, మేము ఒక సమాజానికి సాధికారత కల్పించడమే కాకుండా స్థిరమైన పురోగతికి మా నిబద్ధతను కూడా పెంచుకున్నాము. పరివలిలో కనిపించిన సానుకూల మార్పులు నన్ను బాగా ప్రేరేపించాయి మరియు మెరుగైన భవిష్యత్తును రూపొందించాలనే మా సంకల్పాన్ని బలోపేతం చేశాయి, వృద్ధిని పెంపొందించాయి మరియు వారికి ప్రకాశవంతమైన అవకాశాలను నిర్ధారిస్తాయి." అన్నారు.

### స్ట్రోక్ థ్రోంబోలిసిస్ మరియు థ్రోంబెక్టమీపై

## అపోలో హాస్పిటల్స్ స్టాట్-2025 సదస్సు




హైదరాబాద్: అపోలో హాస్పిటల్స్ విజయవంతముగా మార్చి 8 మరియు 9, 2025 తేదీలలో ది హోటల్ వెస్టిన్ మైండ్‌స్పేస్‌లో స్ట్రోక్ థ్రోంబోలి సిస్ మరియు థ్రోంబెక్టమీపై స్టాట్-2025 సదస్సును విజయవంతంగా నిర్వహించింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం తీవ్రమైన స్ట్రోక్ నిర్వహణ లో అత్యాధునిక పురోగతి, వినూత్న ఇమేజింగ్ పద్ధతులు, క్లిష్టమైన విధానపరమైన వ్యూహాలను చర్చించడానికి ప్రముఖ అంతర్జాతీయ, జాతీయ నిపుణులను సమావేశపరిచింది. ఈ సదస్సును, ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ డీజీపీ డాక్టర్ జితేందర్, తెలంగాణ ప్రాంత సీఈఓ వీ తేజస్వి రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్య నిపుణులు, అపోలో హాస్పిటల్స్ అసోసియేట్ డీఎంఎస్ డాక్టర్ సుబ్బారెడ్డి, అపోలో హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్-న్యూరాలజిస్ట్ డాక్టర్ అలోక్ రంజన్, సీనియర్ కన్సల్టెంట్-న్యూరాలజిస్ట్ డాక్టర్ సుధీర్ కుమార్ కూడా హాజరయ్యారు. ప్రారంభోత్సవానికి హాజరైన ప్రఖ్యాత అంతర్జా తీయ వైద్య నిపుణులలో బాసెల్, స్విట్జర్లాండ్‌కు చెందిన డాక్టర్ మారియోస్ సైకోగియోస్, బార్సిలో నా, స్పెయిన్‌కు చెందిన డాక్టర్ మార్క్ రిబో, అల్బానీ, న్యూయార్క్, యుఎస్‌ఏకు చెందిన డాక్టర్ నబీల్ హెరియల్, ఫిలడెల్ఫియా, యుఎస్‌ఏకు చెందిన డాక్టర్ రీడ్ గూచ్, ఫిలడెల్ఫియా, యుఎస్‌ఏకు చెందిన డాక్టర్ ఉస్మాన్ కోజాక్ మరియు ఇస్తాంబుల్, టర్కీకు చెందిన డాక్టర్ యిల్మాజ్ ఓనాల్ ఉన్నారు.

### 20న డ్యూరబుల్ ఛాంపియన్ ఒప్పో ఎఫ్ 29 సిరీస్



ఒప్పో ఇండియా ఒప్పో ఎఫ్ 29 సిరీస్ డ్యూరబుల్ ఛాంపియన్ను మార్చి 2025 న విడుదల చేస్తుంది. భారతదేశంలోని అత్యంత సవాలుతో కూడిన పర్యావరణ పరిస్థితులను తట్టుకునేలా నిర్మించిన ఈ స్మార్ట్ ఫోన్ 360లీ ఆర్మర్ బాడీ, ఎక్స్ట్రీమ్ వాటర్ ప్రూఫింగ్ మరియు 14ం మిలిటరీ-గ్రేడ్ పర్యావరణ పరీక్షలకు ధృవీకరణను కలిగి ఉంది. ఒప్పో ఎఫ్ 29 సిరీస్ – 180 గ్రాముల బరువు మరియు 7.55 ఎంఎం స్లిమ్ – భారతదేశంలోనే కాకుండా భారతదేశంలో SGS (సొసైటీ జనరల్ డి సర్వైలెన్స్) ద్వారా ఐపి 66,ఐపి 68 మరియు ఐపి 69 రేటింగ్ల కోసం పరీక్షించబడింది, ఇవి అత్యధిక స్థాయిల దుమ్ము మరియు నీటి ప్రవేశానికి వ్యతిరేకంగా దీనిని ధృవీకరిస్తాయి. ఒప్పో ఎఫ్ 29 సిరీస్ లోని స్పాంజ్ బయోనిక్ కుషనింగ్ పడిపోవడం నుండి నష్టాన్ని తగ్గించడానికి ప్రభావాన్ని గ్రహిస్తుంది, అయితే దాని ఎలివేటెడ్ బ్యాటరీ కవర్ మరియు సైడ్ ఫ్రేమ్ అదనపు రక్షణ పొరను జోడిస్తుంది. అదే సమయంలో, ఒప్పో ఎఫ్ 29 సిరీస్లోని కొత్త రైజ్డ్ కార్నర్ డిజైన్ కవర్ నాలుగు మూలలను నష్టం నుండి రక్షిస్తుంది. బలోపేతం చేయబ డిన గాజుతో రూపొందించబడిన స్మార్ట్ ఫోన్‌లోని లెన్స్ ప్రొటెక్షన్ రింగ్, దానిపై గీతలు పడకుండా ఉండటానికి కెమెరా లెన్స్ కంటే ఎత్తులో ఉంటుం ది. అలాగే, స్మార్ట్‌ఫోన్ యొక్క మదర్బోర్డును రక్షించే అంతర్గత ఫ్రేమ్‌ను ఏరోస్పేస్-గ్రేడ్ అల్యూమినియం మిశ్రమలోహానికి అప్ గ్రేడ్ చేశారుబీ ఇది దాని మునుపటి కంటే 10% నిర్మాణ సమగ్రతను పెంచుతుంది.

## ప్లేస్‌మెంట్‌ను నమోదు చేస్తున్న యూనివర్సల్ ఏఐ వర్శిటీ




ముంబై: భారతదేశంలోని మొట్టమొదటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విశ్వవిద్యాలయం, యూనివర్సల్ ఏఐ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్, ముంబై 2024 పోస్ట్-గ్రాడ్యుయేషన్ బ్యాచ్ కోసం అద్భుతమైన ప్లేస్‌మెంట్ ఫలితాలను సాధించింది, యుఎస్‌ఎలో సంవత్సరానికి రూ. 25.06 లక్షలు మరియు సంవత్సరానికి రూ.13.03లక్షల అత్యధిక ప్యాకేజీతో. యూనివర్సల్ ఏఐ విశ్వవిద్యాలయం దాని లోతైన కార్పొరేట్ సంబంధాలు మరియు బిజినెస్ స్కూల్‌ను ఆమోదించిన 60 మంది సిఈఓల బలమైన మద్దతు ఫలితంగా, తుది ప్లేస్ మెంట్ మరియు వేసవి ఇంటర్న్ షిప్ ప్రక్రియ కోసం క్యాంపస్ రిక్రూట్‌మెంట్‌లో పాల్గొనడానికి 232 కంపెనీలను ఆకర్షించింది. దాని ఫ్లాగ్‌షిప్ బ్యాచ్ కోసం, ఫ్లాగ్‌షిప్ బ్యాచ్కు సగటు జీతం రూ13.03 లక్షలు. ఫ్లాగ్ షిప్‌బ్యాచ్ కు సగటు జీతంరూ 10.00 లక్షలు. అన్ని ప్రోగ్రామ్‌లలో అన్ని కోహోర్ట్‌లకు సగటున రూ.8.36 లక్షలు. యూనివర్సల్ ఏఐ విశ్వవిద్యాలయం తన విద్యార్థులకు 935 ఇంటర్వ్యూ అవకాశాలను అందించింది. కోకాకోలా, నెస్లే, ఆసియన్ పెయింట్స్, ఎమామి, డెలాయిట్, టాటా గ్రూప్, గోద్రేజ్ గ్రూప్, రిలయన్స్ గ్రూప్, అదానీ గ్రూప్ ఐటిసి, షిండ్లర్, డెకాథ్లాన్, అమూల్, హుచ్ అండ్ ఆర్ జాన్సన్, లార్సెన్ & టూబ్రో, ఎమామి, రైటర్ కార్పొరేషన్, హెచ్డీఎఫ్‌సీ బ్యాంక్, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్, యాక్సిస్‌బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్, గెలాక్సీ సర్ఫకాంట్స్, ఎఎంఫైనాన్షియల్, టెక్ మహీంద్రా, ప్రాపర్టీ పిస్టల్, ఫస్ట్ సోర్స్ సొల్యూషన్స్ మొదలైనవి యుఏఐ విద్యార్థులను నియమించుకున్న కొన్ని మార్క్యూ కంపెనీలు.అవకాలాలిస్తున్నాయి. కీలకమైన ప్లేస్‌మెంట్ ట్రెండ్‌ల విషయానికొస్తే, యూనివర్సల్ ఐ యూనివర్సిటీ, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సస్టైనబిలిటీ కన్సల్టింగ్, హెచ్ఆర్ కన్సల్టింగ్, డిజిటల్ మార్కెటింగ్, ఫిన్‌టెక్, ఇ-కామర్స్ మరియు బిజినెస్ అనలిటిక్స్లో 38మంది మొదటి సారి నియామకాలను ఆకర్షించింది. నెస్లే, ఆసియన్ పెయింట్స్, అమూల్, ఇమామి, హెచ్ & ఆర్ జాన్సన్, డెకాథ్లాన్, ఐటిసి, కోకా కోలా, రిలయన్స్ రిటైల్, హెచ్&ఆర్ జాన్సన్, గోద్రేజ్ ప్రాపర్టీస్, లోధా వెంచర్స్, కార్డెలియా క్రూయిసెస్ వంటి పరిశ్రమ దిగ్గజాల భాగస్వామ్యంతో అమ్మకాలు, మార్కెటింగ్ మరియు మార్కెటింగ్ పరిశోధన దాదాపు 48% ఆఫర్‌లతో అగ్రస్థానంలో ఉంది.

## కలిసి పనిచేయనున్న టాటా పవర్ - నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్



భారతదేశంలోని అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ పవర్ కంపెనీలలో ఒకటైన టాటా పవర్ మరియు నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ భారతదేశ విద్యుత్ రంగంలో శ్రామిక శక్తి సంసిద్ధత మరియు నైపుణ్య అభివృద్ధి చొరవలను బలోపేతం చేయడానికి వ్యూహాత్మక భాగస్వామ్యంలోకి ప్రవేశించాయి, ముఖ్యంగా ఉపాధికి దారితీసే గ్రీన్ ఉద్యోగాలు మరియు ప్రసార & పంపిణీ నైపుణ్యాలపై దృష్టి సారించాయి. ఈ ఒప్పందం ప్రకారం, టాటా పవర్ స్థాపించిన టాటా పవర్ స్కిల్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ ఎన్ఎస్డిసి శిక్షణ భాగస్వామిగా ఉంటుంది, గ్రీన్ ఎనర్జీ, పవర్ ట్రాన్స్మిషన్, పవర్ డిస్ట్రిబ్యూషన్ మరియు పారిశ్రామిక భద్రత వంటి కీలక డొమైన్‌లలో పరిశ్రమ-సమలేఖన నైపుణ్య కార్యక్రమాలను అందిస్తుంది. ఈ కార్యక్రమాలు ఆచరణాత్మక శిక్షణను నొక్కి చెబుతాయి, శిక్షణ పొందినవారు ఆచరణాత్మక, ఉపాధిని పెంచే నైపుణ్యాలతో సన్నద్ధమయ్యారని నిర్ధారిస్తాయి. ఈ పాఠ్యాంశాలు శక్తి పరివర్తన మరియు నికర-సున్నా శ్రామిక శక్తి యొక్క అభివృద్ధి చెందుతున్న డిమాండ్లకు అనుగుణంగా ఉంటాయి, శిక్షణార్థులను భవిష్యత్తుకు సిద్ధంగా ఉంచుతాయి. ఇన్స్టిట్యూట్ వార్షిక సమావేశంలో టాటా పవర్ స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్ స్టిట్యూట్ ఏడు శిక్షణా కేంద్రాలలో ఒకటైన టాటా పవర్ స్కిల్ డెవలప్ మెంట్ ఇన్ స్టిట్యూట్-షాహద్లో ఈ ఒప్పందం అధికారికంగా సంతకం చేయబడింది. టాటా పవర్ సస్టైనబిలిటీ & సిఎస్ఆర్ చీఫ్ హిమాల్ తివారీ, ఎన్ఎస్డిసి అకాడమీ జనరల్ మేనేజర్ వరుణ్ బాత్రా, టాటా పవర్ అనుబంధ సంస్థ సౌత్ ఈస్ట్ యుప పవర్ ట్రాన్స్మిషన్ కంపెనీ లిమిటెడ్ లో ట్రాన్స్మిషన్ ప్రాజెక్ట్స్ చీఫ్ సచిన్ ముజుందార్ వంటి ముఖ్య ప్రముఖుల సమక్షంలో ఎన్ఎస్డిసి అకాడమీ వైస్ ప్రెసిడెంట్ నితిన్ కపూర్ మరియు టాటా పవర్ స్కిల్ డెవలప్మెంట్ ఇన్ స్టిట్యూట్ హెడ్ శ్రీ అలోక్ ప్రసాద్ ఈ ఒప్పందంపై సంతకం చేశారు.

### ప్రొఫెషనల్ స్ప్రెడ్‌ను ఆవిష్కరించిన నెస్లే ఇండియా కిట్‌కాట్




తన ఇంటి వెలుపల ఆవిష్కరణలను అభివృద్ధి చేస్తూ, నెస్లే ప్రొఫె షనల్ ఇప్పుడు కిట్కాట్ ప్రొఫెషనల్ స్ప్రెడ్ను ప్రారంభించడం ద్వారా కోకో ఆధారిత స్ప్రెడ్స్ విభాగంలోకి అడుగుపెట్టింది. ఈ స్ప్రెడ్ కిట్కాట్ అనుభవాన్ని హెూరేకా (హెూటళ్ళు, రెస్టారెంట్లు మరియు క్యాటరింగ్) విభాగానికి విస్తరిస్తుంది. నేటి అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల ప్రకృతి దృశ్యంలో, చెఫ్‌లు విలక్షణమైన మరియు ఆహ్లాదకరమైన డెజర్ట్ సమర్పణలను సృష్టించడానికి నిరంతరం ఆవిష్కరణలు చేస్తున్నారు. దాని గొప్ప చాక్లెట్ రుచి మరియు క్రిస్పీ టెక్స్చర్‌తో, కిట్‌కాట్ ప్రొఫెషనల్ స్ప్రెడ్ వివిధ రకాల వేడి మరియు చల్లని అనువర్తనాల్లో సజావుగా కలిసిపోయే డైనమిక్ మరియు ఉపయోగించడానికి సిద్ధంగా ఉన్న పరిష్కారాన్ని అందిస్తుంది. ఆర్టిసానల్ పేస్ట్రీల నుండి సమకాలీన పూత పూసిన డెజర్ట్‌ల వరకు, స్ప్రెడ్‌ను టాపింగ్, ఫిల్లింగ్ లేదా అలంకరణగా ఉపయోగించవచ్చు, కిట్కాట్ వేఫర్ అనుభవాన్ని కేకులు, కుకీలు, పేస్ట్రీలు మరియు పానీయాలతో సహా వివిధ రకాల క్రియేషన్‌లకు తీసుకువస్తుంది. ఈ ఆవిష్కరణ హెూటళ్ళు, రెస్టారెంట్లు మరియు క్యాటరింగ్ మరియు సంస్థాగత విభాగాలకు బహుముఖ పరిష్కారాన్ని అందిస్తూ పాక సృజనాత్మకతను పెంపొందించడానికి మరియు వినియోగదారుల అనుభవాలను మెరుగుపరచడానికి మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది." అన్నారు.

## చక్కగా నిద్ర పోలేకపోతున్నారా?



మన బిజీ జీవితాల గందరగోళంలో, నిద్ర తరచుగా వెనుకబడిపోతోంది. అయినప్పటికీ-శారీరకంగా, మానసిక రెండు విధాలుగా అది మన ఆరోగ్యానికి మూలస్తంభం. ప్రపంచ నిద్ర దినోత్సవం సమీపిస్తున్న కొద్దీ, లోతైన, పునరుద్ధరణతో నిద్రను పెంపొందించే వాతావరణాన్ని సృష్టించేందుకు మనం తగినంత ప్రయత్నాలు చేస్తున్నామా లేదా అని అని ఆలోచించేందుకు ఇది సరైన సమయం. డైసన్ గ్లోబల్ కనెక్టెడ్ ఇండోర్ ఎయిర్ క్వాలిటీ డేటా రీసెర్చ్ ప్రకారం, అత్యధిక స్థాయిలో ఇండోర్ వాయు కాలుష్యం (PM2.5) - మనలో చాలామంది నిద్రపోయేందుకు సిద్ధమవుతున్న సమయంలో అంటే, సాయంత్రం 6 గంటల నుంచి అర్ధరాత్రి మధ్య సంభవిస్తుంది.

భారతదేశంలో సీజన్ మారుతున్న కొద్దీ, పుప్పొడి, గాలిలోని దుమ్ము కణాలు వంటి అలెర్జీ కారకాలు రాత్రి వరకు బాగా ఉంటాయి. నాణ్యమైన నిద్రను దూరం చేసేందుకు అవి దాగి ఉన్న అడ్డంకిగా మారవచ్చు. ఉతకని దిండు గలీబు కేవలం ఒక వారంలోనే 3 మిలియన్ బ్యాక్టీరియాను పెంచుకుంటుంది- ఇది టాయిలెట్ సీటు కన్నా 17,000 రెట్లు ఎక్కువ కలుషితంగా ఉంటుంది! ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, అమెరిస్లీప్ అధ్యయనం నివేదిక ప్రకారం, ఉతకని బెడ్షీట్ బాత్రూమ్ డోర్ నాబ్ కన్నా 24,631 రెట్లు ఎక్కువ బ్యాక్టీరియా, వైరస్లు, పుప్పొడిని కలిగి ఉంటుంది.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
సూపరింటెండింగ్ ఇంజనీర్, ఛార్మినార్ జోన్
టెండరు ప్రకటన
నిట్ నెం.21/SE(M)/CRZ/GHMC/2024-25, తేది: 11-03-2025
పని పేరు: సివిల్ పనులు సంఖ్య 4. అంచనా వ్యయం (రూ. లక్షలలో) : 298.25 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం : 12-03-2025 మ॥ 5.00 గం॥లకు. బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం: 19-03-2025 మ॥ 3.30 గం॥లకు. అధికారి పేరు మరియు చిరునామా: వై. మహేశ్వర్ రెడ్డి, సూపరింటెండింగ్, ఇంజనీర్, ఛార్మినార్ జోన్, GHMC, పూల్ బాగ్, బాబా నగర్, ఫోన్: 7993354273. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (యం), ఛార్మినార్ జోన్, GHMC
DIPR.RO.No.11322-PP/CL/Advt/1/2024-25 , Dt: 12-03-2025

తెలంగాణ ప్రభుత్వం
మిషన్ భగీరతథ డిపార్ట్‌మెంట్
సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం, మిషన్ భగీరథ సర్కిల్, మహబూబ్‌నగర్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం. T4/Tenders/10, 11/2024 -25, తేది: 11-03-2025 (1వ పిలుపు)
క్రమ సంఖ్య: 1 నుండి 2. పని పేరు: రంగారెడ్డి జిల్లాలోని ఫరూఖ్‌నగర్ (మం॥) లోని ఎలికట్ట (గ్రా॥) వద్ద ఉన్న మెస్సర్స్ దేవశ్రీ ఇస్పాట్ లిమిటెడ్‌కు బల్క్ సప్లై కనెక్షన్ అందించడానికి మొగిలిగిద్ద OHBR నుండి దేవశ్రీ ఇస్పాట్ లిమిటెడ్ ప్రవేశ ద్వారం వరకు పైప్‌లైన్ వేయడం. మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్లలో ఉన్న ఏరియా ఆసుపత్రికి నీటి సరఫరా కనెక్షన్ అందించడం. అంచనా వ్యయం (రూ. లక్షలలో): 44.20, 10.00 లక్షలు. గ్రాంట్: TDWSCL, DMFT టెండర్ డాక్యుమెంట్‌లు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ నందు లభ్యమగు తేది: 20-03-2025 నుండి 003-04-2025 మ॥ 3.00 గం॥ల వరకు. టెండర్లు 03-04-2025 సా॥ 5.00 గం॥ల వరకు స్వీకరించబడును. టెండర్లు తెరచు తేది: 04-04-2025 ఉ॥ 11.00 గం॥లు. మరిన్ని వివరాలను ఈ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ నుండి పొందవచ్చు. దయచేసి ప్రకటన వివరాలను ఈమెయిల్ ఐడి: setdwsp1mbnr@gmail.comకి అందించండి:
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, మిషన్ భగీరథ, మహబూబ్‌నగర్
DIPR.RO.No.11352-DP/CL/Advt/1/2024-25 , Dt: 12-03-2025

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ hmda
4వ అంతస్తు, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్
(G.O.Ms.No. 50 MA&UD Dept, Dated 27.02.2025)
హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం, 2008 (2008 చట్టం నం.8) లోని సెక్షన్ 15 లోని సబ్-సెక్షన్ (1) ద్వారా ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, ప్రభుత్వం G.O.Ms.No.33 MA, తేది:24.01.2013 ద్వారా ప్రభుత్వం ఆమోదించిన నోటిఫైడ్ మాస్టర్ ప్లాన్ MDP-2031 లో ఊహించిన భూ వినియోగానికి ఈ క్రింది మార్పును చేస్తుంది. ఆ సెక్షన్ యొక్క సబ్-సెక్షన్ (1) ప్రకారం ఇది అవసరం.
మెదక్ జిల్లా, శివంపేట మండలం, ఉసిరికపల్లె గ్రామంలోని Sy. నెం. 273/A/1, 274/AA/4, 274/EE/4, 274/U1/1, 274/RU/1, 274/EE/5, 274/AA/3/2, 274/AA/3/3, 274/EE/6లలోని సైట్ విస్తీర్ణంలో 19627.22 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంది, ఇది ప్రస్తుతం MDP-2031లో పరిరక్షణ ఉపయోగం కోసం కేటాయించబడింది, G.O.Ms.No. 33, MA & UD, తేదీ: 24.01.2013 ద్వారా నోటిఫై చేయబడింది, ఇప్పుడు 'ఎరుపు' వర్గం కింద "ఫ్యూసిడిక్ యాసిడ్, ముపిరోసిన్ మరియు లవణాలు, సెరాటియోపెప్టిడేస్ & టీకోప్లానిన్"గా తయారీ శ్రేణితో యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి తయారీ వినియోగ జోన్‌గా నియమించబడింది. పైన పేర్కొన్న వివరాలు http://qazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in// వెబ్‌సైట్‌లలో అందుబాటులో ఉన్నాయి
సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, డైరెక్టర్ ప్లానింగ్ - 1, HMDA
DIPR.RO.No.11403-PP/CL/Advt/1/2024-25 , Dt: 12-03-2025

# హిందీ వివాదంపై సుధా మూర్తి కీలక వ్యాఖ్యలు



వివిధ భాషలు నేర్చుకోవడంపై తన అనుభవాన్ని సుధా మూర్తి వివరిస్తూ, ప్రతి ఒక్కరూ అనేక భాషలు నేర్చుకావాలన్నది తన అభిప్రాయమని, తనకు 7-8 భాషలు వచ్చనీ చెప్పారు. నేర్చుకోవడానికి తాను ఇష్టపడతానని, పిల్లలు కూడా దీని వల్ల ప్రయోజనాలు పొందుతారని అన్నారు.
త్రిభాషా విధానాన్ని డీఎంకే వ్యతిరేకిస్తుండగా, తమిళనాడులో డీఎంకే మిత్రపక్షపైన కాంగ్రెస్ పార్టీ సైతం అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వ త్రిభాషా విధానాన్ని కాంగ్రెస్ ఎంపీ కార్తి చిదంబరం తప్పుపట్టారు. తమిళనాడు ప్రభుత్వం ఇంగ్లీషు, తమిళంతో ద్విభాషా విధానానికి కట్టుబడి ఉందన్నారు. ప్రపంచ శాస్త్ర, సాంకేతిక, వాణిజ్య విధానాలతో అనుసంధానం కోసం ఆంగ్లం, రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకునేందుకు తమిళం అమలు చేస్తోందని, ఎవరైనా మూడో భాష నేర్చుకోవాలంటే ఐచ్ఛికంగా ఉండాలే కానీ, తప్పనిసరి చేయరాదని అన్నారు.
కాంగ్రెస్ మరో ఎంపీ జెబి మాథర్ మాట్లాడుతూ, భాష అనేది చాలా సున్నితమైన, భావోద్వేగాలకు సంబంధించిన అంశమని బీజేపీ గ్రహించాలన్నారు. ప్రజల మనోభావాలకు భిన్నమైన ఏ అంశాన్ని ప్రమోట్ చేయరాదన్నారు.
సమాజంలో విభజనలను కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రోత్సహిస్తారని ఆరోపించారు.
దీనిపై విపక్షాలు ఐక్యంగా ఉన్నాయని, బీజేపీకి ఎన్ఈపీ విషయంలో రహస్య ఎజెండా ఉందని అన్నారు.
కాగా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌లు డీఎంకే వైఖరిని తప్పుపట్టారు. స్టాలిన్ ప్రభుత్వం తమిళనాట రాజకీయ గందరగోళం సృష్టిస్తోందని, నేర్చుకునే హక్కును పిల్లలకు లేకుండా చేస్తోందని అన్నారు.

# మోడీకి మారిషస్ అత్యున్నత పురస్కారం

- మారిషస్‌లోని భారతీయులకు అవార్డు అంకితం చేసిన ప్రధాని
- జాతీయ ఉత్సవాలలో ఆకట్టుకున్న భారత నౌకాదళ కవాతు బృందం
- ప్రతిరంగంలో మారిషస్‌తో కలసి నడుస్తామని మోడీ ప్రకటన
- భారతదేశం-మారిషస్ భాగస్వామ్యాన్ని 'మెరుగైన వ్యూహాత్మక భాగస్వామ్యం
- మారిషస్ లో కొత్త పార్లమెంటు భవనాన్ని నిర్మించడానికి సహకారం
- రిపబ్లిక్ ఆఫ్ మారిషస్ 57వ జాతీయ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా భారత ప్రధాని

మారిషస్: రిపబ్లిక్ ఆఫ్ మారిషస్ 57వ జాతీయ దినోత్సవ వేడుకలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేడుకల సందర్భంగా, మారిషస్ రిపబ్లిక్ అధ్యక్షుడు హెచ్.ఇ. మారిషస్ అత్యున్నత పౌర పురస్కారమైన గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషన్‌అ వార్డును ప్రధాని మోదీకి ధరంబీర్ గోఖూల్ ప్రదానం చేశారు. ఒక భారతీయ నేత ఈ గౌరవాన్ని అందుకోవడం ఇదే తొలిసారి. భారతదేశం మరియు మారిషస్ మధ్య ఉన్న ప్రత్యేక స్నేహానికి మరియు భారతదేశంలోని 1.4 బిలియన్ల ప్రజలకు మరియు మారిషస్లోని వారి 1.3 మిలియన్ల సోదరులు మరియు సోదరీమణులకు ప్రధాని మోదీ ఈ అవార్డును అంకితం చేశారు. జాతీయ దినోత్సవ వేడుకల సందర్భంగా భారత నౌకాదళ కవాతు బృందం కవాతులో పాల్గొంది. జాతీయ దినోత్సవ వేడుకల సందర్భంగా భారత నౌకాదళ నౌక కూడా పోర్ట్ కాల్ చేసింది.
అనంతరం ప్రధాని మాట్లాడుతూ 140 కోట్ల మంది భారతీయుల తరపున, మారిషస్ ప్రజలకు వారి జాతీయ దినోత్సవం సందర్భంగా నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. జాతీయ దినోత్సవం సందర్భంగా మళ్లీ మారిషస్ను సందర్శించడం నాకు గర్వకారణం. ఈ ప్రత్యేక హక్కు కోసం నేను ప్రధాన మంత్రి నవీన్చంద్ర రామగూలం జీ మరియు మారిషస్ ప్రభుత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. మన భాగస్వామ్య సంస్కృతి, సంప్రదాయాలు మరియు విలువలకు కూడా కట్టుబడి ఉన్నాయి. ఆర్థిక, సామాజిక అభివృద్ధి ప్రయాణంలో మేం భాగస్వాములం. అది ప్రకృతి విపత్తు అయినా లేదా కోవిడ్ మహమ్మారి అయినా, మేము ఎల్లప్పుడూ ఒకరికొకరు మద్దతుగా ఉంటాము. దాని భద్రత లేదా విద్య, ఆరోగ్య సంరక్షణ లేదా స్థలం ఏదైనా, మేము ప్రతి రంగంలో భుజం భుజం కలిపి నడుస్తాము. గత పదేళ్లలో మా సంబంధాలకు ఎన్నో కొత్త కోణాలను జోడించాం. అభివృద్ధి సహకారం మరియు సామర్థ్య నిర్మాణ రంగంలో మేము కొత్త రికార్డులను సృష్టించామన్నారు.
మారిషస్కు వేగాన్ని జోడించడానికి మెట్రో ఎక్స్ప్రెస్, న్యాయం కోసం సుప్రీంకోర్టు భవనం, సౌకర్యవంతమైన జీవనం కోసం సామాజిక గృహాలు,మంచి ఆరోగ్యం కోసం ఈఎన్ టి హాస్పిటల్, వాణిజ్యం మరియు పర్యాటకాన్ని పెంచడానికి యుపిఐ మరియు రూపే కార్డ్‌బీ
సరసమైన మరియు నాణ్యమైన మందుల కోసం జన్ ఔషధి కేంద్రాలు ఇలా అనేక ప్రజా-కేంద్రీకృత కార్యక్రమాలు ఉన్నాయన్నారు. అగాలెగాలో మెరుగైన కనెక్టివిటీ చిడో తుఫాను ద్వారా ప్రభావితమైన వారికి మానవతా సహాయం వేగంగా అందించడానికి దోహదపడింది. దీని వల్ల చాలా మంది ప్రాణాలు కాపాడగలిగారు. మేము ఇరవై కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రాజెక్ట్‌లతో పాటు క్యాప్ మల్హ్యూరెక్స్ ఏరియా హెల్త్ సెంటర్ ను ఇప్పుడే ప్రారంభించాము. మరికొంత కాలంలో ప్రధానితో కలిసి "అటల్ బిహారీ వాజ్ పేయి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ సర్వీస్ అండ్ ఇన్నోవేషన్"ని ప్రారంభించి మారిషస్కు అప్పగించే ఘనత నాకు దక్కుతుందని అన్నారు.
'గా మార్చాలని నిర్ణయించుకున్నాము. మారిషస్లో కొత్త పార్లమెంటు భవనాన్ని నిర్మించడంలో భారతదేశం సహకరిస్తుందని మేము నిర్ణయించుకున్నాము. ఇది ప్రజాస్వామ్య మాత నుండి మారిషస్కు బహుమతిగా ఉంటుంది. మారిషస్లో 100 కిలోమీటర్ల మేర నీటి పైపులైన్ను ఆధునికీకరించేందుకు కృషి చేస్తామన్నారు.
కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రాజెక్ట రెండవ దశలో, 500 మిలియన్ మారిషస్ రూపాయల విలువైన కొత్త ప్రాజెక్టులు ప్రారంభించబడతాయి. రాబోయే ఐదేళ్లలో, మారిషస్కు చెందిన 500 మంది పౌర సేవకులు భారతదేశంలో శిక్షణ పొందుతారు. అదనంగా, మేము స్థానిక కరెన్సీలో పరస్పర వాణిజ్యం సెటిల్మెంట్ కోసం ఒక ఒప్పందానికి చేరుకున్నామన్నారుర. రక్షణ సహకారం మరియు సముద్ర భద్రత మా వ్యూహాత్మక భాగస్వామ్యానికి కీలక స్తంభాలు అని ప్రధాన మంత్రి మరియు నేను అంగీకరిస్తున్నాము. ఉచిత, బహిరంగ, సురక్షితమైన మరియు సురక్షితమైన హిందూ మహాసముద్రం మా సాధారణ ప్రాధాన్యత. మారిషస్లోని ప్రత్యేక ఆర్థిక మండలి భద్రత కోసం మా పూర్తి మద్దతును అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. ఈ విషయంలో, కోస్ట్ గార్డ్ యొక్క అవసరాలను తీర్చడానికి మేము సాధ్యమైన ప్రతి సహాయాన్ని అందిస్తామని, మారిషస్లో పోలీస్ అకాడమీ మరియు జాతీయ సముద్ర సమాచార భాగస్వామ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడంలో భారతదేశం కూడా సహాయం చేస్తుంది. వైట్ షిప్పింగ్, బ్లూ ఎకానమీ మరియు హైడ్రోగ్రఫీలో సహకారం మరింత బలోపేతం అవుతుంది.
ప్రజల నుండి ప్రజల మధ్య సంబంధాలు మా భాగస్వామ్యానికి బలమైన పునాదిని ఏర్పరుస్తాయి. డిజిటల్ ఆరోగ్యం, ఆయుష్ కేంద్రం, పాఠశాల విద్య, నైపుణ్యం మరియు చలనశీలత వంటి రంగాలలో సహకారం అందించబడుతుంది. AI మరియు DPIలను ఉపయోగించుకోవడానికి మేము కలిసి పని చేస్తాము, అనగా. మానవజాతి అభివృద్ధికి డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్.
మారిషస్ ప్రజల కోసం, భారతదేశంలో చార్ ధామ్ యాత్ర మరియు



రామాయణ ట్రయల్ కోసం సౌకర్యం అందించబడుతుంది. గిర్మితియా వారసత్వ సంపద పరిరక్షణ మరియు ప్రచారానికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. గ్లోబల్ సౌత్ అయినా, హిందూ మహాసముద్రం అయినా లేదా ఆఫ్రికా ఖండం అయినా మారిషస్ మా ముఖ్యమైన భాగస్వామి. పదేళ్ల క్రితం, మారిషస్లో విజన్ సాగర్ పునాది వేయబడింది, ఇది "ప్రాంతంలోని అందరికీ భద్రత మరియు వృద్ధి"ని సూచిస్తుంది. మేము ఈ ప్రాంతం యొక్క స్థిరత్వం మరియు శ్రేయస్సు కోసం సాగర్ విజన్తో ముందుకు వెళుతున్నామన్నారు.

**మారిషస్‌లో వాజ్పేయి పేరుతో ప్రతిష్టాత్మక ప్రాజెక్టు**

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మరియు మారిషస్ ప్రధాన మంత్రి హెచ్.ఇ. నవీన్చంద్ర రామగూలం, మారిషస్లోని రెడ్యూట్లో అటల్ బిహారీ వాజ్పేయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ సర్వీస్ అండ్ ఇన్నోవేషన్ను సంయుక్తంగా ప్రారంభించారు. భారతదేశం-మారిషస్ అభివృద్ధి భాగస్వామ్యంలో అమలు చేయబడిన ఈ మైలురాయి ప్రాజెక్ట్ మారిషస్లో సామర్థ్య నిర్మాణానికి భారతదేశం యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుంది.
2017 అవగాహన ఒప్పందం ప్రకారం 4.74 మిలియన్ల యుఎస్ డాలర్ల గ్రాంట్ ద్వారా నిధులు సమకూర్చబడిన ఈ స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ ఇన్స్టిట్యూట్ మారిషస్ పౌర సేవకుల శిక్షణ అవసరాలను మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ కార్యాలయాలు, పారాస్టేటల్ సంస్థలు మరియు ప్రభుత్వ సంస్థలకు అందిస్తుంది. శిక్షణకు మించి, ఈ సంస్థ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, పరిశోధన, పాలనా అధ్యయనాలు మరియు భారతదేశంతో సంస్థాగత సంబంధాలను పెంపొందించడంలో అత్యుత్తమ కేంద్రంగా పనిచేస్తుంది.
ఈ సందర్భంగా, భారతదేశంలో గతంలో శిక్షణ మరియు విద్యను పొందిన ఐటెక్ మరియు గోల్ స్కాలర్షిప్ పూర్వ విద్యార్థులతో ప్రధాని మాట్లాడారు. గ్లోబల్ సౌత్ పట్ల భారతదేశం యొక్క నిబద్ధతకు అనుగుణంగా, ఈ సంస్థ హిందూ మహాసముద్ర ప్రాంతంలో విశ్వసనీయ భాగస్వామిగా భారతదేశం యొక్క పాత్రను మరియు సమగ్ర భారతదేశం-మారిషస్ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో దాని తిరుగులేని నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ప్రధాని అన్నారు.





# గంగా తలావ్‌లో గంగా జలాలు



మారిషస్ : భారతదేశం మరియు మారిషస్ మధ్య సంబంధాలను బలోపేతం చేయటంతో పాటు భారతదేశం గొప్ప ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రపంచంతో పంచుకుంటుందంటూ ప్రధాని మోడీ ప్రయాగ్రాజ్ మహాకుంభ్ నుండి తీసుకువచ్చిన గంగానది పవిత్ర జలాలను మారిషస్ లోని పోర్ట్ లూయిస్ లోని గంగా తలావ్‌లో కలిపారు. మారిషస్లోని గంగా తలావ్ అనే పవిత్ర సరస్సు హిందువులకు ఒక ముఖ్యమైన పుణ్యక్షేత్రం. గంగాజలాన్ని సరస్సులో కలపడం ద్వారా, భారతదేశం మరియు మారిషస్ మధ్య సాంస్కృతిక మరియు ఆధ్యాత్మిక బంధాలను ప్రధాని మోదీ బలోపేతం చేశారని మారిషష్ అధ్యక్షుడు తెలిపారు. ఈ సందర్భంగా గంగా తలావ్ వద్ద ప్రధాన మంత్రి పూజలు చేసి, ప్రార్థనలు చేసి, ఆరతి కూడా చేశారు. 1887లో, ఒక పూజారి గంగా దేవత నుండి గంగా తలావ్ జలాలు ప్రవహిస్తున్నట్లు కలలో చూశానని పేర్కొన్నాడు. ఈ ద్యోతకం యొక్క పదం వ్యాపించింది, గంగా తలావ్గా రూపాంతరం చెందింది మరియు దానిని నేరుగా శక్తివంతమైన గంగానదికి కలుపుతుంది. మారిషస్లోని భారతీయ వలసదారులకు గంగా తలావ్ "సాంస్కృతిక గీటురాయి" మరియు వారి దక్షిణాసియా మూలాలున్నాయన్నారు.

# బంగ్లా నుంచి చొరబాటు యత్నాలు

### 2601 మంది బంగ్లాదేశీయుల అరెస్టులు
### సభలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ వెల్లడి



న్యూఢిల్లీ:భారత్‌లోకి బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులను అడ్డుకోవడానికి కేంద్ర ప్రభుత్వం వేగవంతంగా చర్యలు తీసుకుంటుందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ పేర్కొన్నారు. బంగ్లాదేశ్ సరిహద్దులో భారత్లోకి అక్రమంగా ప్రవేశించిన 2601 మంది బంగ్లాదేశీయులను భారత బలగాలు అరెస్టు చేసినట్లు 2024 జనవరి నుంచి ఈ ఏడాది జనవరి మధ్య కాలంలో వీరిని అదుపులోకి తీసుకున్నామన్నారు. రాజ్యసభలో ఈమేరకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. భారత్-బంగ్లా సరిహద్దు ప్రాంతంలో భద్రతను బలోపేతం చేయడానికి అధునాతన నిఘా, సాంకేతిక వ్యవస్థ, సమగ్ర ఇంటిగ్రేటెడ్ బోర్డర్ మేనేజ్ మెంట్ సిస్టమ్ వంటివి వినియోగిస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా నిరంతర పెట్రోలింగ్, చొరబాటుకు అవకాశం ఉన్న ప్రదేశాల్లో ఫ్లడ్ లైట్లు, సోలార్ లైట్లు ఏర్పాటు, నదీ ప్రాంతాల్లో నిరంతరం పడవలతో పహారా చేపడుతున్నామన్నారు. బీఎస్ ఎఫ్ నేతృత్వంలోని 15 మానవ అక్రమ రవాణా నిరోధక విభాగాలు భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేస్తున్నాయని వెల్లడించారు. గతేడాది ఆగస్టు 5న హసీనా ప్రభుత్వం పతనమైన అనంతరం తాజాగా ఇరు దేశాల భద్రతా బలగాల అడిషనల్ డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారుల మధ్య చర్చలు జరిగాయని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా భారత్-బంగ్లా మధ్యనున్న 4,096 కిలోమీటర్ల పొడవైన సరిహద్దులో కంచె లేని ప్రాంతాల్లో కంచె వేయడానికి అంగీకారం కుదిరిందని పేర్కొన్నారు.

# "ఈడెన్ గార్డెన్ క్రికెట్ స్టేడియం" వక్ఫ్ ఆస్తి

### ఎంఐఎం నేత క్లెయిమ్



వక్ఫ్: దేశవ్యాప్తంగా వక్ఫ్ బిల్లు సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. వక్ఫ్ బోర్డు అపరిమిత అధికారాలను తొలగిస్తూ, సవరణలతో కొత్త బిల్లును కేంద్రం తీసుకువచ్చింది. దీనిపై ప్రతిపక్షాల అభ్యంతరం కారణంగా, జాయింట్ పార్లమెంటరీ కమిటీ నియమించింది. ఈ కమిటీ తన రిపోర్టుని పార్లమెంట్‌కి సమర్పించింది. ఈ బడ్జెట్ సమావేశాల్లో వక్ఫ్ బిల్లు సభ ముందుకు వచ్చే అవకాశం కనిపిస్తోంది. అయితే, తాజాగా ఎంఐఎం నేత ఇమ్రాన్ సోలంకి చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. కోల్‌కతాలోని క్రికెట్ స్టేడియం "ఈడెన్ గార్డెన్" కూడా వక్ఫ్ ఆస్తి అని క్లెయిమ్ చేశారు. భారత సైన్య తూర్పు కమాండ్ ప్రధాన కార్యాలయంగా ఉన్న ఫోర్ట్ విలియ కూడా వక్ఫ్ ఆస్తి అని పేర్కొన్నారు. కోల్‌కతాలోని పార్క్ స్ట్రీట్‌లో వక్ఫ్‌కు 105 ఆస్తులు ఉన్నట్లు ఇమ్రాన్ చెప్పాడు. ఇప్పుడు ఈ వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఈ స్టేడియం కోసం రాష్ట్ర ప్రభుత్వమే అద్దె చెల్లిస్తోందని అన్నారు. బెంగాల్‌లో అత్యధిక వక్ఫ్ భూమి ఉందని సోలంకి పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలోనే వక్ఫ్ ఆస్తుల ఆక్రమణ గరిష్టంగా ఉందని చెప్పారు. 8000 చోట్ల వక్ఫ్ భూమి ఆక్రమణకు గురైందని, వీటిలో ఈడెన్ గార్డెన్ భూమి కూడా ఉందని చెప్పారు.

# అమెరికా వస్తువులపై ఐరోపా ప్రతీకార సుంకాలు

### ఉక్కు, అల్యూమినియంపై అమెరికా అదనపు పన్నులపై ఐరోపా సమాఖ్య ఆగ్రహం



వాషింగ్టన్ : అమెరికా టారిఫ్‌లకు ఐరోపా సమాఖ్య తీవ్రంగా స్పందించింది. వాషింగ్టన్‌కు చెందిన 28.33 బిలియన్ డాలర్ల వస్తువులపై తాము ప్రతీకార సుంకాలు విధిస్తున్నట్లు ఐరోపా కమిషన్ ప్రకటించింది. స్టీల్, అల్యూమినియమ్ పై విధించిన సుంకాలకు ప్రతిగా ఈ నిర్ణయం తీసుకొంది.
ఇప్పటివరకు అమెరికా ఉత్పత్తులపై ఉన్న టారిఫ్‌ల సస్పెన్షన్‌ను ఏప్రిల్ 1 నుంచి తొలగిస్తున్నట్లు ఈయూ కమిషన్ వెల్లడించింది. దీంతోపాటు అమెరికా వస్తువులపై మరిన్ని చర్యలు తీసుకొంటామని చెప్పింది. ఈ చర్యలు అమెరికా నిర్ణయానికి సరిపోతాయని వెల్లడించింది. "మా ప్రతిఘటన చర్యలు రెండు దశల్లో అమలవుతాయి. ఏప్రిల్ 1వ తేదీన మొదలై.. 13వ తేదీ నాటికి పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తాయి. అర్థవంతమైన చర్చలకు సిద్ధమే. దీనికి సంబంధించిన బాధ్యతలను ట్రేడ్ కమిషనర్ మారోస్ సెఫ్కోవిక్ కు అప్పగించాను. వారు అమెరికాతో చర్చలు జరిపి మెరుగైన పరిష్కారం కనుగొంటారు" అని ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లెయెన్ వెల్లడించారు. సుంకాలు వ్యాపారానికి, వినియోగదారులకు చాలా నష్టదాయకమని ఆమె అభిప్రాయపడ్డారు. అమెరికా, ఐరోపాలో ధరలు పెరిగిపోతాయన్నారు. వినియోగదారులు, వ్యాపారులను రక్షించేందుకు ఈయూ కచ్చితంగా చర్యలు తీసుకోవాలన్నారు.
మరోవైపు యూకే కూడా అమెరికా చర్యలకు తగిన సమాధానం ఇవ్వాలని ఎదురుచూస్తోంది. ఆ దేశ వాణిజ్య మంత్రి జోనాథన్ రేనోల్డ్స్ స్పందిస్తూ.. తమ ఎదుట ఉన్న అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. ఇక ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ ఆల్బనీస్ అమెరికా నిర్ణయంపై స్పందిస్తూ నిరాశ వ్యక్తంచేశారు. ఇది పూర్తిగా అహేతుకమని వ్యాఖ్యానించారు. తాము మాత్రం ప్రతీకార సుంకాలు విధించమని వెల్లడించారు. అదే సమయంలో అమెరికా నుంచి మినహాయింపులు పొందేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే ఉక్కు, అల్యూమినియంపై 25శాతం సుంకాలను విధిస్తున్నామని ఫిబ్రవరిలో ట్రంప్ ప్రకటించారు. అవి నేటినుంచి అమల్లోకి వచ్చాయి. ఈ చర్యలను ది అమెరికన్ ఐరన్ అండ్ స్టీల్ ఇన్ స్టిట్యూట్ స్వాగతించింది. దేశీయంగా ఈ నిర్ణయంతో సరికొత్త ఉద్యోగాలు పుడతాయని పేర్కొంది.

# అత్యాధునిక సూపర్ రఫేల్ ఆవిష్కరణకు ఫ్రాన్స్ ప్లాన్..!



ఫ్రాన్స్ ఫ్రాన్స్ అత్యాధునిక ఫైటర్ జెట్ ఆవిష్కరణకు రంగం సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం వాడుతున్న రఫేల్ విమానాల్లో అత్యంత శక్తిమంతమైన వెర్షన్ ఎఫ్5ను తీసుకురావాలని భావిస్తోంది. దీనిని సూపర్ రఫేల్ అని కూడా వ్యవహరిస్తారు. గగనతల యుద్ధాన్ని ఇది పూర్తిగా మార్చేస్తుందని ఆ దేశం చెబుతోంది. ఆ విమాన నిర్మాణ సంస్థ డసో సీఈవో ఎరిక్ ట్రాప్పియర్ మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. రానున్న నెలల్లో ఫ్రాన్స్ ప్రభుత్వం నుంచి ఈ విమాన నిర్మాణ కాంట్రాక్టు లభించవచ్చని వెల్లడించారు. 2030 నాటికి ఈ జెట్ ఫ్రాన్స్ వాయు సేనలో చేరనుంది. ఈ విమానాలు స్క్రామ్ జెట్ హైపర్సోనిక్ క్షిపణులను తీసుకెళ్లే ట్లు డిజైన్ చేయనున్నారని సమాచారం. న్యూక్లియర్ మిషన్లలో కూడా పాల్గొనేలా అత్యాధునిక కమ్యూనికేషన్లు, రాడార్లు, సెన్సర్లు దీనికి అమర్చనున్నారు. గతేడాది అక్టోబర్లో ఎఫ్5 వేరియంట్పై పనిమొదలు పెట్టినట్లు ఫ్రాన్స్ రక్షణ మంత్రి ప్రకటించారు. భారత్ కూడా ఇప్పటికే 36 రఫేల్ యుద్ధ విమానాలను వాయుసేనలో వినియోగిస్తోంది. ఇక నేవీ కోసం 26 యుద్ధ విమానాల కొనుగోలుకు చర్చలు జరుగుతున్నాయి. ఈ కాంట్రాక్టుపై త్వరలోనే సంతకాలు జరగొచ్చని నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె త్రిపాఠి ఇటీవల ఆశాభావం వ్యక్తం చేశారు.

# నేపాల్ గొడవల్లో యూపీ సీఎం

### సడన్‌గా ట్రెండ్ అవుతున్న యోగి

న్యూఢిల్లీ : పొరుగు దేశమైన నేపాల్లో యోగి ఆదిత్యనాథ్ గురించి తీవ్రంగా చర్చ నడుస్తోంది. దేశ రాజధాని ఖాట్మండు వీధుల్లోకి వేలాది మంది వచ్చి ఉత్తరప్రదేశ్ సీఎం చిత్రం ఉన్న పోస్టర్లను ప్రదర్శించారు. రాచరిక అనుకూల మాజీ రాజు జ్ఞానేంద్ర షా దేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో .. రాచరిక పాలనకు కావాలని కోరుతూ వేలాదిమంది రాజుతో పాటు యోగి చిత్రాన్ని ప్రదర్శిస్తూ గట్టిగా నినాదాలు చేశారు. దీంతో ఒక్కసారిగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి పేరు నేపాల్లో చర్చనీయాంశంగా మారింది.

**ర్యాలీలో యూపీ సీఎం పోస్టర్లు**

ఉత్తరప్రదేశ్ సరిహద్దులో ఉన్న నేపాల్ రాజధాని ఖాట్మండు వీధుల్లో వేలాది మంది యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పోస్టర్లతో ర్యాలీ నిర్వహించారు. రాచరిక పాలన, హిందూ దేశాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్రీయ ప్రజాతంత్ర పార్టీ (ఆర్పీపీ) నిర్వహించిన ర్యాలీలో మాజీ రాజు జ్ఞానేంద్ర షాతో పాటు యోగి ఆదిత్యనాథ్ పోస్టర్లను కూడా ప్రదర్శించారు. అయితే, నేపాల్ రాజకీయాలకూ, యూపీ సీఎంకూ ఏంటి సంబంధం అని ఆలోచిస్తున్నారా.. నేపాల్ను మళ్ళీ హిందూ దేశంగా మార్చాలని జ్ఞానేంద్ర షా చాలా కాలంగా ప్రయత్నిస్తూ వస్తున్నారు. అందులో భాగంగా ఆయన వివిధ ప్రాంతాల్లో ప్రచారం చేస్తూ వస్తున్నారు. ఈ ఏడాది జనవరిలో భారత్ను సందర్శించిన సమయంలో యూపీ సీఎంతో భేటీ అయ్యి ప్రత్యేకంగా ముచ్చటించారు. దీని తర్వాత రాచరిక పాలనకు యోగి తన పూర్తి మద్ధతు ప్రకటించారు.





**రాచరిక పాలన కోసం ర్యాలీ**

నేపాల్ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఇక్కడ పెద్ద సంఖ్యలో ప్రజలు రోడ్లపైకి వచ్చి హిందూ రాచరికానికి అనుకూలంగా ర్యాలీలు నిర్వహిస్తున్నారు. 2006లో చైనా అనుకూల మావోయిస్టు ఉద్యమం రాజు జ్ఞానేంద్ర పాలనకు ముగింపు పలికింది. అప్పటి నుంచి నేపాల్లో వామపక్షాలు పాలిస్తూ వస్తున్నాయి. పుష్పకమల్ దహల్ ప్రచండ తర్వాత కే.పీ.శర్మ ఓలి అధ్యక్ష బాధ్యతలను స్వీకరించారు. అయితే, తాజాగా రాచరికం తిరిగి రావాలని కోరుకునే వారి సంఖ్య అధికమవుతోంది. ఇటీవల మాజీ రాజు జ్ఞానేంద్ర షా పోఖారా నుండి ఖాట్మండు త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి బయటకు రాగానే షా మద్దతుదారులు అక్కడ భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ ర్యాలీలోనే కొంతమంది యువకులు రాజా జ్ఞానేంద్ర షాతో పాటు యోగి ఆదిత్యనాథ్, జాతీయ జెండా పోస్టర్లను చేత పట్టి మోటార్ సైకిళ్లపై ర్యాలీగా వెళ్లారు. ఇదిలా ఉంటే, యూపీ సీఎం యోగి ఫోటో ర్యాలీలో ప్రదర్శించడాన్ని ప్రధాన మంత్రి కేపీ ఓలి తప్పుపట్టారు.

# అమెరికా ఒత్తిడికి లొంగిన ఉక్రెయిన్..

### యుద్ధం ఆపడం ఇక రష్యా చేతుల్లో

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపు ప్రయత్నాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. అమెరికా ప్రతిపాదించిన 30 రోజుల కాల్పుల విరమణ ఒప్పందానికి ఉక్రెయిన్ అంగీకరించింది. ఇక ఈ ఒప్పందాన్ని రష్యా అంగీకరించాల్సి ఉంది. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ ఒప్పందానికి అంగీకరిస్తారని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో ఈ మేరకు మాట్లాడిన ట్రంప్.. "ఈ యుద్ధం కారణంగా అనేక మంది ప్రజలు చనిపోతున్నారు. దీన్ని ముగించడానికి కాల్పుల విరమణ చాలా ముఖ్యం." అని అన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో మరోసారి చర్చలు జరపడానికి ఆయనను ట్రంప్ వైట్ హౌస్ కు ఆహ్వానించనున్నారని సమాచారం. ఇటీవల, సౌదీ అరేబియాలోని జెద్దా నగరంలోలో అమెరికా, ఉక్రెయిన్ ప్రతినిధులు చర్చలు జరిపారు. ఈ చర్చల్లో 30 రోజుల కాల్పుల విరమణ ఒప్పందాన్ని అమెరికా ప్రతిపాదించగా.. ఉక్రెయిన్ అంగీకరించింది. ఇక, ఈ ఒప్పందాన్ని రష్యాకు అంగీకరింపజేయడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. ఇంతకుముందు యుద్ధం ఆపేయాలని ఉక్రెయిన్ ని అమెరికా కోరగా అందుకు ఉక్రెయిన్ అధ్యక్షుడు షరతులు విధించారు. దీంతో ఆగ్రహించిన అమెరికా.. యుద్ధంలో ఉక్రయెన్ కు అందే సాయాన్ని నిలిపివేసింది. నిఘా, శాటిలైట్ సాయం కట్ చేసేసింది. ఇప్పుడు ఉక్రెయిన్ కాల్పులు విరమణ అంగీకరించడంతో అమెరికా సైనిక సహాయం, నిఘా భాగస్వామ్యంపై ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది.
ఉక్రెయిన్ ప్రతినిధుల ప్రకారం.. ఈ చర్చలు నిర్మాణాత్మక ప్రారంభానికి నాంది పలికాయి. ట్రంప్, జెలెన్ స్కీ మధ్య జరిగిన వాగ్వాదం తర్వాత ఈ చర్చలు



పెద్ద ఉపశమనాన్ని తెచ్చాయని సమావేశంలో పాల్గొన్న ఉక్రెయిన్ ప్రతినిధి ఆండ్రీయ్ యెర్మాక్ పేర్కొన్నారు. ఈ చర్చల్లో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో, జాతీయ భద్రతా సలహాదారు మైక్ వాల్జ్ కూడా పాల్గొన్నారు. 2014 తర్వాత రష్యా ఆక్రమించుకున్న భూమిపై ఉక్రెయిన్ ఆశలు వదులుకోవాల్సిందేనని అమెరికా విదేశాంగ మంత్రి రుబియో స్పష్టం చేశారు. మరోవైపు, ఉక్రెయిన్ మంగళవారం రష్యాపై అతిపెద్ద డ్రోన్ దాడి చేసింది. రష్యాలోని 10 ప్రాంతాలపై 337 డ్రోన్లను ప్రయోగించినట్లు తెలిసింది. రష్యా మిలిటరీ ఈ డ్రోన్లను కూల్చివేసిందని ప్రకటించింది. ఈ దాడిలో ఒకరు మరణించగా, అనేక మంది గాయపడ్డారు. ఈ దాడి జెడ్డాలో చర్చలు ప్రారంభించడానికి కొద్ది గంటల ముందు జరిగింది, ఇది గమనార్హం.
రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మూడేళ్లుగా కొనసాగుతోంది. ఈ యుద్ధాన్ని ముగించడానికి అమెరికా, ఇతర దేశాలు శాంతి ప్రయత్నాలు చేస్తున్నాయి. కాల్పుల విరమణ ఒప్పందం ఈ ప్రయత్నాలలో ఒక ముఖ్యమైన అంశం. ఇక, రష్యా ఈ ఒప్పందాన్ని అంగీకరిస్తుందో లేదో అనేది ఇప్పటికీ అనిశ్చితంగా ఉంది.



## ఫీజు పోరు అని పేరు పెట్టి.. యువత పోరుగా మార్చారు

● ఏ అంశంపై పోరాడుతున్నారో వైసీపీకే స్పష్టత లేదు ● ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వారే పెట్టి వారే ధర్నాలు చేస్తున్నారు ● శాసనమండలిలో నారా లోకేష్ ధ్వజం

అమరావతి: వైసీపీనే ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు పెట్టి.. ఇప్పుడు వారే ధర్నాలు చేస్తున్నారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు. శాసనమండలిలో ఉద్యోగాల కల్పన, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లింపుల అంశంపై వైసీపీ సభ్యులు వాయిదా తీర్మానానికి పట్టుబట్టారు. మండలి ఛైర్మన్ వాయిదా తీర్మానాన్ని తిరస్కరించారు. దీంతో వైసీపీ సభ్యులు ప్రశ్నోత్తరాలను అడ్డుకున్నారు. దీనిపై మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ.. అన్ని విషయాలపై చర్చకు సిద్ధం. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు, ఉద్యోగాలు, ఉపాధి కల్పనపైనా చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గత ప్రభుత్వ బకాయిలపైనా చర్చకు సిద్ధంగా ఉన్నాం. ఫీజు పోరు అని పేరు పెట్టి.. యువత పోరుగా పేరు మార్చడం వింతంగా ఉంది. బయట నవ్వుకుంటున్నారు. ఏ విషయంపై పోరాడుతున్నారో వైసీపీకి స్పష్టత లేదు. ఒక పెద్దాయన నాతో చెప్పాడు.. ఓ వ్యక్తిని హిందూపూర్ కోర్టుకు తీసుకెళ్లగా జడ్జి ముందు బోరున ఏడ్చాడు.
నాకు తల్లిదండ్రులు లేరు, నాకు అన్యాయం జరుగుతోంది, నన్ను క్షమించండి అని వేడుకున్నాడు. ఎందుకు అమాయకుడిని తీసుకువచ్చి ఇబ్బందులు పెడుతున్నారని జడ్జి పోలీసులను అడిగారు. అప్పుడు తల్లిదండ్రులను చంపింది ఇతనే అని పోలీసులు చెబుతారు. జగన్ రెడ్డి తీరు కూడా ఇదేవిధంగా ఉంది. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వారే పెట్టి.. వారే ధర్నాలు చేస్తారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రూ.4,271 కోట్లు పెట్టి వారే ధర్నా చేస్తారు. కరెంట్ ఛార్జీలు వారే పెంచి వారే ధర్నా చేస్తారు. ఎందుకు ఫీజు రీయింబర్స్ మెంట్ రూ.4,271 కోట్లు బకాయిలు పెట్టారో సమాధానం చెప్పాలి. దీనిపై చర్చకు సిద్ధం. స్వల్పకాలిక చర్చ కూడా ఉంది. అన్ని అంశాలు చర్చిద్దాం. వైసీపీ హయాంలో ఎన్ని ఉద్యోగాలు పోయాయో చర్చిద్దామన్నారు. వైసీపీ సభ్యులు నిరసనకు దిగడంతో మండలి ఛైర్మన్ సభను పది నిమిషాల పాటు వాయిదా వేశారు.

# ఈనెల 17 నుండి ఏప్రిల్ 1 వరకూ 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు


● ఉ.9.30 గం.ల నుండి మధ్యాహ్నం 12.45గం.ల వరకూ పరీక్షలు ● 3వేల 450 పరీక్షా కేంద్రాలు- హాజరుకానున్న 6లక్షల 19వేల 275 మంది విద్యార్థులు ● పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ కింద నిషేధాజ్ఞలు ● పరీకా కేంద్రాల పరిధిలో జిరాక్సు,నెట్ సెంటర్లను మూసి ఉంచాలి ● ఫేక్ న్యూస్,వదంతులు వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి ● రాష్ట్ర స్థాయిలో 08662974540 నంబరు కంట్రోల్ రూమ్ ఏర్పాటు ● చీఫ్ సూపరింటిండెంట్ తప్ప ఎవరి మొబైల్ ఫోన్ పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించొద్దు ● జిల్లా కలెక్టర్లు,ఎస్పిల స్థాయిలో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించాలి ● ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్



అమరావతి,12 మార్చి:రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 17వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకూ నిర్వహించే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేని రీతిలో సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలక్టర్లు,ఎస్పిలు,విద్యా తదితర శాఖల అధికారులను ఆదేశించారు.పదవ తరగతి పరీక్షలపై బుధవారం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలక్టర్లు, ఎస్పిలతో వీడియో సమావేశం ద్వారా సన్నాహక ఏర్పాట్లపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.చీఫ్ సూపరింటిండెంట్ మినహా ఎవరి మొబైల్ ఫోన్ ను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరాదని స్పష్టం చేశారు.ఎవరైనా మొబైల్ ఫోన్లు తీసుకువస్తే వాటిని పరీక్షా కేంద్రాల ప్రధాన గేటువద్దే వాటిని సేకరించి భద్రపర్చి పరీక్ష అనంతరం వాటిని తిరిగి అప్పగించాలన్నారు.పరీక్షలు జరిగే రోజుల్లో పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ కింద నిషేధాజ్ఞలు విధించాలని చెప్పారు.అదే విధంగా పరీక్షా కేంద్రాల పరిధిలోని జిరాక్సు,నెట్ సెంటర్లన్నీ మూసి ఉంచేలా తగిన చర్యలు తీసుకోవాలని కలక్టర్లను సిఎస్ విజయానంద్ ఆదేశించారు.
పరీక్షలు జరిగే సమయంలో వివిధ సోషల్ మీడియా సహా ఇతర ప్రసార మాధ్యమాల్లో పేపరు లీకు వంటి వదంతులు లేదా ఫేక్ న్యూస్ వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ విజయానంద్ స్పష్టం చేశారు.ఎక్కడైనా అలాంటివి వ్యాప్తి జరిగితే వెంటనే విచారణ చేసి తగిన స్పష్టత ఇవ్వాలని నకిలీ వార్తలు ప్రసారం చేసినట్టు తేలితే అలాంటి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇటీవల బిఇడి పరీక్షల నిర్వహణ సమయంలో పేపర్ లీక్ వంటి వదంతులు వచ్చాయని కావున అలాంటి వాటిపై పూర్తి అప్రమత్తంగా ఉండి పరీక్షల సజావుగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలక్టర్లు,ఎస్పిలను ఆదేశించారు.రానున్న10వ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించేలా వెంటనే జిల్లా కలక్టర్,ఎస్పిల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అధికారులతో కోఆర్డినేషన్ కమిటీ సమావేశాలు నిర్వహించుకోవాలని చెప్పారు.సెన్సిటివ్ పరీక్షా కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలక్టర్లను సిఎస్ విజయానంద్ ఆదేశించారు.
అంతకు ముందు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి.విజయ రామరాజు 10వ తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ మొత్తం 3వేల 450 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా వాటిలో 163 సెన్సిటివ్ పరీక్షా కేంద్రాలుగా గుర్తించి అక్కడ ప్రత్యేకమైన సిసిటివి కెమెరా సర్వైలెన్స్ ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు.10వ తరగతి పరీక్షలకు మొత్తం 6లక్షల 19వేల 275 మంది విద్యార్థులు హాజరు కానుండగా వారిలో 3లక్షల 15వేల 697 మంది బాలురు,3లక్షల 3వేల 578 మంది బాలికలు హాజరు కానున్నారని తెలిపారు.కర్నూల్,అనంతపురం,ప్రకాశం జిల్లాల్లో ఎక్కువ మంది విద్యార్థులు హాజరు కానున్నట్టు చెప్పారు.పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 156 ఫ్లైయింగ్ స్క్వాడ్స్,682 సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని అన్నారు.అలాగే ప్రతి జిల్లాకు ప్రత్యేక నోడలు అధికారులను నియమించామని తెలిపారు.రాష్ట్ర స్థాయిలో 08662974540 నంబరుతో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని జిల్లాల్లో కూడా ప్రత్యేక కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని కలక్టర్లకు సూచించారు.పరీక్షల నిర్వహణకు సంబంధించిన కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ ను ఇప్పటికే జిల్లాలకు పంపడం జరిగిందని అన్నారు.వేసవి దృష్ట్యా అన్ని పరీక్షా కేంద్రాల్లో తగిన తాగునీటి సౌకర్యం కల్పించాలని,ప్రతి కేంద్రంలో ప్రథమ చికిత్స వంటి సేవలకు ఒక ఎఎన్ఎంను అందుబాటులో ఉంచాలని సూచించారు.పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరాకు ఉండేలా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు.అదే విధంగా మార్చి 17 నుండి 28 వరకూ 10వ తరగతి(ఏపెన్ స్కూల్)పబ్లిక్ పరీక్షలు ప్రతి రోజు ఉ.9.30 గం.ల నుండి మధ్యాహ్నం 12.30గం.ల వరకూ జరగనున్నాయని ఈపరీక్షలకు 30వేల 334 మంది విద్యార్థులు హాజరు కానున్నారని డైరెక్టర్ విజయ రామరాజు చెప్పారు.ఈపరీక్షలను కూడా 471 రెగ్యులర్ పరీక్షా కేంద్రాల్లోనే నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు వివరించారు.రానున్న పరీక్షలను సక్రమంగా సజావుగా నిర్వహించేందుకు వీలుగా అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నట్టు విజయ రామరాజు వివరించారు. ఈసమావేశంలో సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా,సిసిఎల్ఏ జి.జయలక్ష్మి,పలువురు విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.అలాగే జిల్లా కలక్టర్లు,ఎస్పిలు,జెసిలు,డిఇఓలు,సంబంధిత శాఖల అధికారులు ఈసమావేశంలో వర్చువల్ గా పాల్గొన్నారు.

# గ్రానైట్ వ్యాపారుల సమస్యలను పరిష్కరిస్తాం

### రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తాడిపత్రి నియోజకవర్గ ఎమ్మెల్యే జేసీ అశ్మిత్ రెడ్డి నేతృత్వంలోని గ్రానైట్ వ్యాపారుల బృందం నేడు సచివాలయంలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కార్యాలయంలో కలిసి గ్రానైట్ పరిశ్రమల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలపై విన్నవించారు. విద్యుత్ ఛార్జీల తగ్గింపు, రాయల్టీ ఫీజు, సహా వివిధ రకాల పన్నులను తగ్గించాలని లేదంటే రాష్ట్రంలో ఈ రంగం మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని మంత్రికి విజ్ఞప్తి చేశారు. తమ సమస్యలను యం యస్ యం ఈ మంత్రి హోదాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేబినెట్ సహచరుల దృష్టికి తీసుకువెళ్ళి తమను ఆదుకోవాలని వారు కోరారు. వారి సమస్యలను సావధానంగా విన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గ్రానైట్ వ్యాపారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, ఈ విషయాన్ని క్యాబినెట్ దృష్టికి తీసుకెళ్ళి గ్రానైట్ వ్యాపారుల సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# జూన్ నాటికి 3 లక్షల గృహాలను ప్రారంభించేందుకు చర్యలు

● పిఎంఎవై 1.0 పథకం గడువు మరో ఏడాది పాటు పొడిగింపు ● ఎస్సీ,ఎస్టీ,పివిటిజి,బిసీ గృహ లబ్ధిదారులకు అదనపు సాయం ● గృహ నిర్మాణ లబ్ధిదారులకు సకాలంలో మెటీరియల్ సరఫరాకు కృషి ● మంత్రి కొలుసు పార్థసారథి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో వచ్చే జూన్ నెలాఖరులోగా 3 లక్షల గృహాల నిర్మాణాలను పూర్తి చేసి ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖామాత్యులు కొలుసు పార్థసారథి వెల్లడించారు. ఈమేరకు బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ 2019-24 మధ్య కాలంలో రాష్ట్రానికి మొత్తం 18.04 లక్షల గృహాలు మంజూరైతే గత ప్రభుత్వం కేవలం 5.87 లక్షల గృహాలను మాత్రమే పూర్తి చేసి, 12.20 లక్షల గృహ నిర్మాణాలను అసంపూర్తిగా విడిచిపెట్టేసిందని పేర్కొన్నారు.
అదే విధంగా 2014-19 మధ్య కాలంలో తమ ప్రభుత్వం ఎస్సీ గృహ నిర్మాణ లబ్ధిదారులకు రూ.50,000, ఎస్టీలకు రూ.75,000 అదనపు ఆర్థిక సాయం అందించేదని, కానీ గత ప్రభుత్వం ఈ అదనపు సాయాన్ని రద్దు చేయడమే గాక యూనిట్ విలువను రూ.1.80 లక్షలకు తగ్గించేసిందన్నారు.
ఈ మొత్తంలో కేవలం రూ.30,000 మాత్రమే గత ప్రభుత్వం అందజేయడం జరిగిందని తెలిపారు. గృహ నిర్మాణానికి కేటాయించిన నిధులను కూడా గత ప్రభుత్వం అస్తవ్యస్త విధానాలతో వేరే పథకాలకు మళ్లించడంతో రాష్ట్రంలో గృహ నిర్మాణ పథకాలు పూర్తిగా కుంటు పడ్డాయని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు.
అయితే గతంలో తమ పభుత్వం అందించిన అదనపు సాయాన్ని తిరిగి పునరుద్ధరిస్తూ ఈ నెల 10 వ తేదీన ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయడం జరిగిందన్నారు. ఈ ఉత్తర్వుల మేరకు ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ.50 వేలు, ఎస్టీ లబ్ధిదారులకు రూ.75 వేలు మరియు పివిటీజీలకు రూ.1.00 లక్షల అదనపు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. పిఎమ్ఏవై (అర్బన్) బిఎల్సీ-1.0, పిఎమ్ఏవై (గ్రామీణ్) -1.0 మరియు పి.ఎం.జన్మన్ పథకాల క్రింద ఇప్పటికే గృహాలను మంజూరు చేయబడిన దాదావు 5,98,710 లబ్ధిదారులకు ఈ అదనపు ఆర్థిక సహాయం వర్తిస్తుందన్నారు. వీరిలో 1,57,383 మంది ఎస్సీలు, 45,766 మంది ఎస్టీలు, 3,73,204 మంది బీసీలు మరియు 22,357 లబ్ధిదారులు ఉన్నట్లు ఆయన తెలిపారు.

# రీ సర్వేలో తలెత్తిన సమస్యలను పరిష్కరించాం



● జాయింట్ ఎల్పీఎమ్ ల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు ● భూముల రిజిస్ట్రేషన్లకు ఎటువంటి ఇబ్బందుల్లేవు ● శాసనసభలో రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : :గత ప్రభుత్వ కాలంలో జరిపిన రీ సర్వేలో తలెత్తిన సమస్యలను దాదావు 98 శాతం పైగా పరిష్కరించామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. జాయింట్ ఎల్పీఎమ్ లలో ఏర్పడిన సమస్య కారణంగా భూ యజమానులు భూములు మ్యుటేషన్ చేసుకునేందుకు ఇబ్బందులు ఏర్పడ్డాయని, గత ప్రభుత్వం శాస్త్రీయంగా రీ సర్వే ప్రాజెక్ట్ ను అమలు చేయకపోవడం వలనే ఈ సమస్యలు తలెత్తాయని చెప్పారు. మంగళవారం శాసనసభలో రీ సర్వేలో తలెత్తిన సమస్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి అనగాని సత్యప్రసాద్ సమాధాన మిచ్చారు. జాయింట్ ఎల్పీఎమ్ లలో సమస్యలు ఉత్పన్నమయ్యాయని చెప్పారు. ఒకే ఎల్పీఎమ్ లో వేర్వేరు భూ యజమానులు ఉండడంతో వారిని వ్యక్తిగత ల్యాండ్ పార్సిల్స్ గా సబ్ డివిజన్ చేసేంత వరకు వారు తమ ఆస్తులను మ్యుటేషన్ లేదా రిజిస్ట్రేషన్ చేయించడానికి ఇబ్బంది ఏర్పడిందన్నారు. జాయింట్ ఎల్పీఎమ్ లను విడగొట్టి రిజిస్ట్రేషన్ కు అనుకూలంగా మార్చేందుకు గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆన్లైన్ సబ్ డివిజన్ సిటిజన్ సర్వీసులను ప్రవేశపెట్టామన్నారు. సబ్ డివిజన్ చేసుకునే భూ యజమానులకు 01.01.2025 నుండి ఆరు నెలల పాటు ఫీజు నుండి మినహాయింపు నిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. భూ యజమానులు ఇబ్బంది లేకుండా తమ భూములను సబ్ డివిజన్ చేయించుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. భూ యజమానుల కోరిక మేరకు సరిహద్దు తప్పులను సరిచేసేందుకు గాను బీఎస్ఓ 34 పేరా నెంబర్ 8 లో వీలు కల్పించబడిందన్నారు. ఇప్పటివరకు సబ్ డివిజన్ కోసం 85,571 దరఖాస్తులు రాగా 69,142 దరఖాస్తులను పరిష్కరించామన్నారు. ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చర్యల కారణంగా ప్రస్తుతం రైతులు, భూయజమానులు తమ భూములను రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు ఎటువంటి ఇబ్బందులు లేవని చెప్పారు.

**రీ సర్వే సమస్యల్లో 98 శాతం పరిష్కారం**


:గత ప్రభుత్వ కాలంలో 6688 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేశారని, కానీ ఆ రీ సర్వే అంతా తప్పుల తడకగా మారిందన్నారు. రీ సర్వేకు సంబంధించి భూ యజమానులకు ఎటువంటి నోటీసులు ఇవ్వలేదని, రీ సర్వే పూర్తయిన తర్వాత భూ యాజమానులు అభ్యంతరాలు తెలిపేందుకు 60 రోజులగా ఉన్న గడువును 21 రోజులకు కుదించారన్నారు. నిబంధనల ప్రకారం కాకుండా సరిహద్దు రాళ్లపైన తమ బొమ్మలు వేసుకోవాలనే పిచ్చితో హడావిడిగా రీ సర్వే చేశారన్నారు. పాస్ పుస్తకాలపైన తన బొమ్మలు వేసుకోవాలనే పిచ్చి తప్ప రీ సర్వేను సక్రమంగా చేయాలనే ఆలోచన అప్పటి జగన్ రెడ్డి ప్రభుత్వానికి లేదన్నారు. దీంతో భూ విస్తీర్ణం, సరిహద్దు, పేర్లు దిద్దుబాటు, భూ వర్గీకరణ సమస్యలపైన భూ యజమానులు అసంతృప్తివ్యక్తం చేశారన్నారు. వీటన్నింటీని సరి చేసేందుకు కూటమి ప్రభుత్వం రీసర్వే పూర్తయిన అన్ని గ్రామాల్లోనూ గ్రామ సభలు నిర్వహించి అర్జీలు స్వీకరించిందని చెప్పారు. వీటికి సంబంధించి దాదావు 2,79,712 అర్జీలు రాగా 2,73,296 అర్జీలను అంటే దాదావు 98 శాతం అర్జీలను పరిష్కరించామన్నారు.

**పకడ్బందీగా రీ సర్వే తిరిగి ప్రారంభం :**

జనవరి 20వ తేదీన తమ ప్రభుత్వం భూముల రీ సర్వేను తిరిగి ప్రారంభించిందని, అయితే ఈసారి ప్రతి మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ గా ఎన్నుకొని రీ సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామాన్ని బ్లాకులుగా విభజించి, ప్రతి బ్లాక్ కు అధికారులను కేటాయించి రోజుకు 20 ఎకరాల మేరకే రీ సర్వే చేయిస్తున్నామని చెప్పారు. రీ సర్వే చేసే ముందు ఆ భూమికి సరిహద్దులో ఉన్న భూ యజమానులందరికీ నోటీసులు ఇచ్చి వారి సమక్షంలోనే రీ సర్వే చేస్తున్నారని చెప్పారు. ఒక బ్లాక్ లో ఉన్న భూ యజమానులందరికీ వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసి అందరికీ ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందజేస్తున్నామని చెప్పారు. స్థానికంగా నివాసముండని భూ యజమానుల విషయంలో వాట్సాప్ కాల్ లేదా వీడియో మెసేజ్ ద్వారా వారికి సమాచారాన్ని పంపి వారి సమ్మతి తీసుకోవడం మరియు సర్వే సమయంలో వారి ప్రతినిధిని నియమించుకునే అవకాశాన్ని కల్పించడం జరుగుతుంది.

# చెప్పుడు మాటలు వినటం జగన్‌కు నష్టం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: కూటమి ప్రభుత్వం ఇప్పటికే అక్రమాలకు పాల్పడిన వైసీపీ నేతల పైన వరుసగా కేసులు నమోదు చేస్తోంది. కాకినాడ పోర్టు అక్రమాల కేసు విచారణలో సీఐడీ ఎదుట హాజరైన సాయిరెడ్డి అనేక అంశాలను ప్రస్తావించారు. జగన్ కోటరీ కారణంగానే తాను బయటకు వచ్చానని చెప్పారు. జగన్ చెప్పుడు మాటలు విని నష్ట పోతున్నారని వ్యాఖ్యానించారు.
పోర్టు అక్రమాలు.. లిక్కర్ స్కాం పైన సాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయంగా సంచలనంగా మారాయి. కోటరీదే బాధ్యత కాకినాడ సీపోర్టు ప్రైవేటు లిమిటెడ్ అధిపతి కేవీ రావు నుంచి అక్రమంగా వాటాలను బదిలీ చేసు కున్నారన్న ఆరోపణలపై విజయసాయిరెడ్డి సీఐడీ విచారణకు హాజరయ్యారు. అరబిందో సంస్థ నుంచి కేవీ రావుకు దాదావు రూ.500 కోట్లు బదిలీ అయిన విషయంపై ప్రశ్నించారు. ఆ విషయం నాకు సంబంధం లేదని, అసలు నిధులు బదిలీ అయిన సంగతి కూడా తెలియదని వివరించిన ట్లు సాయిరెడ్డి చెప్పుకొచ్చారు. విక్రాంత్ రెడ్డి గురించి అడిగితే సుబ్బారెడ్డి కుమారుడిగా తెలుసని చెప్పానన్నారు. కాగా, తనకు కేవీ రావు అంటే ఇష్టం ఉండదని.. సుబ్బారెడ్డి అమెరికా వెళ్లినప్పుడు కేవీ రావు ఇంట్లోనే ఉండేవారని సాయిరెడ్డి కీలక అంశాలను ప్రస్తావించారు. కాకినాడ పోర్టు వ్యవహారం లో జగన్ కు సంబంధం లేదని సాయిరెడ్డి చెప్పారు. తనను ఉద్దేశ పూర్వకంగా ఒక అధికారి ఈ కేసులో ఇరికించారని చెప్పుకొచ్చారు. అరబిందో నుంచి వాటాల బదిలీ పై ప్రశ్నించారని తెలిపారు. తన కుమార్తెను వారి ఇంటికి పంపించానే తప్ప, తనకు అరబిందో వాళ్లకు ఆర్థిక సంబంధాలు లేవని స్పష్టం చేసారు. ఇక, వైసీపీలో తాను జగన్ కోటరీ కారణంగానే బటయకు వచ్చినట్లు



వెల్లడించారు. జగన్మనసులో స్థానం లేదని తెలిశాక తన మనసు విరిగి పోయిందన్నారు. అందుకే పార్టీ నుంచి వెళ్లిపోతున్నానని జగన్కు చెప్పానన్నారు. జగన్ కు ఎవరినైనా పరిచయం చేయాలనుకుంటే, ముందుగా కోటరీకి లాభం చేకూర్చాల్సి ఉంటుందని విజయసాయిరెడ్డి ఆరోపించారు.

# జయకేతనం పేరిట జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ



● సభకు నామకరణం చేసిన పవన్ కళ్యాణ్ ● సభాప్రాంగణంలో మూడు ముఖద్వారాలకు మహానుభావుల పేర్లు ● పిఠాపురం నియోజకవర్గం చిత్రాడలో రేపు మధ్యాహ్నం 3గంటలకు సభ ● సభా వేదిక నుంచి యువత, రైతు, మహిళా ప్రతినిధులకు మాట్లాడే అవకాశం ● ఆంధ్ర, తెలంగాణాలతో పాటు మిగతా రాష్ట్రాల నుంచి జనసైనికులు, వీరమహిళలు రాక.. ● లక్షలాది జనం అంచనాలతో సభ ఏర్పాట్లు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ పిఠావురం నియోజకవర్గం చిత్రాడ వద్ద 14న (శుక్రవారం) జరగనున్న సంగతి తెలిసిందే. ఈ సభకు 'జయకేతనం' అని జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ బుధవారం నామకరణం చేశారు. ఈ విషయాన్ని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. పిఠావురం నియోజకవర్గంలోని చిత్రాడ వద్ద జనసేన పార్టీ నిర్వహిస్తున్న జయకేతనం సభ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోనుంది. ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి జనసైనికులు, వీర మహిళలు తరలిరానున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా జనసైనికులు, ముఖ్యంగా తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడుల నుంచి సైతం పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నట్లు పార్టీ అధిష్టానవర్గాలు వెల్లడించాయి. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జరిగే ఈ సభ స్థానిక చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టేలా జరగనుంది.

ముఖద్వారాలకు ముగ్గురు పేర్లు

పిఠావురం ప్రాంతానికి విశేష సేవలందించిన మహానుభావులను స్మరించుకునే విధంగా సభాప్రాంగణంలోని మూడు ముఖద్వారాలకు ముగ్గురు పేర్లు పెట్టారు. తొలి ద్వారానికి పిఠావురం మహారాజు రాజా సూర్యరావు బహదూర్ పేరు పెట్టారు. ఆయన విద్యాభివృద్ధికి, సేవా కార్యక్రమాలకు ఎనలేని కృషి చేసిన చరిత్ర ఉంది. రెండో ముఖ ద్వారానికి అన్నసమర్పణతో పేరొందిన మహనీయురాలు డొక్కా సీతమ్మ పేరు పెట్టారు. ఇక మూడో ద్వారానికి విద్యాసంస్థలు స్థాపించి చరిత్ర సృష్టించిన మల్లాది సత్యలింగం నాయకర్ పేరు పెట్టడం జరిగింది. ఈ ముగ్గురు మహానుభావులు ఆయా ప్రాంతాలకు చేసిన సేవలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తిని భావితరాలకు అందించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ అధిష్టానం పేర్కొంది.
జయకేతనం పేరిట సభ:భారతదేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు జనసేనకు అఖండ విజయాన్ని అందించారని.. పోటీ చేసిన ప్రతి స్థానంలో జనసేన విజయం సాధించిందని, ఇది జనసైనికులు, వీర మహిళలు, నాయకుల నిస్వార్థ సేవలకు ఫలితమని.. అందుకే జయకేతనం అని సభకు పేరు పెట్టారు. ఈ విజయాన్ని వురస్కరించుకుని, పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలువుతూ, పిఠావురం ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసేందుకు ఈ సభను నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ సీనియర్ నేత, మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

భాష, యాస, సంస్కృతిని ప్రతిబింబించేలా

మధ్యాహ్నం 3 గంటలకు మొదలయ్యే ఈ సభ దాదావు ఐదు గంటలపాటు సాగనున్నది. మన భాష, యాస, సంస్కృతిని ప్రతిబింబించేలా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు ఉంటుంది. ఇతర రాష్ట్రాల నుంచి భారీగా. సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి ప్రణాళికబద్ధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. సభకు ఏపీ, తెలంగాణ నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు తరలిరానున్నారు. వారికి ఎటువంటి ఇక్కట్లు ఎదురుకాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా తిరుగు ప్రయాణంలో భోజనానికి ఇబ్బంది కలకుండా ముఖ్యమైన నాలుగు రహదారుల్లో భోజన వసతులు ఏర్పాటు చేస్తున్నారు. యువతకు ప్రత్యేకంగా ఆహ్వానం:ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సభలో యువతకు మాట్లాడే అవకాశం కల్పించాలని పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశించారు. అందుకు అనుగుణంగా పార్టీ అధిష్టానం ప్రణాళిక రూపొందిస్తుంది. అదే విధంగా రైతు, మహిళా ప్రతినిధులు మాట్లాడతారు. కూటమి ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై జనసేన నాయకులు మాట్లాడతారు. పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, అభివృద్ధి కార్యక్రమాలపై జనసేనాని పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేయనున్నారు.
75 సీసీ కెమెరాలతో నిఘా..:ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ కళ్యాణ్ ఈ సభకు హాజరవుతున్నందున ఆయన భద్రతాపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పోలీస్ డిపార్టుమెంట్ తీసుకుంటుంది. పార్టీ పరంగా కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందుకోసం 75 సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నారు. బందోబస్తు విషయంలో ఎక్కడా పొరపాట్లు జరగకుండా పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడుతున్నారు.


## తెలంగాణ ప్రభుత్వము

### రెవిన్యూ (భూ సేకరణ) శాఖ

(నియమం (1) యొక్క నియమం -19ప్రకారం)
మరియు సెక్షన్ - 11(1) యొక్క చట్టం -30/2013)
కలెక్టర్ /జాయింట్ కలెక్టర్ / స్పెషల్ కలెక్టర్ (భూ సేకరణ) / స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ సేకరణ)

గెజిట్ నెం.13/2025 తేది :04-03-2025
నెం .జి/193-1/2025 తేది :04-03-2025
నెం: ఎఫ్/773/2025 తేది :03-03-2025

**ఫారం. 6**

**ప్రాథమిక ప్రకటన**

ప్రజా ప్రయోజనము నిమిత్తం అనగా **నారాయణపేట కొండంగల్ లిఫ్ట్ ఇరిగేషన్** నిర్మాణంలో భాగంగా ప్రేసర్ మెయిన్ నిర్మాణం కొరకు నారాయణపేట జిల్లా, నారాయణపేట మండలం, **పేరపళ్ల** గ్రామం పరిధిలో మొత్తం **ఎ.14.22 గుంటలు** భూమి అవసరమై ఉన్నదని తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్ నారాయణపేట వారు భావించు చున్నారు.
అందువలన పై తెలిపిన సదరు ప్రాజెక్టు కొరకు **నారాయణపేట** జిల్లా, **నారాయణపేట** మండలం, పేరపళ్ల గ్రామం యొక్క మొత్తం **ఎ.14.22 గుంటలు** విస్తీర్ణం గల భూమి ఈ దిగువ తెలిసిన విధంగా వివరణాత్మక వివరం ప్రకారం స్వాధీనత కొరకు ప్రతిపాదించడమైనదని తెలుపడమైనది.

| క్ర.సంఖ్య | సర్వే నెం. | భూస్వభావం | భూమి రకం | భూసేకరణ క్రింద తీసుకోబడిన విస్తీర్ణం | ఆసక్తి గల వ్యక్తుల పేర్లు | సరిహద్దులు: ఉత్తరం | తూర్పు | పడమర | దక్షిణం | చెట్లు: రకం | సంఖ్య | నిర్మాణములు: రకం | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 14/ఆ | పట్టా | మెట్ట | 0.04 | బోయిని పద్మమ్మ భర్త భీమన్న | 14 | 14 | 14 | 14 | - | - | - | - |
| 2 | 14/అ | పట్టా | మెట్ట | 0.04 | బోయిని నాగమ్మ భర్త నారాయణ | 14 | 14 | 14 | 14 | - | - | - | - |
| 3 | 14/ఇ | పట్టా | మెట్ట | 0.04 | బోయిని జయమ్మ భర్త నారాయణ | 14 | 14 | 14 | 14 | - | - | - | - |
| 4 | 15/ఆ | పట్టా | మెట్ట | 0.04 | బోయిని పద్మమ్మ భర్త భీమన్న | 15 | 15 | 15 | 15 | | - | - | - |
| 5 | 15/అ | పట్టా | మెట్ట | 0.04 | బోయిని నాగమ్మ భర్త నారాయణ | 15 | 15 | 15 | 15 | | - | - | - |
| 6 | 15/ఇ | పట్టా | మెట్ట | 0.04 | బోయిని జయమ్మ భర్త నారాయణ | 15 | 15 | 15 | 15 | | - | - | - |
| 7 | 16/అ/ఆ/1 | పట్టా | మెట్ట | 0.02 | చింతకింది గోపాల్ తండ్రి భీమప్ప | 16 | 16 | 16 | 16 | 16 | మామిడి వేపశ్రీ గంధం | 1 3 1 | |
| 8 | 16/ఆ/అ/1 | పట్టా | మెట్ట | 0.02 | బ్రహ్మయ్య తండ్రి నరసప్ప | 16 | 16 | 16 | 16 | | | | |
| 9 | 16/ఆ/అ/2 | పట్టా | మెట్ట | 0.02 | శరణప్ప తండ్రి కిష్టప్ప | 16 | 16 | 16 | 16 | | | | |
| 10 | 16/ఆ/అ/3 | పట్టా | మెట్ట | 0.04 | మోహన్ చారి తండ్రి కాలప్ప | 16 | 16 | 16 | 16 | - | - | - | - |
| 11 | 16ఆ/ఆ1 | పట్టా | మెట్ట | 0.06 | కిష్టమ్మ భర్త అనంతయ్య | 16 | 16 | 16 | 16 | - | - | - | - |
| 12 | 17అ | పట్టా | మెట్ట | 0.14 | బర్ల నిర్మల భర్త జగదీష్ | 17 | 17 | 17 | 17 | - | - | - | - |
| 13 | 18/2/అ | పట్టా | మెట్ట | 0.14 | గడ్డం గోవర్ధన్ తండ్రి నర్సిములు | 18 | 18 | 18 | 18 | - | - | - | - |
| 14 | 18/2/అ/ఇ | పట్టా | మెట్ట | 0.14 | గడ్డ బాలమ్మ భర్త బసప్ప | 18 | 18 | 18 | 18 | - | - | - | - |
| 15 | 18/2/అ/ఆ | పట్టా | మెట్ట | 0.14 | గడ్డం కృష్ణయ్య తండ్రి నర్సిములు | 18 | 18 | 18 | 18 | - | - | - | - |
| 16 | 19/ఇ/1 | పట్టా | మెట్ట | 0.05 | చిన్న నర్సిములు తండ్రి హబన్న | 19 | 19 | 19 | 19 | చింత | - | - | - |
| 17 | 19/ఈ | పట్టా | మెట్ట | 0.06 | నర్సిములు తల్లి సుశీలమ్మ | 19 | 19 | 19 | 19 | - | - | - | - |
| 18 | 517/2/1 | పట్టా | మెట్ట | 0.13 | కొనింటి రామకిష్టప్ప తండ్రి సాయప్ప | 517 | 517 | 517 | 517 | - | - | - | - |
| 19 | 517/2/2 | పట్టా | మెట్ట | 0.13 | కొనింటి రాజు తండ్రి సాయప్ప | 517 | 517 | 517 | 517 | - | - | - | - |
| 20 | 517/ఆ/అ/1 | పట్టా | మెట్ట | 0.14 | పొట్ట బాలప్ప తండ్రి కిష్టప్ప | 518 | 518 | 518 | 518 | చింత | - | - | - |
| 21 | 518/అ/ఆ | పట్టా | మెట్ట | 0.14 | పొట్ట గజలప్ప తండ్రి ఆశప్ప | 518 | 518 | 518 | 518 | - | - | - | - |
| 22 | 518/ఆ/అ2 | పట్టా | మెట్ట | 0.14 | పొట్ట లాలప్ప తండ్రి కిష్టప్ప | 518 | 518 | 518 | 518 | - | - | - | - |
| 23 | 523//ఆ | పట్టా | మెట్ట | 0.03 | గొల్ల అంజమ్మ భర్త గొల్ల హన్మంతు | 523 | 523 | 523 | 523 | - | - | - | - |
| 24 | 524 | పట్టా | మెట్ట | 0.12 | గొల్ల అంజమ్మ భర్త గొల్ల హన్మంతు | 524 | 524 | 524 | 524 | - | - | - | - |
| 25 | 525/6 | పట్టా | మెట్ట | 0.10 | వత్తుగుండ్ల ఆశమ్మ భర్త చిన్నయ్య | 524 | 524 | 524 | 524 | - | - | - | - |
| 26 | 525/1 | పట్టా | మెట్ట | 0.09 | వత్తుగుండ్ల ఆనంతమ్మ భర్త పెద్ద హన్మంతు | 524 | 524 | 524 | 524 | - | - | - | - |
| 27 | 526/1 | పట్టా | మెట్ట | 0.16 | శ్రీపాద రావు తండ్రి రామ్ చందర్ రావు | 526 | 526 | 526 | 526 | - | - | - | - |
| 28 | 526/2 | పట్టా | మెట్ట | 0.16 | స్మిత భర్త శైలేంద్ర కుమార్ | 526 | 526 | 526 | 526 | - | - | - | - |
| 29 | 527/అ | పట్టా | మెట్ట | 0.18 | అంజన కోర్వర్ తండ్రి దత్తాత్రేయ కోర్వర్ | 527 | 527 | 527 | 527 | చింత వేప | 10 1 | - | - |
| 30 | 527/అ | పట్టా | మెట్ట | 0.14 | గురుప్రసాద్ తండ్రి నరహరి రావు | 527 | 527 | 527 | 527 | చింత వేప | 10 1 | - | - |
| 31 | 527 | పట్టా | మెట్ట | 0.06 | క్రిష్ణ కుమార్ తండ్రి నరహరి రావు | 527 | 527 | 527 | 527 | చింత వేప | 10 1 | - | - |
| 32 | 533/ఇ/2 | పట్టా | మెట్ట | 0.04 | కోనంగేరి ఆంజనేయులు తండ్రి హన్మంతు | 533 | 533 | 533 | 533 | - | - | - | - |
| 33 | 533ఇ/1/1 | పట్టా | మెట్ట | 0.04 | కె. ఆనంద్ తండ్రి చిన్న హన్మంతు | 533 | 533 | 533 | 533 | - | - | - | - |
| 34 | 533/ఆ/2/అ | పట్టా | మెట్ట | 0.20 | మాదారం మారుతి తండ్రి నర్సిములు | 533 | 533 | 533 | 533 | - | - | - | - |
| 35 | 533/ఆ/2/1 | పట్టా | మెట్ట | 0.08 | మాదారం నర్సిములు తండ్రి సాయన్న | 533 | 533 | 533 | 533 | - | - | - | - |
| 36 | 534/అ | పట్టా | మెట్ట | 0.19 | పెద్ద హన్మంతు తండ్రి వెంకప్ప | 534 | 534 | 534 | 534 | - | - | - | - |
| 37 | 534ఆ/ఆ/1 | పట్టా | మెట్ట | 0.08 | చిన్న హన్మంతు తండ్రి వెంకప్ప | 534 | 534 | 534 | 534 | - | - | - | - |
| 38 | 535/4ఆ | పట్టా | మెట్ట | 0.07 | నర్సిములు తండ్రి ఆశప్ప | 535 | 535 | 535 | 535 | - | - | - | - |
| 39 | 535/2అ/1 | పట్టా | మెట్ట | 0.14 | లక్ష్మి కాంత్ తండ్రి హన్మంతు | 535 | 535 | 535 | 535 | - | - | - | - |
| 40 | 535/3ఇ | పట్టా | మెట్ట | 0.20 | గోవింద్ గేరి వెంకటయ్య తండ్రి మషప్ప | 535 | 535 | 535 | 535 | - | - | - | - |
| 41 | 535/2/1/2 | పట్టా | మెట్ట | 0.12 | గోవింద్ గేరి ఉసిర్ల చంద్రమ్మ భర్త కిష్టప్ప | 535 | 535 | 535 | 535 | - | - | - | - |
| 42 | 535/1/అ/1/2 | పట్టా | మెట్ట | 0.20 | కృష్ణ తండ్రి తాయప్ప | 535 | 535 | 535 | 535 | - | - | - | - |
| 43 | 641/అ1 | పట్టా | మెట్ట | 0.06 | బాలమ్మ భర్త కిష్టప్ప | 641 | 641 | 641 | 641- | - | - | - | - |
| 44 | 641/ఇ/అ/2 | పట్టా | మెట్ట | 0.15 | నర్సిములు తండ్రి పాపన్న | 641 | 641 | 641 | 641 | - | - | ఎలక్ట్రిక్ పోల్ | - |
| 45 | 641/ఇ5 | పట్టా | మెట్ట | 0.12 | గోపాల్ తండ్రి పాపన్న | 641 | 641 | 641 | 641 | - | - | - | - |
| 46 | 641/ఇ5 | పట్టా | మెట్ట | 0.13 | కొనంగేరి ఆంజనేయులు తండ్రి గోపాల్ | 641 | 641 | 641 | 641 | టేకు | 5 | - | - |
| 47 | 641/ఇ2 | పట్టా | మెట్ట | 0.14 | కొనంగేరి భాస్కర్ తండ్రి గోపాల్ | 641 | 641 | 641 | 641 | టేకు | 5 | - | - |
| 48 | 641/ఆ1 | పట్టా | మెట్ట | 0.03 | కొనంగేరి మదురమ్మ భర్త బసవ రాజ్ | 641 | 641 | 641 | 641 | - | - | - | - |
| 49 | 641/ఇ1 | పట్టా | మెట్ట | 0.10 | బాలప్ప తండ్రి గోపాల్ | 641 | 641 | 641 | 641 | - | - | - | - |
| 50 | 642/ఆ | పట్టా | మెట్ట | 0.25 | వెంకటేష్ తండ్రి ఉషన్న | 642 | 642 | 642 | 642 | - | - | - | - |
| 51 | 642/అ/2 | పట్టా | మెట్ట | 0.14 | పట్టాదార్ యాదప్ప తండ్రి కిష్టప్ప **కాస్తుదారుడు** యాదప్ప తండ్రి గోపాల్ (0.14) | 642 | 642 | 642 | 642 | మామిడి | 1 | బోర్ వెల్ ట్రాన్స్‌ఫారం & ఎలక్ట్రిక్ పోల్స్ (2) | |
| 52 | 642/ఇ/అ | పట్టా | మెట్ట | 0.17 | **పట్టాదార్** సాయన్న తండ్రి నర్సిములు **కాస్తుదారుడు** 1. బాలప్ప తండ్రి గోపాల్ (0.12) 2. బాలమ్మ భర్త కిష్టప్ప (0.05) | 641 | 641 | 641 | 641 | - | - | ఎలక్ట్రిక్ పోల్స్ (3) | |
| 53 | 642/ఇ/అ | పట్టా | మెట్ట | 0.03 | సాయన్న తండ్రి నర్సిములు | 641 | 641 | 641 | 641 | - | - | - | - |
| 54 | 645/ఇ/అ | పట్టా | మెట్ట | 0.10 | పార్వతమ్మ భర్త నర్సిములు | 645 | 645 | 645 | 645 | - | - | - | - |
| 55 | 645/ఈ | పట్టా | మెట్ట | 0.06 | కానగడ్డ మానెమ్మ భర్త బసప్ప | 645 | 645 | 645 | 645 | వేప | 1 | - | - |
| 56 | 645/అ2/1/1/1/1 | పట్టా | మెట్ట | 0.06 | కానగడ్డ నర్సిములు తండ్రి నరసప్ప | 645 | 645 | 645 | 645 | - | - | - | - |
| 57 | 645/అ2/1/1/2 | పట్టా | మెట్ట | 0.06 | కానగడ్డ ఓంప్రకాష్ తండ్రి నర్సిములు | 645 | 645 | 645 | 645 | - | - | - | - |
| 58 | 645/ఆ/2/2 | పట్టా | మెట్ట | 0.04 | కానగడ్డ బాలరాజ్ తండ్రి గోపాల్ | 645 | 645 | 645 | 645 | - | - | - | - |
| 59 | 645/ఇ/2 | పట్టా | మెట్ట | 0.08 | కానగడ్డ కాలప్ప తండ్రి కిష్టప్ప | 645 | 645 | 645 | 645 | - | - | - | - |
| 60 | 644/అ | పట్టా | మెట్ట | 0.25 | నరసప్ప తండ్రి గజలప్ప | 644 | 644 | 644 | 644 | - | - | - | - |
| | మొత్తం | | | ఎ 14.22 గుం.లు | | | | | | | | | |

భూసేకరణ, పునరావాసం మరియు పునరావాస చట్టం 2013 (కేంద్ర చట్టమునెం. 30/2013)లో న్యాయమైన సక్రమ పరిహారం మరియు పారదర్శక హక్కు యొక్క సెక్షన్ 11 (1) యొక్క నిబంధనల ప్రకారం వారందరికి ఈ ప్రకటన రూపొందించబడింది .
భూమి యొక్క ప్లాన్ జిల్లా కల్లెక్టర్, నారాయణపేట మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి, నారాయణపేట భూసేకరణ వారి కార్యాలయములో ఏదైనా పని దినములలోపరిశీలించుకొన వచ్చును. తెలంగాణ ప్రభుత్వం/ కలెక్టర్ - కం - సరియైన ప్రభుత్వము సదరు చట్టం యొక్క సెక్షన్ 12 లో తెలిపిన మరియు నిర్దేశిత విధంగా వారి పనిని సరిగా చేపట్టుట కొరకు అవసరమైన అన్ని ఇతర చట్టాలను చేయుటకు & భూమిలోనికి ప్రవేశించుటకు మరియు సరిగా చేయుటకు ఏదేని భూమి యొక్క ఎత్తు పల్లాలు తీసుకొనుటకు సబ్సాయిల్రా త్రవ్వటకు లేదా బోరు వేయుటకు రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు అతని సిబ్బందిని అధికారిగా అధికారమిచ్చుటకు.
చట్టం సెక్షన్ 11 (4) క్రింద కలెక్టర్‌కు ముందస్తు ఆమోదాలు లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేది నుండి భూమి యొక్క ఏదేని లావాదేవీలు అనగా అమ్మకాలు/కొనుగోలు మొదలైనవి లేదా అటువంటి భూములపై ఏవేని ఋణ భారములు సృష్టించుటకు కారణమగుట లేదా ఏదేని లావాదేవి ఏ వ్యక్తి చేయరాదు.
పరిహారం యొక్క సంప్రదింపుల ద్వారా సెటిల్మెంట్ కొరకు ఆసక్తి / ప్రభావితమయే వ్యక్తులందరి నుండి క్లెయిములు మరియు సేకరణకు అభ్యంతరాలు ఏమైనా ఉంటె భూమిలో ఆసక్తిగల వ్యక్తులు చట్టం యొక్క సెక్షన్ 15 క్రింద ఏర్పాటు ప్రకారం ఈనోటిఫికేషన్ ప్రచురించిన తేదీ నుండి 60 (అరువది) రోజుల లోపల భూమిలో ఆసక్తి గల వ్యక్తులచే జిల్లా కల్లెక్టర్ / అధికృత సమక్షంలో సమర్పించవచ్చు.

**సం/- భూసేకరణ అధికారి & రాజస్వ మండలాధికారి, నారాయణపేట** **సం/- అదనపు కలెక్టర్, (రెవెన్యూ) నారాయణపేట** **సం/- జిల్లా కలెక్టర్, నారాయణపేట**

DIPR.Ro.No.798/LA-PP/ADVT/PUB/2024-25



# పేట్రేగిన పాక్ ఉగ్రవాదం

## ఏకంగా 500 మంది ప్రయాణీకులతో రైలు హైజాక్
## మానవ బాంబులతో ప్రయాణీకులను చంపేస్తామని బెదిరింపులు
## గతంలో భారత్ లో కూడా పలు రైళ్ల హైజాక్ లు

**విమానాల హైజాక్ వార్తలు మనం గతంలో చాలా చూసి ఉంటాం. కానీ, రైళ్ల హైజాక్లు చరిత్రలో చాలా అరుదు. గతంలో సినీఫక్కీలో భారత్లో కూడా రైలు హైజాక్లు జరిగాయి. కాకపోతే విమానాలతో పోలిస్తే మాత్రం ఇవి చాలా అరుదు. 1968-72 మధ్యలో ప్రపంచవ్యాప్తంగా అన్నిరకాలవి కలిపి 305 విమానాలను హైజాక్ చేశారు. ఆ తర్వాత నుంచి క్రమంగా తగ్గుతూ వచ్చాయి. చరిత్రలోకి ఓ సారి తొంగి చూస్తే...**




1999లో ఇండియన్ ఎయిర్లైన్స్ ఐసీ 814 హైజాక్ ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఇక 2001 సెప్టెంబర్ 11 ఉగ్రవాదులు అమెరికాలో విమానాలను దారి మళ్లించి.. ఉగ్రదాడికి పాల్పడ్డారు. ఇక సుదీర్ఘ సమయం పాటు నడిచిన రైలు హైజాక్ ఘటన చివరిసారిగా 1977లో చోటుచేసుకొంది. ఈ హైడ్రామా దాదాపు 20 రోజులపాటు కొనసాగింది. బలోచ్ రెబల్స్, తెహ్రీకే తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) గ్రూప్ ఈ రైలును లక్ష్యంగా చేసుకొన్నాయి. దీనికి చాలా వ్యూహాత్మక కారణాలున్నాయి. ఈ రైల్లో తరచూ సైనిక దళాలను క్వెట్టా నుంచి పంజాబ్కు తరలిస్తుంటారు. దీంతో మిలిటెంట్ గ్రూప్లకు ఇది హాట్ టార్గెట్గా మారింది. 2018, 2023లో పలుమార్లు దీనిని లక్ష్యంగా చేసుకొని దాడులు చేశారు. మరిన్ని వివరాలలోకి వెళితే...

### జనశతాబ్ధి ఎక్స్ప్రెస్ హైజాక్..

2013 ఫిబ్రవరిలో జనశతాబ్ధి ఎక్స్ప్రెస్ను కొందరు బందిపోట్లు హైజాక్ చేశారు. 2001లో వ్యాపారవేత్త జయ్చంద్ విద్యా కిడ్నాప్ కేసులో నిందితుడైన ఉపేంద్ర సింగ్ అలియాస్ కబ్రాను విడిపించేందుకు అతడి కుమారుడు ప్రీతమ్ సింగ్ అలియాస్ రాజేష్ మరికొందరితో కలిసి ఈ చర్యకు పాల్పడ్డాడు. 2013 ఫిబ్రవరి6న బిలాస్పూర్ జైల్ నుంచి ఉపేంద్రను దుర్గ్ కోర్టుకు తెచ్చారు. విచారణ అనంతరం తిరిగి జనశతాబ్ధి ఎక్స్ప్రెస్లో వెళుతుంటే ప్రీతమ్ మరికొందరితో కలిసి రైలును దాదాపు 13 కిలోమీటర్ల మేర హైజాక్ చేశాడు. తన తండ్రిని విడిపించుకొని.. ఓ కారును అపహరించి పారిపోయారు. కొన్ని నెలల తర్వాత ఈ ముఠాను అరెస్ట్ చేశారు.

### వందల మంది మావోయిస్టులు విరుచుకుపడి..

2009లో భువనేశ్వర్-రాజధాని ఎక్స్ప్రెస్ కొన్ని గంటలపాటు హైజాక్కు గురైంది. ఆ ఏడాది అక్టోబర్ 27వ తేదీన పశ్చిమబెంగాల్లోని వెస్ట్మిడ్నాపుర్ జిల్లాలో ఝార్గ్రామ్ వద్ద వందల మంది మావోయిస్టులు ఈ రైలును అధీనంలోకి తీసుకొన్నారు. తమ నాయకుడు ఛత్రధర్ మహతోను విడిచిపెట్టాలని డిమాండ్ చేశారు. కానీ, సీఆర్పీఎఫ్ దళాలు ఆపరేషన్ చేపట్టడంతో రైలును వదిలి పారిపోయారు.

### నెదర్లాండ్స్లో 12 రోజులపాటు బందీలుగా..

నెదర్లాండ్స్లో 1975 డిసెంబర్ 2న 50 మందితో ప్రయాణిస్తున్న రైలును విజిస్టెర్ అనే ప్రదేశం వద్ద ఏడుగురు మొలుక్కన్ వేర్పాటువాదులు హైజాక్ చేశారు. 12 రోజులపాటు బందీలను తమ అధీనంలో ఉంచుకొన్నారు. ముగ్గురు బందీల ప్రాణాలు తీశారు. అదేసమయంలో మరికొందరు వేర్పాటువాదులు ఆమ్స్టర్డామ్లోని ఇండోనేసియా దౌత్య కార్యాలయంలోకి చొరబడి కొందరిని బందీలుగా చేసుకొన్నారు.



### 500 మందితో వెళ్తున్న రైలు హైజాక్..

డచ్ ప్రభుత్వం తమకు హామీ ఇచ్చినట్లు రిపబ్లిక్ ఆఫ్ సౌత్ మలుకును ఏర్పాటుచేయాలని హైజాకర్లు డిమాండ్ చేశారు. డిసెంబర్ 14వ తేదీ నాటికి వాతావరణ పరిస్థితులు తీవ్రంగా మారడం.. ప్రజల్లో వ్యతిరేకతను దృష్టిలోపెట్టుకొని హైజాకర్లు లొంగిపోయారు.

### 1977 మే 23వ తేదీన

నెదర్లాండ్స్లోనే 1977 మే 23వ తేదీన తొమ్మిది మంది మొలక్కన్ వేర్పాటువాదులు డె పుంట్ అనే ప్రదేశం వద్ద ఓ రైలును అధీనంలోకి తీసుకొన్నారు. దానిలో 50 మందిని బందీలుగా చేశారు. తమకు ప్రత్యేక మొలక్కన్ దేశం కావాలని డిమాండ్ చేశారు. ఈ హైజాక్ డ్రామా దాదాపు 20 రోజుల పాటు కొనసాగింది. ఈలోపు 21 మంది బందీలను విడుదల చేశారు. జూన్ 11వ తేదీన డచ్ స్పెషల్ ఫోర్స్ ఈ రైలుపై దాడి చేసి ఆరుగురు హైజాకర్లను కాల్చేసింది. ఈ క్రమంలో ఇద్దరు బందీలు కూడా ప్రాణాలు కోల్పోయారు. అదేరోజు మొలక్కన్ వేర్పాటువాదులు స్కూల్లోకి చొరబడి 100 మందిని బందీలుగా చేసుకొన్నారు. కానీ, ఆ తర్వాత లొంగిపోయారు.

### తాజాగా జాఫర్ ఎక్స్ప్రెస్ హైజాక్



పాకిస్థాన్లో రైలు హైజాక్ ఘటనలో బలోచ్ వేర్పాటువాదుల చెర నుంచి దాదాపు 190 మంది ప్రయాణికులను భద్రతాబలగాలు రక్షించాయి. అలాగే 30 మంది మిలిటెంట్లను మట్టుపెట్టాయని స్థానిక వార్తా సంస్థలు పేర్కొన్నాయి. అయితే మిలిటెంట్లు ఐదు వేర్వేరు ప్రాంతాల్లో 200 మందిని బంధించినట్లు పాకిస్థాన్ ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. బలోచిస్థాన్ ప్రావిన్సులోని పర్వతప్రాంతమైన క్వెట్టా నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులోని పెషావర్కు జాఫర్ ఎక్స్ప్రెస్ వెళ్తున్న సమయంలో ఈ హైజాక్ ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. రైల్లోని తొమ్మిది బోగీల్లో 400 మంది ప్రయాణికులున్నారు. అలాగే రైల్లో ఉన్న బలోచ్ మిలిటెంట్లు చిన్న బృందాలుగా విడిపోయి ఉండటంతో.. ఆపరేషన్ కష్టతరంగా మారినట్లు భద్రతా వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే.. బలోచ్ తిరుగుబాటుదారులు అఫ్గానిస్థాన్లోని తమ కీలక నేతతో సంప్రదింపులు జరుపుతున్నట్లు పాకిస్థాన్ అంతర్గత వ్యవహారాల సహాయ మంత్రి వెల్లడించారు. హైజాక్లో మొత్తం 70 నుంచి 80 మంది వేర్పాటువాదులు పాల్గొన్నారంటూ మీడియాతో మాట్లాడారు. ఈ ఘటన నేపథ్యంలో బలోచిస్థాన్కు రాకపోకలు సాగించే అన్ని రైళ్లను ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపివేసింది

### ఆ హైజాక్లో 1200 మంది బందిపోట్లు..

చైనాలో 1923 మే 5న బ్లూ ఎక్స్ప్రెస్ను 1200 మంది బందిపోట్లు, మాజీ సైనికులు కలిసి పట్టాలు తప్పించారు. ఈ ఘటన లింఛెంగ్ అనే ప్రదేశంలో చోటుచేసుకొంది. వారు ఆ రైలు దోచుకొని పలువురు చైనీయులు, ఒక బ్రిటన్ పౌరుడిని హత్య చేశారు. దాదాపు 300 మందిని బందీలుగా చేసుకొన్నారు. వారిలో 25 మంది పాశ్చాత్య దేశాల వారున్నారు. వీరందరిని కొండల్లో 10 రోజులపాటు నడిపించి తమ స్థావరానికి తీసుకెళ్లారు. బందీల్లో అమెరికా సెనెటర్ నెల్సన్ ఆల్డ్రిచ్ కుమార్తె లూసీ కూడా ఉంది. నాడు 85వేల డాలర్ల నగదు తీసుకొని బందీలను వదిలిపెట్టారు. దీనికి షాంఘై గ్రీన్ గ్యాంగ్ అనే ముఠా నాయకుడు సాయం చేశాడు..



### గతంలోనూ బాంబు పేలుళ్లు

2018లో పంజాబ్ వెళుతున్న రైలుకు అత్యంత సమీపంలో రెండు బాంబులు పేలాయి. బలోచ్ రెబల్స్ రిమోట్ కంట్రోల్ సాయంతో ఈ దాడికి పాల్పడ్డారు. నాడు ప్రమాదం నుంచి ఇది బయటపడింది. 2023 జనవరి 19న రైల్లో బాంబుపేలి 13 మంది గాయపడ్డారు. క్వెట్టాకు 150 కిలోమీటర్ల దూరంలోని బొలాన్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. నెల రోజుల తర్వాత అదే రైలు క్వెట్టా నుంచి పెషావర్కు వెళుతుండగా బాంబుపేలుడు జరిగింది. దీనిలో ఒకరు మరణించారు. ఇక గతేడాది క్వెట్టా రైల్వేస్టేషన్లో పేలుడు జరిగి 26మంది ప్రాణాలు కోల్పోయారు.

### హైజాకర్లకు అనుకూల ప్రదేశం

హైజాక్ జరిగిన ప్రదేశం పర్వత ప్రాంతం కావడం పాక్ భద్రతా దళాలకు ప్రతికూలంగా మారింది. దీనికి తోడు మిలిటెంట్లు చిన్నచిన్న గ్రూపులుగా విడిపోవడంతో వారిని గుర్తించి మట్టుపెట్టడం కూడా ఇబ్బందికరమవుతోంది. దీనికి తోడు దాడి చేసిన వారు తమ బాస్లతో మాట్లాడేందుకు శాటిలైట్ ఫోన్లు వాడుతున్నారని సైన్యం వెల్లడించింది. ఈ ఘటన సూత్రధారుల్లో ఒకరు అఫ్గానిస్థాన్లో ఉన్నట్లు చెప్పింది. ఈ రైలు ప్రయాణ మార్గం మొత్తం పర్వతాల నుంచి వెళుతుంది. ఇక్కడ మొత్తం 17 టన్నెళ్లు ఉన్నాయి. దీంతో రైళ్లు తక్కువ స్పీడ్తో వెళ్తాయి. దీంతో ఈ ప్రాంతాన్ని దాడికి అనువైన ప్రదేశంగా ఎంచుకున్నట్లు తెలుస్తోంది

### మానవ బాంబులుగా మారి

మిలిటెంట్లు ఆత్మాహుతి దాడులకు సిద్ధమై బాంబులను శరీరాలకు అమర్చుకొని ప్రయాణికుల వద్దకు చేరడం భద్రతా దళాలకు సవాలుగా మారింది. అమాయక ప్రయాణికులను వారు మానవ కవచాలుగా మార్చుకొన్నట్లు పాక్ భద్రతా దళాలు చెబుతున్నాయి. తమ డిమాండ్లు నేరవేర్చేందుకు 48 గంటలపాటు సమయం ఇచ్చారు. ఇప్పటికే మిలిటెంట్లు అక్కడ రైల్వే పట్టాలను పూర్తిగా పేల్చేశారు. ముందు వైమానిక దాడులు ఆపేయాలని బలోచ్ మిలిటెంట్లు తాజాగా హెచ్చరికలు జారీ చేశారు. లేకపోతే తమ వద్ద ఉన్న బందీల ప్రాణాలు తీస్తామని హెచ్చరించారు. ఇప్పటికే మాజీద్ బ్రిగేడ్, ఎస్టీవోఎస్, ఫతేస్క్వాడ్, జైరాబ్ యూనిట్లకు చెందిన ఫైటర్లు సైనిక దళాలను ప్రతిఘటించే పనిలో నిమగ్నమైనట్లు పేర్కొన్నారు. ఎటువంటి సైనిక చర్య చేపట్టినా.. వినాశకర పరిణామాలు ఉంటాయని పేర్కొన్నారు. బందీల్లో పాక్ ఆర్మీ కెప్టెన్ ర్యాంక్ అధికారి ఒకరు ఉన్నట్లు తెలుస్తోంది. అతడితోపాటు కొందరు పారామిలటరీ సిబ్బంది కూడా ఉన్నట్లు సమాచారం.



## నాకు ఓపెనర్‌గా ఆడే ఛాన్స్ ఇవ్వండి

గత కొన్ని రోజులుగా వార్తల్లో నిలుస్తోన్న టీమ్ ఇండియా సీనియర్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ మరోసారి తన కామెంట్స్‌తో నెట్టింట వైరలయ్యాడు. ఐపీఎల్ 2025 సీజన్ కోసం పంజాబ్ కింగ్స్ తరఫున బరిలోకి దిగుతున్న ఈ స్టార్, రీసెంట్‌గా తన టీమ్‌తో కలిసి ప్రాక్టీస్‌ను మొదలుపెట్టాడు. అంతకుముందు ఐపీఎల్‌లో రూ.18 కోట్లు వెచ్చించి చాహల్‌ను పంజాబ్ దక్కించుకుంది. అయితే, ఇప్పుడీ కొత్త సీజన్‌లో నయా అవతార్‌లో మెరిసేందుకు సిద్ధమంటూ చాహల్ ఓ వీడియోలో సందడి చేశాడు. ప్రస్తుతం ఆ గ్లింప్స్ క్రీడాభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. పంజాబ్ టీమ్ హెడ్ కోచ్ రికీ పాంటింగ్‌కు చాహల్ ఓ ఆఫర్ ఇచ్చాడు. ఒకవేళ టీమ్‌కు ఓపెనర్ అవసరం ఉంటే తనను పరిగణన లోకి తీసుకోవాలంటూ ఓ వీడియో మెసేజ్ పంపాడు. రికీ ఓపెనింగ్ స్లాట్ ఏమైనా ఖాళీగా ఉందా? అంటూ ఫన్నీ కామెంట్స్ కూడా చేశాడు. అయితే ప్రాక్టీస్ చేసేందుకు వెళ్తున్న సమయంలో రికీని బ్యాటింగ్ ఆర్డర్ గురించి అడగటం కూడా ఆ వీడియోలో ఉంది. దానికి తగ్గట్లుగా రికీ కూడా తన బ్యాటింగ్ స్కిల్స్‌ను చూపిస్తూ సందడి చేశాడు. తన ఫన్నీ సైడ్‌తో టీమ్ మెంబర్స్‌ను నవ్వించాడు.



# బుమ్రా రికార్డు బ్రేక్ చేసిన శుబ్‌మన్ గిల్




టీమిండియా స్టార్ క్రికెటర్ శుబ్‌మన్ గిల్ 'ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డు గెలుచుకున్నాడు. ఫిబ్రవరి నెలకు గానూ ఈ పురస్కారానికి అతడు ఎంపికయ్యాడు. తద్వారా ఇప్పటి వరకు అత్యధిక సార్లు ఈ ప్రతిష్టాత్మక అవార్డు గెలిచిన తొలి భారత క్రికెటర్‌గా గిల్ నిలిచాడు. కాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 లో భారత యువ ఓపెనర్ శుబ్‌మన్ గిల్ అదరగొట్టిన విషయం తెలిసిందే. గత నెల 19న పాకిస్తాన్‌లో మొదలైన ఈ మెగా వన్డే టోర్నమెంట్.. దుబాయ్‌లో మార్చి 9న టీమిండియా - న్యూజిలాండ్ మధ్య ఫైనల్‌తో ముగిసింది. ఇక ఈ ఈవెంట్‌లో రోహిత్ సేన తమ మ్యాచ్లన్నీ దుబాయ్‌లోనే ఆడింది. గ్రూప్ దశలో వరుసగా మూడు గెలిచి సెమీస్ చేరిన భారత్.. అనంతరం సెమీ ఫైనల్లో ఆస్ట్రేలియాను ఓడించి టైటిల్ పోరుకు అర్హత సాధించింది. ఫైనల్లో కివీస్ జట్టును నాలుగు వికెట్ల తేడాతో ఓడించి చాంపియన్‌గా నిలిచింది. ఐదు మ్యాచ్లలోనూ అజేయంగా నిలిచి ట్రోఫీని ముద్దాడింది. భారత్ ఈ ఘనత సాధించడంలో గిల్ది కూడా కీలక పాత్ర. ఈ టోర్నీలో బంగ్లాదేశ్‌పై 101 పరుగులు సాధించిన గిల్.. పాకిస్తాన్‌తో మ్యాచ్లో 46 పరుగులు చేశాడు. అంతకు ముందు ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లోనూ గిల్ అదరగొట్టాడు. మూడు మ్యాచ్లలో వరుసగా 87, 60, 112 పరుగులు సాధించాడు. ఈ క్రమంలో ప్లేయర్ ఆఫ్ ది మంత్ ఫిబ్రవరి నెలకు నామినేట్ అయ్యాడు గిల్. ఆస్ట్రేలియా దిగ్గజ బ్యాటర్ స్టీవ్ స్మిత్, న్యూజిలాండ్ స్టార్ గ్లెన్ ఫిలిప్స్ కూడా ఈ అవార్డు కోసం పోటీపడ్డారు. వారిద్దరిని ఓడించి అత్యధిక ఓట్లతో గిల్ విజేతగా నిలిచాడు. ఇక గిల్ ఈ అవార్డు గెలవడం ఇది మూడోసారి. 2023 జనవరి, సెప్టెంబర్ నెలలకు గానూ గిల్ గతంలో ప్లేయర్ ఆఫ్ ది మంత్‌గా నిలిచాడు. అంతకు ముందు భారత ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా రెండు సార్లు ఈ పురస్కారం పొందాడు. అయితే, గిల్ ఇప్పుడు బుమ్రాను అధిగమించి ఈ జాబితాలో అగ్రస్థానానికి చేరుకున్నాడు. మరోవైపు... ఐసీసీ తాజాగా విడుదల చేసిన వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో గిల్ తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఇక కెప్టెన్ రోహిత్ శర్మ మూడో ర్యాంకు సాధించాడు. మరోవైపు.. విరాట్ కోహ్లి ఐదో స్థానంలో నిలిచాడు.

# టాప్ 5లో.. గిల్, రోహిత్, కోహ్లి

- టాప్ 10లోకి రవీంద్ర జడేజా
- రెండో స్థానానికి చేరుకున్న శాంట్నర్
- ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ వెల్లడి




చాంపియన్స్ ట్రోఫీలో మెరిసిన భారత బ్యాటర్లు బుధవారం వెల్లడించిన ఐసీసీ ర్యాంకింగ్స్‌లో మెరుగైన స్థానాలు దక్కించుకున్నారు. భారత ఓపెనర్ శుభ్‌మన్ గిల్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఇక న్యూజీలాండ్‌లో జరిగిన ఫైనల్‌లో 78 పరుగులు చేయడమే కాకుండా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సొంతం చేసుకున్న కెప్టెన్ రోహిత్ శర్మ రెండు స్థానాలు ఎగబాకి మూడో ర్యాంకుకు చేరుకున్నాడు. ఇక ఫైనల్‌లో విఫలం అయిన విరాట్ కోహ్లీ ఒక స్థానం కోల్పోయి ఐదో ర్యాంకులో నిలిచాడు. పాకిస్తాన్ మాజీ కెప్టెన్ బాబర్ అజామ్ చాంపియన్స్ ట్రోఫీలో విఫలమయ్యాడు. కానీ అతను ఐసీసీ ర్యాంకింగ్స్‌లో రెండో స్థానాన్ని కాపాడుకున్నాడు. హెన్రిచ్ క్లాసెన్ నాలుగో ర్యాంకులో ఉన్నాడు. చాంపియన్స్ ట్రోఫీలో నిలకడగా రాణించిన భారత బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ 8వ ర్యాంకులో కొనసాగుతున్నాడు. ఇక అనూహ్యంగా కేఎల్ రాహుల్ ఒక స్థానాన్ని కోల్పోయి 16వ ర్యాంకుకు పడిపోవడం గమనార్హం. శ్రీలంక స్పిన్నర్ మహీశ్ తీక్షణ వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్ర స్థానంలో కొనసాగుతున్నాడు. భారత బౌలర్ కుల్దీప్ యాదవ్ మూడో స్థానానికి ఎగబాకాడు. చాంపియన్స్ ట్రోఫీలో కుల్దీప్ 7 వికెట్లు తీసి భారత జట్టులో కీలకంగా మారాడు. ఫైనల్స్‌లో రచిన్ రవీంద్ర, కేన్ విలియమ్ సన్ వికెట్లు తీసి కివీస్ జట్టు తక్కువ స్కోర్‌కు పరిమితం కావడంలో తన వంతు పాత్ర పోషించాడు. ఇక కివీస్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ ఏకంగా ఆరు స్థానాలు ఎగబాకి రెండో ర్యాంకుకు చేరుకోవడం విశేషం. రవీంద్ర జడేజా టాప్ 10లోకి తిరిగి ప్రవేశించాడు. గాయం కారణంగా ఫైనల్ మ్యాచ్ ఆడని మాట్ హెన్రీ మూడు స్థానాలు కోల్పోయి ఆరో ర్యాంకుకు పడిపోయాడు.

# రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్‌కు గాయం



RAJASTHAN ROYALS

తమ జట్టు ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ గాయంపై రాజస్తాన్ రాయల్స్ అప్డేట్ అందించింది. 'ది వాల్' కోలుకుంటున్నాడని.. త్వరలోనే పూర్తిస్థాయిలో టీమ్‌తో చేరతాడని తెలిపింది. కాగా ఇటీవల ద్రవిడ్ క్లబ్ క్రికెట్ ఆడిన విషయం తెలిసిందే. తన చిన్న కుమారుడు అన్వయ్ తో కలిసి నసుర్ మెమొరియల్ షీల్డ్ టోర్నీలో ద్రవిడ్ పాల్గొన్నాడు. యంగ్ లయన్స్ క్లబ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆడిన ద్రవిడ్ 10 పరుగులు చేసి అవుటయ్యాడు. అయితే, ఈ మ్యాచ్ సందర్భంగానే రాహుల్ ద్రవిడ్ గాయపడినట్లు సమాచారం. దీంతో రాజస్తాన్ రాయల్స్ ముందస్తు శిక్షణా శిబిరంలో పాల్గొనలేకపోయాడు. అయితే, తాజాగా అతడు జట్టుతో చేరాడు. ఈ విషయాన్ని రాజస్తాన్ రాయల్స్ బుధవారం వెల్లడించింది. "బెంగళూరులో క్రికెట్ ఆడుతున్న సమయంలో గాయపడిన మా హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ కోలుకుంటున్నారు. ఈరోజే జైపూర్‌లో ఆయన మాతో చేరతారు" అని ట్వీట్ చేసింది. ఈ సందర్భంగా రాయల్స్ జెర్సీలో థమ్సస్ సింబల్ చూపిస్తున్న ద్రవిడ్ ఫొటోను పంచుకుంది. అయితే, అతడి ఎడమకాలికి ఇంకా కట్టు ఉండటం గమనార్హం. ఇక ఈ ఫొటో వైరల్‌గా మారగా.. నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్లు చేస్తున్నారు. ఆటగాళ్లు గాయపడ్డారనే వార్తలు చదివాంగానీ.. ఇలా హెడ్ కోచ్‌కు ఇంజూరీ కావడం ఇదే తొలిసారి కావొచ్చు అంటూ సరదా వ్యాఖ్యలు చేస్తున్నారు. 'వాల్' కాస్త పెద్దవాడైపోయాడని. క్రికెట్ ఆడే సమయంలో కాస్త జాగ్రత్తగా ఉండాలంటూ హితవుపలుకుతున్నారు. కాగా టీమిండియా టీ20 ప్రపంచ కప్-2024లో చాంపియన్‌గా నిలిచిన తర్వాత భారత జట్టు హెడ్కోచ్‌గా ద్రవిడ్ వైదొలిగిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫ్రాంఛైజీ రాజస్తాన్ రాయల్స్‌తో జట్టుకట్టాడు. ఈ ఏడాది నుంచి రాజస్తాన్ జట్టుకు ప్రధాన కోచ్‌గా వ్యవహరించనున్నాడు. గతంలోనూ ద్రవిడ్ ఈ ఫ్రాంఛైజీతో పనిచేశాడు.

# భారత జట్టు ఏ సిరీస్ ఆడబోతోంది?

ఐసీసీ ఛాంపియన్ ట్రోఫీ 2025లో భారత్ ఓటమి ఎరుగని జట్టుగా సత్తాచాటుతూ.. టైటిల్‌ను కైవసం చేసుకుంది. మార్చి 9న దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన ఫైనల్లో టీం ఇండియా 4 వికెట్ల తేడా తో న్యూజిలాండ్ ను ఓడించి క్రికెట్ చరిత్రలో సరికొత్త హిస్టరీ క్రియేట్ చేసింది. 19 రోజుల పాటు జరిగిన ఈ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ తో ముగిసింది. ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన తర్వాత భారత జట్టు స్వదేశానికి తిరిగి వచ్చింది. ఇక ఇప్పుడు నెక్స్ ప్లాన్ ఏంటీ? టీమిండియా ఏ సిరీస్ అడబోతోంది? అంటూ ఫ్యాన్స్ ఆరా తీస్తున్నారు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ ని గెలుచుకున్న తర్వాత భారత జట్టుతో పాటు సహాయక సిబ్బంది కూడా సుదీర్ఘ విశ్రాంతి తీసుకోబోతున్నారు. రాబోయే 4 నెలలు టీం ఇండియా ఎలాంటి సిరీస్ లు ఆడబోదు. కానీ, మరికొన్ని రోజుల్లో 2025 ప్రారంభంకాబోతోంది. ఇందులో టీమిండియా ప్లేయర్స్ పాల్గొననున్నారు. మార్చి 22 నుంచి ఐపీఎల్ 18వ సీజన్ ప్రారంభం కానుంది. ఫైనల్ మ్యాచ్ మే 25న కోల్కతాలో జరుగుతుంది. తొలి మ్యాచ్‌లో గత సీజన్ విజేత కోల్కతా నైట్ రైడర్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడనుంది. ఐపీఎల్ 2025 ముగిసిన తర్వాత భారత జట్టు ఇంగ్లాండ్‌లో పర్యటిస్తుంది. రెండు జట్ల మధ్య 5 టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ జరుగనున్నది. టెస్ట్ సిరీస్ జూన్ 20న ప్రారంభమై ఆగస్టు 4 వరకు జరుగుతుంది. ఈ సిరీస్ లో తొలి టెస్ట్ మ్యాచ్ జూన్ 20 నుంచి జూన్ 24 వరకు లీడ్స్ లోని హెడింగ్లీలో జరుగుతుంది. రెండవ టెస్ట్ జూలై 2 నుంచి 6 వరకు బర్మింగ్ హామ్లోని ఎడ్జ్బాస్టన్‌లో, మూడవ టెస్ట్ జూలై 10 నుంచి 14 వరకు లండన్ లోని లార్డ్స్ లో, నాల్గవ టెస్ట్ జూలై 23 నుంచి 27 వరకు మాంచెస్టర్ లోని ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో, చివరి టెస్ట్ జూలై 31 నుంచి ఆగస్టు 4 వరకు లండన్ లోని కెన్నింగ్టన్ ఓవల్లో జరుగుతుంది. ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్ తర్వాత టీమిండియా ఈ ఏడాది ఏ సిరీస్ ఆడదు.







## భారత్ లేనందుకు రూ.50 కోట్లు లాస్!

భారత్ లోనే కాదు టీమ్ ఇండియా ఏ దేశం లో మ్యాచ్ ఆడినా భారీ సంఖ్య లో అభిమానులు స్టేడియానికి తరలివస్తారు. స్టేడియం అంతా బ్లూ జెర్సీలతో నిండిపోతుంది. 'ఇండియా', 'ఇండియా' నినాదాలతో మైదానం హోరెత్తుతుంది. టీమ్ ఇండియా క్రేజ్ ఆ లెవల్లో ఉంటుంది మరి. తాజాగా ప్రపంచ క్రికెట్‌లో టీమ్ ఇండియా ఆధిపత్యం ఎలా ఉంటుందో మరోసారి రుజువైంది. 2025 జూన్ 11-15 మధ్య ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ జరగనుంది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా తో బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్లో ఓటమి వల్ల భారత్ ఈ ఫైనల్ కు అర్హత సాధించలేకపోయింది. అయితే భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్ కి చేరకపోవడం మనకే కాదు, లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్ కి కూడా భారీ నష్టం కలిగించింది. అదెలాగంటే? డబ్ల్యూటీసీలో గత రెండు ఎడిషన్లలో రన్నరప్‌గా నిలిచిన భారత్ ఈసారి ఫైనల్ కు వెళ్లలేకపోయింది. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా ఈ ప్రతిష్టాత్మక టైటిల్ కోసం పోటీ పడనున్నాయి. అయితే భారత్ ఫైనల్ చేరకపోవడం వల్ల లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్ దాదాపు 4 మిలియన్ పౌండ్ల ఆదాయం కోల్పోయే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 5 రోజులు నిర్వహించాల్సిన ఈ మ్యాచ్‌లో స్పాన్సర్షిప్, మెయింటెనెన్స్ ఇతరత్రా కలిపి మొత్తం రూ.50 కోట్ల వరకూ నష్టపోయే అవకాశం ఉందట. భారత్ ఈ ఫైనల్ కు చేరుకుంటే మ్యాచ్ కు భారీ డిమాండ్ ఏర్పడుతుందని మెరిల్బోన్ క్రికెట్ క్లబ్ భావించింది. అలా భారత్ ఫైనల్‌కు అర్హత సాధిస్తే డిమాండ్ ఏర్పడి భారీ స్థాయి లో ఆడియెన్స్ స్టేడియాని కి రావడం, స్పాన్సర్షిప్, బ్రాడ్కాస్టర్ల వల్ల ఆధాయం సమకూరుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఎమ్సీసీ ఫైనల్ టికెట్ సేల్స్ ప్రారంభం లో ధరలను పెంచింది. కానీ, అనూహ్యంగా భారత్ ఎలిమినేట్ కావడం వల్ల, టిక్కెట్ల ధరలు గణనీయంగా తగ్గించాల్సిన పరిస్థితి తలెత్తింది. దీంతో భారీ మొత్తం లో నష్టపోయే పరిస్థితి ఏర్పడింది! ప్రారంభం లో ఎక్కువ ధరకు ఉన్న టిక్కెట్లు ఇప్పుడు 40 నుంచి 90 పౌండ్ల మధ్య అమ్ముతున్నారు. అప్పటి ధర కంటే ఇప్పుడు దాదాపు 50 పౌండ్లు తక్కువకు అమ్మడం గమనార్హం. ఇలా ధరలు తగ్గించడం వల్ల నష్టం జరిగిందని తెలుస్తోంది. గత సంవత్సరం శ్రీలంక- ఇంగ్లాండ్ టెస్ట్ మ్యాచ్ నాలుగో రోజు 9,000 మంది ప్రేక్షకులు మాత్రమే హాజరయ్యారు. దీంతో అధిక టిక్కెట్ ధరల పై విమర్శలు వచ్చాయి. డబ్ల్యూటీసీకి ధరలు సవరించడానికి ఇది కూడా ఒక కారణమే!

### ఇంకోసారి జరిగితే
## బుమ్రా కెరీర్ ఖతం!




టీమ్ ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ప్రస్తుతం వెన్నునొప్పి గాయం నుంచి నెమ్మదిగా కోలుకుంటున్నాడు. మరో 10రోజుల్లో ప్రారంభం కానున్న ఐపీఎల్‌లో బరిలోకి దిగనున్నాడు. ఈ నేపథ్యంలో అతడి కెరీర్‌పై న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ షేన్ బాండ్ ఆందోళన వ్యక్తం చేశాడు. మరోసారి అదే స్థానంలో గాయం రిపీట్ అయితే అతడి కెరీర్ ప్రమాదంలో పడుతుందని అన్నాడు. బుమ్రా విషయంలో బీసీసీఐ ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలని బాండ్ పేర్కొన్నాడు. ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లో బుమ్రాను వరుసగా రెండు కంటే ఎక్కువ మ్యాచ్లో ఆడించకూడదనేనది నా అభిప్రాయం. అదే ప్లేస్‌లో బుమ్రాకు మరోసారి గాయం జరిగితే, మళ్లీ సర్జరీ చేయడం కూడా కష్టంగా ఉంటుంది. దీంతో అతడి కెరీర్ రిస్క్‌లో పడుతుంది. మరి మేనేజ్మెంట్ బుమ్రా విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటుందో చూడాలి. జట్టుకు బుమ్రా విలువైన ఆటగాడు. ఫిట్‌గా ఉన్నాడన్న ధైర్యంతో ఐపీఎల్ నుంచి బుమ్రాను డైరెక్ట్‌గా టెస్టు ఫార్మాట్‌లో బరిలోకి దిగడం రిస్క్‌తో కూడుకున్న పని అని ఓ స్పోర్ట్స్ పాడ్కాస్ట్‌లో పాల్గొన్న బాండ్ పేర్కొన్నాడు. కాగా, ఈ ఏడాది జూన్ లో టీమ్ ఇండియా ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటలో ఇంగ్లాండ్‌తో భారత్ 5 టెస్టు మ్యాచ్లు ఆడనుంది. జూన్ 20న పర్యటన ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌తోనే టీమ్ ఇండియా 2025-27 వరల్డ్ టెస్టు ఛాంపియన్ షిప్ సైకిల్ ప్రారంభిస్తుంది. అందుకే ఈ సిరీస్‌ను బీసీసీఐ అత్యంత ప్రతిష్మాత్మకంగా తీసుకోనుంది.

## భారత లెజెండరీ క్రికెటర్ కన్నుమూత



భారత దిగ్గజ మాజీ క్రికెటర్ సయ్యద్ అబిద్ అలీ కన్నుమూశారు. తెలంగాణ లోని హైదరాబాద్‌కు చెందిన ఆయన ప్రస్తుతం అమెరికాలోని కాలిఫోర్నియాలో నివాసం ఉంటున్నారు. గత కొంత కాలంగా అబిద్ అలీ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్టు ఆయన కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఇటీవల పరిస్థితి విషమించడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నేడు మృతి చెందారు. 1941లో అప్పటి నిజాం రాష్ట్రంలోని హైదరాబాద్‌లో జన్మించిన సయ్యద్ అబిద్ అలీ.. భారత క్రికెట్‌లో తనదైన ముద్ర వేశాడు. 1967-1975 కాలంలో భారత జట్టులో కీలక ఆటగాడిగా సేవలు అందించారు. లోయర్ ఆర్డర్ బ్యాట్స్ మన్, మీడియం పేసర్ అయిన ఆయన.. 1971లో ఒవెల్ టెస్టు గెలిచి చరిత్ర సృష్టించిన జట్టులో కీలక సభ్యుడు. 1959-1979 వరకు హైదరాబాద్ తరపున రంజీల్లో పాల్గొని పలు రికార్డులు సాధించారు. ఆ తర్వాత భారత జట్టుకు ఎంపికై.. పటౌడీ కెప్టెన్సీలో జట్టు పలు విజయాలను సాధించడంలో ముఖ్యపాత్ర పోషించారు. 1967లో ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టెస్టు మ్యాచులో 6/55తో అద్భుత ప్రదర్శన చేశాడు. అబిద్ తన కెరీర్‌లో మొత్తం 29 టెస్టు మ్యాచులు ఆడి.. 47 వికెట్లు తీసుకున్నాడు.

## యువ పేసర్ మయాంక్ యాదవ్ ఔట్




ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 ఆరంభానికి ముందే లక్నో సూపర్ జెయింట్స్ కు భారీ షాక్ తగిలింది. టీమిండియా యువ పేసర్ మయాంక్ యాదవ్.. ఫస్టాఫ్ సీజన్ మ్యాచులకు దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి. మయాంక్ ఇంకా వెన్ను గాయం నుంచి కోలుకోలేకపోవడమే ఇందుకు కారణం. టోర్నీ మొదటి అర్ధభాగం లో మయాంక్ అందుబాటులో లేకపోవడం లక్నో కు భారీ ఎదురుదెబ్బ అనే చెప్పాలి. ఐపీఎల్ 2025 మెగా వేలాని కి ముందు రూ.11 కోట్లకు లక్నో అతడిని రిటైన్ చేసుకున్న విషయం తెలిసిందే. 2024 సీజన్ కు ముందు రూ.20 లక్షలకు కొనుగోలు చేసింది. బాంగ్లాదేశ్ తో టీ20 సిరీస్ లో మయాంక్ యాదవ్ అంతర్జాతీయ టీ20ల్లో కి అరంగేట్రం చేశాడు. గంటకు 150 కిలోమీటర్ల కు పైగా వేగం తో బంతులు వేస్తూ.. టాప్ బ్యాటర్లను సైతం ఇబ్బందులు పెట్టాడు. 3 మ్యాచ్ లో 4 వికెట్లు పడగొట్టాడు. అయితే ఆ సిరీస్ లో వెన్ను గాయం తిరగబెట్టింది. అప్పటినుంచి ఆటకు దూరంగా ఉన్నాడు. ప్రస్తుతం బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ లో రిహాబిలిటేషన్ పొందుతున్నాడు. మయాంక్ గాయం పై ఇప్పటి వరకు అటు లక్నో ఫ్రాంచైజీ కానీ.. ఇరు బీసీసీఐ కానీ ఎలాంటి ప్రకటన చేయలేదు. ఒకవేళ ఫిట్నెస్ సాధిస్తే.. సెకండా ఫ్ ఆడుతాడని ఎన్సీ ఏ వర్గాలు ఓ జాతీయ మీడియా కు తెలిపాయి. ఐపీఎల్ 2025 లో లక్నో టీమ్ రిషబ్ పంత్ సారథ్యం లో బరి లోకి దిగుతోంది.

# సూర్య సినిమా

## బ్యూటీఫుల్ లవ్ స్టొరీతో వున్న గొప్ప 'కోర్ట్' రూమ్ డ్రామా



నాని వాల్ పోస్టర్ సినిమా ప్రెజెంట్ చేస్తున్న మూవీ 'కోర్ట్' - స్టేట్ వర్సెస్ ఎ నోబడీ' ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ అలానే ప్రేమలో పాట కూడా ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ప్రశంసలు అందుకున్నాయి. ఈ చిత్రం మార్చి 14న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో దర్శకుడు రామ్ జగదీష్ సినిమా విశేషాలు విలేకరుల సమావేశంలో పంచుకున్నారు.

**జగదీష్ ఈ కథ చేయడానికి మీకు స్ఫూర్తి?**

ఈ కథ ఫోక్సో యాక్ట్ నేపథ్యంలో ఉంటుంది. నిజజీవితంలో ఇలాంటి ఒక కేసుని నేను పరిశీలించాను. ఆ కేసు గురించి తెలుసుకున్నపుడు నిజంగా ఇలా కూడా ఉంటుందా అని సందేహంగా అనిపించింది. ఇలాంటి కేసులు ఇంకా చాలా ఉన్నాయని తెలిసింది. ఆ కేసులు అన్నిటి మీద కూడా రీసెర్చ్ చేశాను. ఏపీ తెలంగాణలో వందల కేసులు ఉన్నాయి. ఇవన్నీ స్క్రీన్ మీద అడ్రస్ చేస్తే బాగుంటుంది కదా అనిపించింది. ఈ కథ కోసం చాలా కేసు ఫైల్స్ చదివాను. అన్ని కేస్ ఫైల్స్ లో ఉన్న మెటీరియల్ తో ఒక మంచి కథ చెప్పొచ్చు కదా అనిపించింది. అవన్నీ ఒక కథగా చేసి స్క్రీన్ పై చూపించడం జరిగింది.

**నానికి కథ చెప్పడం ఎలా అనిపించింది?**

నానికి కథ చెప్పడం వెరీ హ్యాపీ మూమెంట్. ఆయనకి కథ చెప్పడానికి దాదాపు 8 నెలలు వెయిట్ చేశాను. ఫైనల్ గా ఆయన కథ వినే మూమెంట్ వచ్చింది. ఆయన కథ విన్న విధానం చూసి నాకు చాలా ఆనందంగా అనిపించింది. దాదాపు రెండున్నర గంటల కథని సింగిల్ సిటింగ్ లో విన్నారు. కథ మొత్తం విని నిల్చుని షేక్ హ్యాండ్ ఇచ్చి 'వెల్కమ్ టు వాల్ పోస్టర్ సినిమా' అన్నారు. అది నా జీవితంలో హై మూమెంట్. అది నిజంగా గ్రేట్ ఎక్స్పీరియన్స్.

**చాలా కోర్ట్ రూమ్ డ్రామాలు వచ్చాయి కదా ఈ సినిమా ఎంత ప్రత్యేకంగా ఉండబోతుంది?**

చాలా కోర్ట్ రూమ్ డ్రామాలు చూసాం. కానీ ఒక లవ్ స్టోరీ ని కోర్ట్ రూమ్ డ్రామాగా ఎప్పుడు చూడలేదని భావిస్తున్నాను. ఇందులో లవ్ స్టోరీ, కోర్ట్ రూమ్ డ్రామా చాలా ప్రత్యేకంగా ఉంటాయి.

**ఫోక్సో చట్టం ఈ కథలో ఏమేరకు ఉంటుంది?**

ఫోక్సో చాలా ముఖ్యమైన యాక్ట్. నిజానికి ఆ చట్టం గురించి బయట ప్రపంచానికి చాలా తక్కువ తెలుసు. దాని గురించి కొంచెం డీటెయిల్ గా చెప్తే బాగుంటుందని అనిపించింది. అది ఈ సినిమాలో చూస్తారు.

**ప్రియదర్శి క్యారెక్టర్ గురించి?**


ఈ సినిమా ఐడియా మొదటగా ప్రియదర్శికే చెప్పాను. ఆయనకి చెప్పిన తర్వాత ఈ సినిమాని నేనే చేస్తాను. ఇంకా ఎవరికీ చెప్పొద్దు అన్నారు. ఆయనకే చెప్పాను. ఆయనతోనే చేశాను. ప్రియదర్శితో నాకు చాలా క్లోజ్ అసోషియేషన్. చాలా ఫ్రెండ్లీ గా వుంటాం. తనతో అన్నీ షేర్ చేసుకోగలను.

**శివాజీ క్యారెక్టర్ గురించి ?**

శివాజీ మంగపతి క్యారెక్టర్ లో కనిపిస్తారు. ప్రతి ఫ్యామిలీలో అలాంటి ఒక క్యారెక్టర్ ఉంటుంది. ఇలాంటి ఒక సంఘటన జరిగినప్పుడు ప్రతి ఒక్కరు మంగపతి అవుతారు. రియల్ లైఫ్ క్యారెక్టర్ లా ఉంటుంది. ఇది కమర్షియల్ సినిమానే. సినిమా చూసి ఒకతను చుక్క రక్తం లేకుండా కమర్షియల్ సినిమా చూపించావ్ అన్నారు. ఆ మాట నాకు చాలా నచ్చింది. ఇది కమర్షియల్ సినిమానే. సినిమా చూసి ఒకతను చుక్క రక్తం లేకుండా కమర్షియల్ సినిమా చూపించావ్ అన్నారు. ఆ మాట నాకు చాలా నచ్చింది.

## "ది సస్పెక్ట్" మూవీ ట్రైలర్ లాంచ్

రుషి కిరణ్, శ్వేత, రూప, శివ యాదవ్, రజిత, ఏ కె న్ ప్రసాద్, మృణాల్ కీలక పాత్రల్లో నటించిన సినిమా ది సస్పెక్ట్. ఈ చిత్రాన్ని టెంపుల్ టౌన్ టాకీస్ సమర్పణలో ప్రొడ్యూసర్ కిరణ్ కుమార్ నిర్మిస్తున్నారు. సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ మూవీగా దర్శకుడు రాధాకృష్ణ రూపొందించారు. ది సస్పెక్ట్ సినిమా ఈ నెల 21న ఎస్ కె ఎమ్ ఎల్ మోషన్ పిక్చర్స్ ద్వారా ఆంధ్ర, తెలంగాణలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ



సినిమా ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ప్రముఖ దర్శ కుడు వీఎన్ ఆదిత్య ముఖ్య అతిథిగా హాజరై ట్రైలర్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా నిర్మాత కిరణ్ కుమార్ మాట్లాడుతూ – సినిమా రంగంలోకి రావాలనేది నా కల. ది సస్పెక్ట్ సినిమాతో ఆ కల నెరవేరింది. నా స్నేహి తుడు వీఎన్ ఆదిత్య మా మూవీ ఈవెంట్‌కు రావడం ట్రైలర్ రిలీజ్ చేయడం హ్యాపీగా ఉంది. రాధాకృష్ణ చేసిన ఒక షార్ట్ ఫిలిం చూసి నచ్చి ఈ సినిమాకు దర్శకత్వం చేయమని అడిగాను. రాధాకృష్ణే ఈ సినిమాకు అన్నీ తానై రూపొందించాడు. యాక్టింగ్ లో ట్రైనింగ్ తీసుకుని ఈ చిత్రంలో ఒక రోల్ చేశాను. ఈ మూవీలో అంతా కొత్తవాళ్లే అయితే వాళ్లకు నటనలో స్టేజీ ఎక్స్పీరియన్స్ ఉంది. వాళ్లంతా బాగా నటించారు. ది సస్పెక్ట్ సినిమా మా అందరికీ మంచి పేరు తెస్తుందని ఆశిస్తున్నాఅన్నారు. డైరెక్టర్ రాధాకృష్ణ మాట్లాడుతూ – మా సస్పెక్ట్ సినిమా ఈవెంట్ కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. సినిమా చేసేందుకు పడే కష్టం చిన్న చిత్రానికైనా పెద్ద చిత్రానికైనా ఒక్కటే. మేము ఈ సినిమాను అందరికీ నచ్చేలా మంచి సస్పెన్స్ డ్రామా థ్రిల్లర్‌గా రూపొందిం చాం. ఒక అమ్మాయి హత్యకు కారకులైన వారిని పట్టుకునే క్రమంలో సాగే చిత్రమిది. కొత్త ఆర్టిస్టులైనా ఎంతో అనుభవం ఉన్న వారిలా బాగా పర్ ఫార్మ్ చేశారు. ఈ మూవీ చేసే అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్ కిరణ్ గారికి థ్యాంక్స్. మా సినిమాను గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్న ఆదినారాయణకి థ్యాంక్స్. ఈ నెల 21న థియేటర్స్ లోకి వస్తున్న ది సస్పెక్ట్ చిత్రాన్ని ఆదరిస్తారని కోరుకుంటున్నా అన్నారు. ఈ చిత్రం ఎస్ కె ఎం ఎల్ మోషన్ పిక్చర్స్ ద్వారా మార్చి 21న రిలీజ్ కాబోతుంది.

## "కాలమేగా కరిగింది" లిరికల్ సాంగ్

వినయ్ కుమార్, శ్రావణి మజ్జరి, అరవింద్ ముదిగొండ, నోమిన తార ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "కాలమేగా కరిగింది". ఈ సినిమాను సింగార క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై మరే శివశంకర్ నిర్మిస్తున్నారు. సింగార మోహన్ దర్శకత్వం వహిస్తున్నారు. పొయెటిక్ లవ్ స్టోరీగా తెరకెక్కిన "కాలమేగా కరిగింది" సినిమా ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా నుంచి 'తను జతగా..' పాటను విడుదల చేశారు. 'తను జతగా..' పాటను మ్యూజిక్ డైరెక్టర్ గుడప్పన్ బ్యూటిఫుల్ ట్యూన్ తో కంపోజ్ చేయగా...శరత్ చంద్ర తిరునగరి డెప్త్ ఉన్న లిరిక్స్ రాశారు. కృష్ణ తేజస్వి ఆకట్టుకునేలా పాడారు. 'తను జతగా..' పాట ఎలా ఉందో చూస్తే – 'తను జతగా లేని కథలో, ఈ ఒంటరి పరుగెక్కడికో, తను నేరుగ తాకే సడిలో, ఈ తుంటరి స్మృతి లెక్కడివో..' అంటూ ఎమోషనల్ లవ్ సాంగ్ గా సాగుతుందీ పాట.



# నాగ్..పూరీ కాంబో కన్‌ఫార్మా?

సోలో హీరోగా వెంకటేష్‌కి హిట్ పడి చాలా సంవత్సరాలు అవుతుంది. వెంకటేష్ కెరీర్ ఖతం అయిందని, యంగ్ హీరోల సినిమాల్లో ముఖ్య పాత్రల్లో నటిస్తే బాగుంటుంది అంటూ చాలా మంది చాలా రకా లుగా కామెంట్స్ చేస్తూ వచ్చారు. ఆ విమర్శలన్నింటికి 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో సమాధానం ఇచ్చారు. తనకు సరైన అవకాశం లభిస్తే దున్నేస్తా అని సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో నిరూపించారు. ఏకంగా రూ.300 కోట్ల వసూళ్లు సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న సినిమా తర్వాత వెంకటేష్ చేయబోతున్న సినిమా ఏంటి అనేది సహజంగానే ఆసక్తి నెల కొని ఉంటుంది. అనిల్ రావిపూడి దర్శకత్వంలో కామెడీ ఎంటర్‌టైనర్‌ను చేసి సక్సెస్ దక్కించుకున్న వెంకటేష్ అదే జోనర్‌లో సినిమా చేస్తే బాగుంటుందని అభిమానులు అంటున్నారు. కానీ వెంకటేష్ మాత్రం ఈసారి యాక్షన్ జోనర్‌లో సినిమాను చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు సమాచారం అందుతోంది. వెంకటేష్ గత రెండు నెలల కాలంలో చాలా కథలు విన్నాడట. ముఖ్యంగా వెంకటేష్ తదుపరి సినిమా విషయంలో వి వి వినాయక్, సురేందర్ రెడ్డి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. గతంలో వెంకీతో లక్ష్మి సినిమాను తీసిన వినా యక్ ఇటీవల ఒక కథను వినిపించాడని వార్తలు వస్తున్నాయి. లక్ష్మి సినిమాకు సీక్వెల్‌గా వినాయక్ ఆ సిని మాను ప్లాన్ చేస్తున్నాడనే వార్తలు వస్తున్నాయి. ఇదే సమయంలో కిక్ దర్శకుడు సురేందర్ రెడ్డి దర్శకత్వం లోనూ వెంకటేష్ సినిమా ఉండే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. పవన్ కళ్యాణ్‌తో సినిమా అనుకున్న సురేందర్ రెడ్డి ఆయనతో వీలు పడక పోవడంతో అదే కథను వెంకటేష్ వద్దకు తీసుకు వెళ్లాడని, వెంకీ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిందనే గుసగుసలు వినిపిస్తున్నాయి. అసలు విషయం ఏంటి అనేది తెలియాల్సి ఉంది. ఈ ఇద్దరు దర్శకులు ఒకప్పుడు సూపర్ హిట్ సినిమాలను అందించారు అనడంలో సందేహం లేదు, ఆ సమ యంలో వీరు తోపు దర్శకులు అనడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో మాత్రం ఈ ఇద్దరు దర్శకులు హిట్ బొమ్మ తీయగలరు అనే నమ్మకం ప్రేక్షకుల్లో లేదు. ఇండస్ట్రీలోనూ వీరిపై పెద్దగా నమ్మకం పెట్టడం లేదు. అందుకే వీరికి పెద్దగా ఆఫర్లు రావడం లేదని టాక్. ఇలాంటి ఇద్దరు సీనియర్ దర్శకు లతో సినిమాకి వెంకటేష్ ఓకే చెప్పాడంటూ వస్తున్న వార్తలు ఆయన అభిమానుల్లో ఆందోళన కలిగిస్తుంది.

## 'రాబిన్‌హుడ్' చూసి ఆడియన్స్ పొట్ట చెక్కలయ్యేలా నవ్వుకుంటారు

హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సిని మాని మైత్రి మూవీ మేకర్స్ హై నిర్మిస్తోంది. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషిం చారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. హీరో నితిన్ మాట్లాడుతూ ....మార్చి 28న రాబిన్‌హుడ్ వస్తోంది. ఇప్పటికే రిలీజ్ అయిన మూడు పాటలు చాలా పెద్ద హిట్ అయ్యాయి. నిన్న వచ్చిన అది దా సర్ప్రైజ్ పాట కూడా చాలా పెద్ద హిట్ అయింది. దిల్‌రాజు వల్ల ఆ వర్డ్ పాపులర్ అయింది కాబట్టి ఆయనకి థాంక్స్ చెప్తున్నాను. జీవి ప్రకాష్ చాలా అద్భుతమైన పాటలు ఇచ్చారు. సినిమాకు పని చేసిన టెక్నీషియన్స్ అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు. డైరెక్టర్ వెంకీ నేను నిన్న రాత్రి సినిమా చూసుకున్నాం. ఈ సినిమా మా కెరీర్ హ్యూజ్ మూవీ కాబోతుందని చాలా కాన్ఫిడెంట్ గా చెప్పగలను. నా బర్త్ డే మార్చ్ 30. ఈ సినిమా వచ్చేది మార్చి 28. డైరెక్టర్ వెంకీ ఈ సినిమాతో నాకు బిగ్గెస్ట్ బర్త్ డే గిఫ్ట్ ఇవ్వబోతున్నారు. భీష్మ కి డబల్ ఎంటర్‌టైన్మెంట్ ఈ సినిమాలో ఉంటుంది. నేను, శ్రీలీల, రాజేంద్రప్రసాద్ వెన్నెల కిషోర్ మా సీన్స్ చాలా ఎక్స్‌ట్రాడినరీగా వచ్చాయి. పొట్ట చెక్కలయ్యేలా నవ్వు కుంటారు. చాలా క్లీన్ కామెడీ ఉంటుంది. ఎక్కడ అసభ్యకరమైన మాట ఉండదు. ఇంత ఆర్గానిక్ కామెడీ ఈ మధ్య కాలంలో నేనెక్కడ చూడలేదు. ఇంత మంచి స్క్రిప్ట్ రాసిన డైరెక్టర్ వెంకీకి థాంక్యూ. మార్చి 28న వెంకీ కుడుముల విశ్వరూపం చూడబోతున్నారు. వెంకీకి ఇది 3.%శీ%. కథ ఎమోషన్ స్క్రీన్ ప్లే అత్యద్భుతంగా రాశాడు. క్లైమాక్స్ చూసిన తర్వాత ఆడియన్స్ వావ్ అంటారు. నాకు శ్రీలీలకు ఈ కనిమ ఒక హిట్ కపుల్ లా నిలబడుతుందనే కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. మైత్రి మేకర్స్ లేకపోతే ఈ సినిమా ఇంత క్వాలిటీగా వచ్చేది కాదు.మైత్రీ మూవీ మేకర్ కి థాంక్యూ వెరీ మచ్ మైత్రి మూవీ మేకర్స్ ఇండియాలో బిగ్గెస్ట్ ప్రొడక్షన్ హౌస్. ఈ సినిమాతో మరో సక్సెస్ చూడబోతున్నారు. మార్చి 28 థియేటర్స్ లో కలుద్దాం. తప్పకుండా మీరు చాలా ఎంజాయ్ చేస్తారు' అన్నారు.



## క్లీన్ కమర్షియల్ మూవీ 'దిల్‌రూబ'




సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా". ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. "దిల్ రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్, ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబా" సినిమా ఈనెల 14న హోలీ పండుగ సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ – నా ప్రతి సినిమాకు ప్రొడక్షన్ డిజైనర్ సుధీర్, డీవోపీ డేనియల్ విశ్వాస్ తప్పకుండా ఉంటారు. వీళ్లు ఉంటే నాకు చాలా ధైర్యంగా ఉంటుంది. "దిల్ రూబా"కు సామ్ సీఎస్ ఇచ్చిన మ్యూజిక్ అద్భుతంగా వచ్చింది. ఆయన మ్యూజిక్ కోస మైనా మీరు "దిల్ రూబా" చూడాలి. మా మూవీతో సారెగమా వారు అసోసియేట్ కావడం సంతోషంగా ఉంది. నేను ఇండస్ట్రీలోకి వచ్చి ఐదేళ్లవుతోంది. పది సినిమాలు చేశాను. కిరణ్ కష్టపడుతున్నాడు అని మీరంతా నా సినిమాల పట్ల ఆదరణ చూపిస్తున్నారు. ఇదే ప్రేమను కాపాడుకుంటూ ఇకపైనా సినిమాలు చేస్తా. నా మొదటి సినిమా రిలీజ్ కాకముందే పది మంది కిరణ్ అన్న అభిమానులం అని నా వెంట ఉండేవారు. ఇప్పుడా పది మంది వందలు, వేలు అయ్యారు. నా ఫ్యాన్స్ గురించి మాట్లాడాలంటే ఎమోషన్ అవుతాను. మీ అభిమానం కాపాడుకుంటూ గర్వపడేలా సినిమాలు చేస్తానని చెబుతున్నా. సినిమా ఇండస్ట్రీలోకి హోప్ తో వచ్చే ఎంతోమంది ఇక్కడి కష్టాలు పడలేక తిరిగి వెళ్లిపోవడం చూశా. కానీ మీరు ధైర్యంగా ఉండండి తప్పకుండా మీరూ నాలాగ సంతోషంగా ఉండే రోజు వస్తుంది. నేను ఇంకా సక్సెస్ అయితే ఏటా వంద మంది ఔత్సాహికులకు సాయం చేయాలనుకుంటున్నా. నా ప్రతి సినిమాలో 40 నుంచి 50 మంది కొత్త వాళ్లకు అవకాశాలు కల్పిస్తున్నా. ఇకపైనా ఆ ప్రయ త్నం కొనసాగిస్తా. మొదట్లో "దిల్ రూబా"ను ఎలా రిసీవ్ చేసుకుంటారో అని భయపడిన మాట నిజం. అయితే ఇప్పుడు మా టీమ్ అంతా చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాం. ఈ నెల 14న కాదు 13 సాయంత్రమే "దిల్ రూబా" ప్రీమియర్స్‌తో మా సక్సెస్ జర్నీ స్టార్ట్ కాబోతోంది. హోలీ పండుగను మా మూవీతో కలిసి థియేటర్స్‌లో సెలబ్రేట్ చేసుకోండి. ఇంత క్లీన్‌గా కమర్షియల్ సినిమా తీయగలరా అని దిల్ రూబా చూశాక మీరే అంటారు. ఇది న్యూ ఏజ్ కమర్షియల్ సినిమా. సినిమా ఎంత పెద్ద సక్సెస్ అనేది ఇప్పుడే చెప్పలేను కానీ మీ టైమ్ ను వృథా చేయను, మీకు ఎంటర్ టైన్ మెంట్ గ్యారెంటీ అని మాత్రం ఇవ్వగలను. అన్నారు.



## మోడ్రన్ అవతార్‌లో కళ్యాణ్‌రామ్

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈ యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతున్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్. ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌తో గ్రేట్ ఇంపాక్ట్‌ని క్రియేట్ చేసిన ఈ మూవీ ప్రీ-టీజర్‌ను మార్చి14న విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ పోస్టర్‌లో కళ్యాణ్‌రామ్ మోడరన్ అవతార్‌లో కనిపించారు. ఫ్రెంచ్ గడ్డం, షేడ్స్‌తో, భారీ మైనింగ్ ల్యాండ్‌స్కేప్‌లో డైనమిక్‌గా వాక్ చేస్తూ రావడం అదిరిపోయింది. ఈ ప్రీ-టీజర్‌లో అఫీషియల్ టీజర్ విడుదల తేదీని కూడా రివిల్ చేస్తోంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ రామ్ ప్రసాద్ అద్భుతమైన విజువల్స్ అందించగా, అజనీష్ లోక్‌నాథ్ సంగీతం సమకూర్చారు. ఎడిటింగ్ తమ్మిరాజు, స్క్రీన్‌ప్లే శ్రీకాంత్ విస్సా అందించారు.





## 'జాక్'కి ఆర్ఆర్ అందిస్తున్న సామ్ సిఎస్

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ ప్రస్తుతం బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో 'జాక్ – కొంచెం క్రాక్' అనే చిత్రాన్ని చేస్తున్నారు. ఈ మూవీ ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. సిద్ధు, భాస్కర్‌ల క్రేజీ కాంబోకి తగ్గట్టుగానే జాక్ సినిమా ఉండబోతోందని టీజర్, పాటలు చూస్తేనే అర్థం అవుతోంది. ఈ సినిమాలో సిద్ధు సరసన వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించారు. ప్రస్తుతం జాక్ సినిమాకు సంబంధించిన ఓ అప్డేట్‌ను మేకర్లు ప్రకటించారు. సౌత్‌లో సామ్ సీఎస్‌కి సంగీత దర్శకుడిగా ఉన్న డిమాండ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అలాంటి క్రేజీ యంగ్ మ్యూజిక్ డైరెక్టర్ శామ్ సీఎస్ ఈ జాక్ చిత్రానికి నేపథ్య సంగీతాన్ని అందిస్తున్నారు. రీసెంట్‌గా పుష్ప 2, సుడల్ 2లో శామ్ సీఎస్ అందించిన ఆర్ఆర్ అందరినీ మెప్పించిన సంగతి తెలిసిందే. బ్లాక్ బస్టర్ హిట్స్‌తో దూసుకుపోతోన్న శామ్ సీఎస్ ఇక జాక్ సినిమాలో సిద్దుని ఏ రేంజ్‌లో ఎలివేట్ చేస్తారా? అని ఫ్యాన్స్ అంతా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రానికి అచ్చు రాజమణి పాటలు అందిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన సాంగ్స్ సినిమా మీద అంచనాల్ని పెంచేశాయి. ఇంకా ఈ మూవీ రిలీజ్ అయ్యేందుకు దాదాపుగా 30 రోజులున్నాయి. ప్రస్తుతం మేకర్లు పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044